"మున్నూరు కాపు మహనీయులు" గ్రంథం మార్కెట్లోకి రాబోతోంది.

ముందుమాట

గొప్పవ్యక్తుల జీవితాలే చరిత్ర'అంటారు కార్లైల్. కొందరి త్యాగాలు, పోరాటాలు, వారి సేవలు సమాజం మొత్తాన్ని ప్రభావితం చేస్తాయి. అలాంటి వారిలో ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు, కమ్యూనిస్టు నాయకులు. మున్నూరు కాపు ప్రముఖుల మహనీయుల గురించి గ్రంథం తీసుకొస్తున్నాను. ఏ జాతికైనా తమ జాతి వైతాళికులు, మహనీయులు ఉంటారు. తమ జాతి ఔన్నత్యం కోసం, తమ జాతి వికాసం కోసం అహర్నిశలు కృషి చేసిన ఉద్ధారకులు,మేధావులు ఉంటారు. అయితే వలసవాదానికి బలి అయిన తెలంగాణ వంటి ప్రాంతాల్లో మున్నూరు కాపు వైతాళికుల యొక్క చరిత్ర మరుగున పడిపోయింది. కొందరి కుట్ర ఫలితంగా చరిత్ర వక్రీకరణకు గురి అవుతుంది. మున్నూరు కాపుల అభివృద్ధి వెనుక ఒక జాతి వికాసం వెనుక ఎందరి ఎందరో మహనీయుల విశేష కృషి ఉంటుంది. దేశకాల పరిస్థితులను బట్టి సామాజిక పరిణామాలు చారిత్రక పరిణామాలు సంభవిస్తూ ఉంటాయి. అయినప్పటికీ ఆ పరిస్థితుల పరిపక్వత ఆ కాలంలో ఆ తరంలో ఎదిగి వచ్చిన మహానుభావుల సేవానిరతి, చిత్తశుద్ధి అంకితభావం మీద ఆధారపడి ఉంటుంది. ఒక తరం అంతకు ముందటి తరం నుంచి అందుకోవాల్సిన స్ఫూర్తి అదే. పాత తరం కొత్త తరానికి పంచుకోవాల్సిన వారసత్వం అదే. ప్రతి మనిషి చరిత్ర నుంచి నేర్చుకోదగిన పాఠాలు ఎన్ని ఉంటాయి. గత చరిత్ర పరిణామాలను అనుభవాలను గమనించడం ద్వారా గ్రహించడం ద్వారా వర్తమాన చరిత్రను ఉన్నతంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుంది. మున్నూరు కాపు మహనీయులు ప్రధానంగా సాంస్కృతికంగా ప్రముఖుల్ని ప్రస్తావించినప్పటికీ సామాజిక రంగంలో కొందరినైనా గుర్తించడం జాతికి ప్రధాన అవసరం. మున్నూరు కాపు కులంలో అనేక మంది గొప్ప ప్రముఖుల గురించి చరిత్రలో లిఖించబడకపోవడం విచారకరం. స్వీయ చరిత్ర పట్ల ఆసక్తి లేకపోవడం వల్ల అనేక త్యాగాలు సంఘటనలు చరిత్రలో చేరలేదు. అందుకోసమే కొందరి గురించైనా కొన్ని వివరాలైనా పొందుపరచడం అవసరమని ఉద్దేశంతో ఈ గ్రంథాన్ని మీ ముందుకు తీసుకు వస్తున్నాను.

ఛత్రపతి శివాజీ
పుస్తె బాబు రావు
కామ్రేడ్ మద్దికాయల ఓంకార్
జస్టిస్ పుంజాల శివశంకర్
ముఖ్యమంత్రి కన్నంవార్
హీరో 'పైడి జయరాజ్'
బొమ్మ వెంకటేశ్వర్లు
ఆకుల లింగారెడ్డి
సావిత్రిబాయి పూలే జ్యోతి రావు పూలె
' చక్రి 'ధరుడు
పరోపకారి మనోహర్ పంతులు
బొజ్జమ్ నర్సిములు
కాచం కృష్ణమూర్తి

**తెలంగాణ ఉద్యమ శక్తి ఆకుల భూమయ్య**
**రామస్వామి నాయకర్**
**జయ కరాడి లింగు , తండ్రి జాయా ఎల్లప్పలింగు**
**శీలం సయాజీ రావు**
**పర్శ శంకర్ రావ్**
**సయాజీ నాగు**
**అరుగుల రాజారామ్**

## అభినవ బీష్మడు ధర్మపురి శ్రీనివాస్

భీష్మ పితామహుడు, తెలంగాణ మట్టి వాసన తెలిసిన వాడు, మున్నూరుకాపు ముద్దుబిడ్డ రాజ్యసభ ఎం.పి ధర్మపురి శ్రీనివాస్.(ప్రస్తుతం టి ఆర్ యస్ నాయకుడు రాజ్యసభ సభ్యుడు) శ్రీనివాస్ గారు కాంగ్రెస్ పార్టీ పట్ల, గాంధీ కుటుంబం పట్ల, ప్రజాసేవ పట్ల అంకిత భావంతో విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో ఉంటూ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నుంచి పట్టుదల తో పనిచేసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైనారు. మాజీమంత్రి అరుగుల రాజారామ్ శిష్యునిగా కాంగ్రెస్ పార్టీ లో ఉన్నత స్థానానికి ఎదిగాడు. 1998లో తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసిసి) అధ్యక్షుడిగా నియమించబడ్డాడు. 2004, 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. కాంగ్రెస్ పట్ల ప్రేమ ఉన్నా కొన్ని కారణాల దృష్ట్యా కాంగ్రెస్ను వీడి చరిత్రాత్మక తప్పిదం చేశానన్నారు. తాను కాంగ్రెస్ను వీడటమే ఆశ్చర్యకర అంశమని ఒక దశలోవ్యాఖ్యానించారు. దిగ్విజయ్ సింగ్ తనపై సోనియాకు తప్పుడు రిపోర్ట్ ఇవ్వడం వల్లే మనస్థాపంతో పార్టీ వీడారు. 2015, జూలై 2న కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో చేరాడు. ప్రస్తుతం ధర్మపురి వారసుడుగా అతని చిన్నకుమారుడు ధర్మపురి అరవింద్,నిజామాబాదు లోక్ సభ నియోజక వర్గం నుండి కే సీఆర్ కుమార్తె కవితను ఓడించి, బీజేపీ నుండి పార్లమెంటు సభ్యునిగా ఎన్నికైనాడు.అతని పెద్ద కుమారుడు ధర్మపురి సంజయ్ నిజామాబాద్ కార్పొరేషన్ కు మొదటి మేయర్ గా గెలుపొందారు..ప్రస్తుతం తన తండ్రి బాటలోనే టీ ఆర్ యస్ లో జిల్లా నాయకుడుగా పనిచేస్తున్నారు.

**జననం – విద్యాభ్యాసం** ధర్మపురి శ్రీనివాస్ నిజామాబాద్ జిల్లాలోని వేల్పూర్ గ్రామం లో వెంకట్రామ్, లక్ష్మి బాయ్ పుణ్య దంపతులకు 1948, సెప్టెంబరు 27న జన్మించాడు. నిజాం కళాశాల నుండి డిగ్రీ పూర్తిచేశాడు. అతని బాల్యం వేల్పూర్లోనూ, కొంత బొంబాయి లో గడిచింది. తన తండ్రి గారైనా ధర్మపురి వెంకట్రామ్, బొంబాయిలో ఒక టెక్స్ టైల్స్ మిల్లులో అసిస్టెంట్ లేబర్ ఆపీసర్ గా పనిచేశారు. తల్లిదండ్రులకు ఎంత గౌరవం ఇవ్వాలో.. వారి కోర్కెలను ఎలా తీర్చాలో చేసి చూపించిన వ్యక్తి

డీఎస్.తన తల్లి ఆశయాన్ని .. రాజకీయ నాయకుడిగా ఎదగాలనే తన తండ్రి కోర్కెను తీర్చి ఆదర్శంగా నిలిచారు. తన ప్రాథమిక విద్య బొంబాయిలోని హోలీ క్రాస్ స్కూల్ లో తర్వాత హైద్రాబాద్ లోని మెథడిస్ట్ స్కూల్ లో చదివారు 1966-67 లో పాఠశాలలో విద్యార్థి సంఘం ఎన్నికలు నిర్వహించాలని విద్యార్థులను ఏకం చేసి ఉద్యమాన్ని లేవదీశారు పాఠశాల యాజమాన్యం ఎన్నికలకు అనుమతించడంతో విద్యార్థి సంఘం ఎన్నికలలో అధ్యక్షునిగా పోటీ చేసి ఓడిపోయారు.ధర్మపురి శ్రీనివాస్ చిన్నప్పుడే ప్రజాస్వామ్యంలో ఎన్నికలంటే ఎన్ని స్థాయిలో కుట్రలు, మోసాలు, సర్దుబాట్లు, వెన్నుపోట్లు, ఎన్ని అవకతవకకలు జరుగుతాయే తెలుసుకున్నారు మెథడిస్ట్ స్కూల్ లో జరిగిన ఈ సంఘటన డి యస్ ను చిన్న వయస్సు లోనే రాజకీయాలపై రాటు దేల్చింది రాజకీయాల్లో డైనమిజం,ప్రజాదరణ ఎలా పొందాలో ఈ ఎన్నికల ద్వారా తెలిసివచ్చింది.పదకొండో తరగతిలో యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైసేషన్ నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సు కు ఎంపికై ఢిల్లీ కి వెళ్లి అప్పటి ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి ఉప రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ ను కలుసుకొని వారి అభినందనలు పొందగలిగారు.నిజామ్ కళాశాలలో బీకామ్ చదువుతున్న సమయంలో విద్యార్థి సంఘం ఎన్నికలలో పోటీ చేసి భారీ మెజారిటీ తో ప్రధాన కార్యదర్శిగా గెలిచారు ఈ కళాశాలలో తనతో చదువుకున్న మిత్రులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మీడియా సలహా దారు సంజయ్ బారు ,సీతారాం ఏచూరి, జైపాల్ రెడ్డి ఐ ఏ యస్ అధికారులు చక్రపాణి, గౌతమ్ మొదలైనవారు ఉస్మానియా యూనివర్సిటీలో యల్ యల్ బి పూర్తి చేశారు. 1968 డిసెంబర్ 23న శ్రీనివాస్ గారు తమ కుటుంబ పరిస్థితుల దృష్ట్యా జైపాల్ రెడ్డి సలహా మేరకు రిజర్వ్ బ్యాంక్ ఉద్యోగంలో చేరిపోయారు. తన 24వ యేటా కాంగ్రెస్ పార్టీ యన్ యస్ యూ ఐ కన్వీనర్ గా నియమించింది 1971 లో యన్ యస్ యూ ఐ రాష్ట్ర శాఖ తరుపున తన ఇంటికి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మ నందరెడ్డి,పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు దామోదరం సంజీవయ్య, జిల్లా అధ్యక్షులు నర్సారెడ్డి ని భోజనానికి ఆహ్వానించారు వీళ్లందరినీ మెప్పించి తన ఇంట్లో ఆతిథ్యం ఇవ్వడం మామూలు విషయం కాదు.1972 ఫిబ్రవరి 3న కోరుట్ల కు చెందిన కాశీరామ్ గారి కుమార్తె విజయ లక్ష్మి ని వివాహం చేసుకున్నారు.

## రాజకీయ ప్రస్థానం

పాఠశాల దశ నుంచే రాజకీయాలపై ఆసక్తి చూపిన ధర్మపురి శ్రీనివాస్ గారు 1989లో భారత జాతీయ కాంగ్రెస్ తరపున నిజామాబాదు (పట్టణ) శాసనసభ నియోజకవర్గం నుండి పోటిచేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డి.సత్యనారాయణ పై గెలుపొంది తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టాడు. అదే సమయంలో రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కూడా పొందాడు. తన పదవి కాలం లో పేద, మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాలతో

పాటు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసి ప్రజాభిమానాన్ని చూరగొన్న గొప్ప నాయకుడు డియస్ ప్రజల అభ్యున్నతికి పాటుపడ్డారు. 1981 మే నెలలో తన రాజకీయ గురువు అరుగుల రాజారామ్ చనిపోవడం తో డి యస్ కు రాజకీయాలలో కోలుకోలేని దెబ్బ తగిలింది 1982 లో పి వీ నర్సింహారావు కౌన్సిల్ ఎన్నికలలో పోటీచేయమని సూచించాడు తన ఉద్యోగానికి రాజీనామా చేసి 1982 డిసెంబర్ 3న కౌన్సిల్ కు పోటీ చేశారు అయితే ఈ ఎన్నికలో ఓడిపోయారు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి వెంకటస్వామి 1983 శాసనసభ ఎన్నికలలో శ్రీనివాస్ గారికి నిజామాబాద్ అసెంబ్లీ స్థానానికి టికెట్ ఇచ్చారు కానీ యన్ టీ ఆర్ ప్రభంజనం తో డీఎస్ ఓడిపోయారు 1989 లో నిజామాబాద్ శాసనసభ కు ఎన్నికై మర్రి చెన్నారెడ్డి మంత్రి వర్గంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పని చేశారు 1999లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి యెండెల లక్ష్మీనారాయణ ను ఓడించి రెండవసారి శాసనసభ కు గెలుపొందాడు. అదే సమయంలో కాంగ్రెస్ శాసనసభ ఉప నాయకుడిగా పనిచేశాడు. 2004లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా రెండవసారి నియమించబడ్డాడు. 2004లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సతీష్ పవార్ ను ఓడించి మూడవసారి శాసనసభకు ఎన్నికై వై.యస్. రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో పనిచేశాడు. తన పదవి కాలంలో ప్రజా సంక్షేమమే పరామవధిగా ప్రజల మొహం లో చిరునవ్వు చిందించడమే ధ్యేయంగా పాలన అందించిన నాయకుడు, నీతి, నిజాయితీతో పనిచేశారు.2009, 2010లో జరిగిన ఉప ఎన్నికలలో నిజామాబాదు నుంచి పోటీచేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వాదంతో పరాజయం పొందాడు. 2014లో నిజామాబాదు (గ్రామీణ) శాసనసభ నియోజకవర్గం నుండి పోటిచేసి, ఓడిపోయాడు. డియస్ నిజామాబాద్లో పోటీ చేసిన ప్రతిసారి ప్రత్యేక పరిస్థితులు ప్రభావితం చేశాయి.అతని ఓటమికి అవే ప్రధాన కారణమయ్యాయి. డియస్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్.రాజశేఖర్ రెడ్డి ఎంతో ఇబ్బంది పెట్టేవారని, వారిని తన జీవితాంతం మరచిపోలేనని పీసీసీ మాజీ చీఫ్, ధర్మపురి శ్రీనివాస్ చెప్పారు. ముఖ్యంగా, ఆయన ఎన్నడూ పదవుల కోసం వెంపర్లాడలేదు . పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా పార్టీ అభివృద్ధి కోసమే అహర్నిశలు పని చేశారు.

## పిసిసి అధ్యక్షుడిగా

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ధర్మపురి శ్రీనివాస్ మూడు సార్లు పనిచేశాడు.1998లో తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసిసి) అధ్యక్షుడిగా నియమించబడ్డాడు. 2004, 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. తెలంగాణా ప్రజల అరవైఏండ్ల కలను నెరవేర్చిన మాజీ రాష్ట్రపతి ప్రణబ్

ముఖర్జీ తన మీద ఉన్న ప్రేమతో 2008 లో జరిగిన తన షష్టిపూర్తిలో పాల్గొన్నప్పుడు ఉత్తర తెలంగాణ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వలస వెళ్తారని..ఇందుకోసం అవసరమయ్యే పాస్ పోర్ట్ కోసం హైదరాబాద్ వెళ్లి అమాయక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తాను ప్రణబ్ ముఖర్జీ దృష్టికి తీసుకురాగానే షష్టిపూర్తి సభలోనే ఇందూరు కేంద్రంలో ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయ ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు. నిజామాబాద్ పట్టణంలో మున్నూరుకాపు సంఘానికి పది కోట్ల రూపాయల విలువైన సంఘ భవనం ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న పరిస్థితులను పరిణతితో అర్థం చేసుకున్నారు. వారి సమస్యలకు స్పందించి,నిజామా బాద్ రైతుల కోసం పోరాటాలు చేశారు. ఆత్మహత్యలు మానాలని, సమస్యలకు అది పరిష్కారం కాదని తన పదవి కాలంలో రైతులకు భరోసా ఇచ్చారు.

**బహుజన రాజ్య స్థాపనే కామ్రేడ్ మద్దికాయల ఓంకార్**

దోపిడి లేని నవ సమాజ నిర్మాణం కోసం జనతా ప్రజాస్వామిక విప్లవం కోసం ప్రజల పక్షాన, ప్రజల కోసం నమ్మిన సిద్ధాంతాలకే కట్టుబడి పనిచేసిన మహోన్నతమైన నాయకుడు వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మాజీ శాసన సభ్యులు, ఎంసిపిఐ(యు) వ్యవస్థాపకులు, అమరజీవి కామ్రేడ్ మున్నూరుకాపు ముద్దు బిడ్డ మద్దికాయల ఓంకార్ అమరులై పదకొండు సంవత్సరాలు కావస్తుంది. ఉద్యమం ఒక మనిషిని ఎంత ఉన్నతున్ని చేస్తుందో ఓంకార్ జీవితాన్ని చూస్తే అడుగడుగునా కనపడుతుంది. అనేక అంశాలను ప్రజలకు తెలియజేయడానికి వారిని కలిసి చెప్పేవి కొన్నైతే.. రాసి చెప్పేవి మరికొన్ని. అట్లా రాసి ప్రజలకు అర్థం చేయించడానికి అక్షరం అక్షరం కూడబలుక్కొని తెలుగుతోపాటు ఇంగ్లీష్ నేర్చుకున్నాడు. అతడేమీ పెద్ద చదువులు చదివినవాడు కాదు. చదివింది 4వ తరగతే. అదీ వీధి బడిలో. ఆపై బడికి పోయిందీ లేదు... చదవడానికి అవకాశాలూ లేవు. బతుకంతా జనం కోసం పోరాటమే. అట్లాంటి మనిషి జ్ఞాన సంపాదన కోసం తపించి...తపించి...నిరంతరం నిలబడనీయని చలనంతో ఆ జనం కోసమే అనేక అంశాలపై దాదాపు 10 పుస్తకాలు రాయడం మామూలు విషయమా??! అతడు చేసిన ప్రతీ పనిలో పూసలో దారంలా ఉన్నది కదలాల్సిన జనం...కదిలించే కమ్యునిజమే..! ఏ ఉద్యమకారుడికైనా రహస్య జీవితం, జైలు జీవితం ఒక రకంగా అవిభాజ్య భాగాలేమో..! ఓంకార్ 1944 నుండి 1953వరకు, 1967నుండి 1972వరకు రహస్య జీవితంలో పెద్దన్న మరియు బ్రహ్మన్న అనే పేర్లతో వ్యవహరించాడు. ఎమర్జెన్సీ సమయంలో శాసనసభ్యునిగా ఉన్నప్పుడు 1975లో ఇరవైరెండు నెలలు జైలు జీవితం గడిపాడు.

ఉద్యమకారుల కుటుంబ జీవితమెప్పుడూ వడ్డించిన విస్తరికాదు. నడిచే బాటెప్పుడు పూలపాన్పు కాదు. నిరంతరం కష్టాలకడలి దాటాల్సిందే. అందుకే ఓంకార్ కుటుంబసభ్యులు

కూడా అన్ని సంఘటనలకూ సాక్షులుగా నిలిచారు. ఆంధ్రమహాసభలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తున్న లక్ష్మిని 1944లో వివాహం చేసుకున్నాడు ఓంకార్. 1950 నిర్బంధ సమయంలో గర్భవతిగా ఉన్న ఓంకార్ భార్య లక్ష్మమ్మ చికిత్సకోసం వెళ్తుంటే పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపారు. జైలులోనే ఒక పాపకు జన్మనిచ్చి ఆరోగ్యం వికటించి సరైన సౌకర్యాలు లేక తల్లీ పిల్ల ఇద్దరూ మరణించారు. ఈ పోలీసు నిర్బంధం మూలంగానే ఆయన తల్లి అనంతలక్ష్మి చనిపోయింది. ఆ తర్వాత రెండేళ్లకు ఉద్యమంలోనే ఉన్న నల్గొండ జిల్లాకు చెందిన లక్ష్మక్కతో 1952లో వివాహం జరిగింది. లక్ష్మక్క అప్పటికి ఉద్యమంలోనే అమరుడైన ముకుందం భార్య. భర్త చనిపోయినా మొక్కవోని ధైర్యంతో గార్ల, బయ్యారం ప్రాంతంలో సాయుధ పోరాటంలో దళ కమాండర్గా పనిచేసింది. జైలుకు వెళ్లింది. పోలీసుల దాడులనూ ఎదుర్కొంది.

### జన్మించింది సూర్యాపేట

1923 మే 12న నాటి నల్లగొండ జిల్లా సూర్యాపేట తాలూకా ఆత్మకూర్ మండలం ఏపూరు గ్రామంలో జన్మించాడు. తండ్రి రామయ్య, తల్లి అనంతలక్ష్మి. ఓంకార్ అసలు పేరు వెంకట్ రాములు. 4వ తరగతి వరకు స్వగ్రామంలోనే చదువుకున్నాడు. మొదట ఆర్యసమాజ్ ప్రభావంతో స్వాతంత్ర్యోద్యమం వైపు ఆకర్షితుడయ్యాడు. ఆ తర్వాత నిజాం ప్రభుత్వ ఏలుబడిలో తెలంగాణ పల్లెల్లో సాగుతున్న అన్యాయాలకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభకు చేరువయ్యాడు. 1944లో ఖమ్మంలో జరిగిన ఆంధ్రమహాసభ సమావేశాలకు తన 18వ ఏట వాలంటీరుగా హాజరయ్యాడు. అక్కడే ఆతనికి తన జీవిత గమ్యం తెలిసింది.. గమనం తెలిసింది.. ఎదపై ఎర్రజెండా ఎత్తుకున్నాడు. తెలంగాణ సాయుధ సమరంలో సాగిపోయాడు. మొదటి దశలో కొరియర్గా పని చేశాడు. ఆ తర్వాత సూర్యాపేట, జనగామ ఏరియా కమిటీ క్యాంప్ ఆఫీస్ కార్యదర్శిగా, దళ నాయకుడిగా, పార్టీ ఏరియా కమిటీ సభ్యుడిగా బాధ్యతలు నిర్వర్తించారు. పల్లెపల్లెనా ప్రజలను సాయుధం చేసి సమరా నికి నడిపించాడు. నిజాం సైన్యాలను, రజాకారు గూండాలను, దొరలు, దేశముఖ్లను గడగడలాడించాడు. తను ఉద్యమంలో చేరిన ప్రారంభదినాలలో అతని సొంత ఊరైన ఏపూరు సమీపంలోనే పోలీస్ క్యాంపు ఉండేది. దానితో ఏమాత్రం జనాలను సమీకరించాలన్నా విపరీతమైన నిఘా ఉండేది. అయినా చాకచక్యంగా ప్రజలను సమీకరించి సాయుధ పోరాటానికి సమాయత్తం చేశాడు. ఇది సహించలేని ఏపూర్ దేశ్ముఖ్ రాఘవరెడ్డి అనేకసార్లు ఓంకార్పై దాడులు చేయించినా, అతడు అదిరింది లేదు, బెదిరింది లేదు, జెండాను వదిలింది లేదు. మొక్కవోని ధైర్యంతో తట్టుకొని నిలబడ్డాడు. దొరలతో కల బడ్డాడు. సూర్యాపేట తాలూకా ఏరియా కమిటీ సభ్యునిగా పాత సూర్యాపేట, బాలెంల పోరాటాలలో ముందుండి నడిపించాడు. ప్రజా సంఘాలను, గెరిల్లా దళాలను తయారు చేస్తూ కమ్యూనిస్టుపార్టీ నిర్మాణంలో నిమగ్నమయ్యాడు. భూస్వాముల భూములు, ప్రభుత్వ భూములు అనేక వేల ఎకరాలను ప్రజలకు పంచాడు.

1944 నుండి 1948 వరకు సూర్యాపేట తాలూకాలో తన కార్యక్రమాలు నిర్వహించిన ఓంకార్ను.. 1949లో ఉద్యమ విస్తరణ కోసం పార్టీ ములుగు, నర్సంపేట గిరిజన ప్రాంతాలకు పంపింది.అప్పటి నుండి అతని జీవితమంతా మృత్యువుతో సయ్యాటలాడటమే. రోజూ తలుపు తడుతున్న చావు పిలుపును వాయిదా వేస్తూ పల్లెపల్లెనా ఎర్ర జెండాలు ఎగరేయడమే.సాయుధ పోరాటం నాటి నుండి తన రాజకీయ జీవితంలో ఎక్కువ కాలం అణగారిన వర్గాల చెంతనే ఉండి భారతదేశంలోని వర్గ వ్యవస్థను అంచనా వేసి వాటి పరిష్కారానికి మార్క్సిస్టు దృక్పథంతో ఒక కమ్యూనిస్టుగా తన ఆలోచనను ప్రజల ముందుంచారు. వర్గవ్యవస్థలో భాగమే కుల వ్యవస్థ అని, కుల పోరాటాలను వర్గ పోరాటాలలో భాగంగా చూడాలని సామాజిక శక్తులు, శ్రామిక శక్తులు ఐక్యంగా పోరాడితేనే సామాజిక న్యాయం సాధించవచ్చునని అన్నారు. జనాభాలో ఎక్కువ శాతం ఉన్న బహుజన ప్రజల ప్రాతినిధ్యంతో అధికారంలోకి వస్తే ఆర్థిక, రాజకీయ, సామాజిక రంగాలలో సమూల మార్పులతో జనాభా నిష్పత్తి ప్రకారం సమాన అవకాశాలు కల్పించి, అసమానతలను రూపుమాపే ఒక నూతన భారత సమాజాన్ని ఆవిష్కరిస్తుందని అన్నారు. 'సామాజిక న్యాయం' అనే ఈ సమస్య ముఖ్యంగా ఆర్థిక న్యాయం, రాజకీయ న్యాయం కావాలంటూ జరిపే ఈ ఉద్యమాలలో ఎస్సి, ఎస్టి, బిసి మాత్రమే కాకుండా ఆర్థికంగా వెనుకబబడిన తరగతుల (అగ్రవర్ణాలలోని పేదలు) వారిని కలుపుకురావాలని, మతం రీత్యా ముస్లిం, మైనార్టీలలో సహా వివక్షకు గురవుతున్న వారికి సాంఘిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అవసరమైనదని ఓంకార్ అంచనా.ఎస్‌సి, ఎస్‌టిలకు కేంద్ర ప్రభుత్వమే రిజర్వేషన్స్ కల్పించినప్పటికి సక్రమంగా అమలుకు నోచుకోలేకపోతున్నాయి.స్వాతంత్ర్యం వచ్చి అనేక దశాబ్దాలు గడుస్తున్నా రాయితీలు మాకు, రాజ్యాధికారం మీకా? పరికరాలు మాకు పదవులు మీకా? ఓట్లు మావి, సీట్లు మీవా? విద్య, ఉద్యోగం, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలపై అగ్రకుల సంపన్న వర్గాల ఆధిపత్యం సాగదు అంటూ, జనాభా నిష్పత్తి ప్రకారం సీట్లు పంపకం కావాలి, వారే రాజ్యాధికారం చేపట్టాలంటూ 1999లో 14 కుల సంఘాలను కలుపుకొని ఉమ్మడి రాష్ట్రంలో 'మహాజన ఫ్రంట్' ఏర్పాటు చేసి జనాభాలో ఎక్కువ శాతం ఉన్న బహు జనులైన ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీలకు అన్ని రంగాలలో సమన్యాయం సాధించాలని పిలుపునిచ్చి, వారందరినీ ఒక తాటిపైకి తెచ్చిన ఘనత కా॥ ఓంకార్‌ది. వరంగల్ జిల్లా నర్సంపేట నుండి ఐదుసార్లు శాసనసభ్యునిగా రాష్ట్ర ప్రజలకు సేవలందిస్తున్న సమయంలో కూడా సామాజిక, ఆర్థిక సమానత్వం కోసం చట్ట సభలో తన గళాన్ని వినిపించారు.

### మృత్యుంజయుడు

మృత్యువు భుజాలపై చేతులేసి బతుకంతా స్నేహం చేసినవాడు.శత్రువు విసిరిన బాంబులు జేబులో వేసుకుని కార్యకర్తల గుండెధైర్యమై కదిలెల్లినవాడు. పేగులను చీల్చుకుంటూ దూసుకెళ్లిన తూటాలను కడుపులోనే దాచుకొని ఉద్యమాన్ని ఉరుకలెత్తించినవాడు. ''మృత్యుంజయుడు''.. మద్దికాయల ఓంకార్!! వరంగల్ జిల్లాలో భూస్వామ్య శక్తుల ప్రభావం అధికం. అప్పటి వరకు సాధించుకున్న భూమిని నిలబెట్టుకునే సమస్య ముందుకొచ్చింది. కౌలుదారుల హక్కులు కాపాడాల్సి వచ్చింది. ఈ కౌలుదారీ పోరాటంలో ఓంకార్ను హతమార్చడానికి.. అనేక పన్నాగాలు పన్ని, పోలీసులు, పారామిలటరీ బలగాల సాయంతో ఎన్ని కుతంత్రాలు పన్నినా ఏరోజూ వెనుకడుగేయలేదు. భూస్వాముల ఎత్తులను చిత్తు

చేయడంలో ప్రాణాంతక పరిస్థితులను కూడా అనేకసార్లు ఎదుర్కొ న్నాడు. భూమితో ప్రజల అనుబంధం ఆకలికీ అన్నానికీ ఉన్న బంధం లాంటిది. కంటికీ చూపుకూ మధ్య సంబంధం లాంటిది.. అందుకే ప్రాణాలకు తెగించి పోరాడి.. దాదాపు ఒక లక్షా 60వేల ఎకరాల సాగుభూమిని 22వేలమంది కౌలుదార్ల కుటుంబాలు చట్టరీత్యా సాధించుకునేలా చేసాడు. పార్టీ పిలుపును అంకితభావంతో అమలుచేసి.. లీగల్ పరిధిలోనే ఇంతటి విజయాన్ని సాధించడం ఓంకార్ దీక్షాదక్షతలకూ పోరాట పటిమకూ ఓ నిదర్శనం.

ప్రజాక్షేత్రంలో ఉద్యమాలు నిర్మించడమేకాదు, చట్ట సభలను పోరాట క్షేత్రాలుగా మలచడంలోనూ ఆయన పాత్ర మరువలేనిది. 1972 నుండి 1994 వరకు 22 సంవత్సరాలపాటు ఐదు పర్యాయాలు నర్సంపేట శాసన సభ్యునిగా అసెంబ్లీలో తన వాణిని... బాణీని వినిపించాడు. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలు సమగ్రంగా అభివృద్ధి జరగాలనీ, ఆదివాసీ గిరిజనులకు స్వపరిపాలన కల్పించాలనీ, వారి హక్కుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి అమలు చేయాలనీ, తాగునీరు, సాగునీరు నిరుద్యోగ కార్మికుల, విద్యా, వైద్య తదితర ప్రజాసమస్యలను ఎప్పటికప్పుడు అసెంబ్లీలో లేవనెత్తి వాటికి పరిష్కార మార్గాలను సూచించేవాడు.

కమ్యూనిస్టుగా తన ప్రయాణంలో అనేక ప్రాణాంతక సంఘటనల నుండి బయటపడ్డాడు. ఆయనను హతమార్చడానికి ప్రజాశత్రువులు చేయని ప్రయత్నాలంటూ లేవు. 1978 డిసెంబర్ 15న వరంగల్ జిల్లా కొత్తగూడెం మండలం సాదిరెడ్డిపల్లెలో బాంబుల దాడిచేశారు.. 1979 మార్చి 5న హైదరాబాదులోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ వద్ద మరో దాడిచేశారు. 1979 ఆగస్టు 14న మానుకోట బహిరంగసభలో ప్రసంగించి వస్తుండగా దారికాచిన దుండగులు కత్తులతో పొత్తికడుపులో పొడిచి చనిపోయాడని వదిలేసివెళ్లారు. 1984 డిసెంబర్ 19న పర్వతగిరి మండలం బహిరంగసభలో ప్రసంగిస్తుండగా తుపాకులతో కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో 12 బుల్లెట్లు ఆయన శరీరంలోకి దూసుకుపోయాయి. సకాలంలో వైద్యం అందించి కాపాడుకోగలిగినా శరీరంలో ఒక బుల్లెట్ తీయలేని పరిస్థితి. అది తీస్తే మరణం తప్పదు కనుక అలాగే వదిలేయవలసి వచ్చింది. 1989 డిసెంబర్ 25న దుగ్గొండి మండలంలోని ఓ గ్రామంలో బహిరంగసభలో మాట్లాడుతుండగా మరోసారి ఏకే-47తో కాల్పులు జరిపారు. ఆ కాల్పుల నుంచీ ఓంకార్ బయటపడినా అతడిని రక్షించే ప్రయత్నంలో ఇద్దరు కార్యకర్తలు అక్కడికక్కడే మృతి చెందారు. శత్రువుల దాడులలో ఒక్క వరంగల్ జిల్లాలోనే 100 మందికిపైగా నాయకులు, కార్యకర్తలు, సానుభూతిపరులు అసువులు బాసారు. వివిధ తాలూకా పరిధుల్లో సుమారు 220 కేసులలో మూడు వేల మంది వరకు గాయపడ్డారు.

ఓంకార్పై భూస్వాములతోపాటు నక్సలైట్లూ అనేక దాడులుచేశారు. కానీ ప్రభుత్వమే పౌరహక్కులను కాలరాస్తూ, నక్సలైట్లను అకారణంగా ఎన్కౌంటర్ల పేరుతో కాల్చి చంపుతున్నప్పుడు శాసనసభలో భార్గవ కమిషన్ కోసం నిలబడ్డదీ ఇతడే... రాజ్యాన్ని బోనులో నిలబెట్టిందీ ఇతడే..! తనను చంపటానికి వచ్చినవారైనా, తనపై దాడులు చేసినవారైనా పార్టీ ఇచ్చిన క్రమశిక్షణతో వ్యక్తిగత రాగద్వేషాలకు తావులేకుండా స్వచ్ఛమైన మనసుతో సిద్ధాంత అమలు కోసం తపించి నక్సలైట్లపై దాడులను నిరంతరం ఖండించాడు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, మాజీ శాసన సభ్యులు, ఎంసిపిఐ(యు) వ్యవస్థాపకులు కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ భారతదేశంలోని వర్గ వ్యవస్థను మార్క్సిస్టు దృక్పథంతో

విశ్లేషించారు. వర్గవ్యవస్థలో భాగమే కుల వ్యవస్థ అని, కుల పోరాటాలను వర్గ పోరాటాలలో భాగంగా చూడాలని సామాజిక శక్తులు, శ్రామిక శక్తులు ఐక్యంగా పోరాడితేనే సామాజిక న్యాయం సాధించవచ్చునని అన్నారు. మొదటి భార్యకు కలిగిన మోహన్రావుతోపాటు, విజయ్ కుమార్, సుధాకర్, అశోక్, కూతురు జ్యోతి ఉన్నారు. అనేక కష్టనష్టాలను భరించి ఉద్యమంలో పాల్గొంటూనే పిల్లలను బాధ్యత గలవారిగా తీర్చిదిద్దారు. ఓంకార్ కుమారుడు విజయ్కుమార్ ఈ రోజు రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు. వీరంతా నేడు ప్రత్యక్షంగానో పరోక్షంగానో ప్రజాతంత్ర ఉద్యమానికి భాగస్వామ్యం వహిస్తున్నారు. 1944లో ఆంధ్ర మహాసభ కార్యకర్తగా ప్రారంభమైన ఓంకార్ ప్రస్థానం ఓ కమ్యూనిస్టు ప్రయాణంగా పరిణతి చెందింది. కష్టాలూ కన్నీళ్లను లెక్కచేయక, కష్టజీవుల కోసం కడవరకూ కమ్యూనిస్టుగానే పోరాడుతూ 2008 **అక్టోబర్ 17న** కన్నుమూసాడు. 2011 ఏప్రిల్ 24న ఆయన ఉద్యమసహచరీ, జీవిత సహచరీ లక్ష్మక్క తుదిశ్వాస విడిచారు.

కష్టజీవి ఆకలికేకలను ఆయుధాలుగా మలిచినవాడు... కారిన కన్నీళ్లను కత్తులుగా నిలిపి.. ప్రజల బతుకు పోరాటానికి బంధమై నిలిచినవాడు..! భావి పోరాటాలకు బాటై మొలిచినవాడు..!!
ఓంకార్ ఎప్పుడూ
మృత్యుంజయుడే...

రిజర్వేషన్ల పితామహుడు జస్టిస్ పుంజాల శివశంకర్

ప్రజల కోసం పోరాడే తత్వం,అన్యాయాన్ని అక్రమాలను ధిక్కరించే నైజం ఉన్న నాయకులు భారత సామజిక న్యాయ శిఖరం, రిజర్వేషన్ల పితామహుడు పుంజాల శివశంకర్ పటేల్. నేడు 91వ జయంతి సందర్భంగా మున్నూరుకాపు బంధువులు నివాళులు తెలియజేస్తున్నారు. కబీర్ చెప్పినట్లుగా శివశంకర్ పటేల్ ఏవిదంగా జీవించాలో తెలిసిన మనిషి,మరణానికి కూడా ఒక అర్థవంతమైన జీవితాన్ని ఇచ్చిన మహా మనిషి మన పటేల్ కు ఘనమైన నివాళి సమర్పిద్దాం.

## కులాధిపత్యాలను కూల్చిన న్యాయకోవిదుడు

యువశివశంకర్ జీవితం ఒక సాహసోపేత యువకుడి ప్రస్థాన గాథ. కుటుంబానికి చెప్పకుండా విశాల లోకంలోకి వెళ్లిన శివశంకర్ రైలులో 'బైరాగి టికెట్'తో అమృత్సర్ వెళ్లారు. ఆ సిక్కు పవిత్ర నగరం లోని హిందూ కళాశాలలో చదివి బిఏ ఆనర్స్ పట్టభద్రుడయ్యారు. ఇంటి నుంచి పారిపోయి వచ్చిన యువకుడు ఈ ఉన్నత విద్యాభ్యాసం ఎలా చేశాడు? నగర వీథుల్లో బూట్ పాలిష్ చేసేవాడు; వార్తాపత్రికలు అమ్మేవాడు; రైల్వే ప్లాట్ ఫామ్స్‌పై బఠాణీలు విక్రయించేవాడు; స్వాతంత్ర్య సమరంలో తలమునకలుగా ఉన్న పలువురు ప్రముఖులకు కొరియర్ (సమాచారవాహకుడు) విధులు నిర్వర్తించేవాడు... ఇత్యాది పనులతో లభించిన కొద్దిపాటి ఆదాయంతో ఆయన తన విద్యాభ్యాసాన్ని ఇరవై సంవత్సరాల వయసులోపే పూర్తి చేశారు!

జీవితం తొలిదశలో శివశంకర్‌కు ఎదురైన సమస్యలు అన్నీ ఇన్నీ కావు. అవి ఆయన జీవిత గమనాన్ని రెండు దిశలలో తీసుకువెళ్లేవిగా ఉన్నాయి. ఒకటి – ఉత్తర భారతావనిలోనే దినసరి కూలీగా మిగిలిపోవడం లేదా చిన్నపాటి పొదుపు మొత్తాలతో ఒక వస్త్ర దుకాణానికి యజమాని కావడం లేదా హైదరాబాద్ సమీపంలోని స్వస్థలం మామిడిపల్లిలో తన తండ్రికి ఉన్న కొద్దిపాటి భూమిలో వ్యవసాయం చేసుకోవడమే. వ్యాపారం, వ్యవసాయం మున్నూరు కాపుల (శివశంకర్ సామాజిక వర్గం) సంప్రదాయ వృత్తులు. అన్నట్టు అమృత్‌సర్‌కు పారిపోక ముందు శివశంకర్ ఒక వస్త్ర దుకాణంలో గుమాస్తాగా పని చేశారు. రెండు– అమృత్‌సర్‌లో విద్యాభ్యాసాన్ని పూర్తిచేసి హైదరాబాద్‌కు తిరిగివచ్చిన తరువాత ఆనాటి మేయర్ మాడపాటి హనుమంతరావు వద్ద పిఏగా చేరారు. అదే పనిలో ఉద్యోగంలో కొనసాగుతూ ఏదో ఒక ప్రభుత్వ విభాగంలో ఒక క్లర్క్‌గా స్థిరపడడం శివశంకర్ ముందున్న ప్రత్యామ్నాయం. అయితే శివశంకర్ వ్యాపారస్తుడూ కాలేదు; వ్యవసాయదారుడూ కాలేదు; ప్రభుత్వోద్యోగీ కాలేదు. న్యాయశాస్త్రంలో పట్టభద్రుడు అయిన తరువాత జీవిత సమున్నత శిఖరాలకు ఆయన ఆరోహణ ప్రారంభమయింది. బాల్య, యవ్వనాలలో ఆయనలా కష్టాలుపడ్డ మరెవ్వరూ సాధించలేని విజయాలను ఆయన కైవసం చేసుకున్నారు.

శివశంకర్ హైకోర్టులో న్యాయమూర్తి అయ్యారు; కేంద్రంలో శక్తిమంతమైన కేబినెట్ మంత్రి అయ్యారు. కేంద్ర మంత్రి కావడమనేది ఆయన జీవితంలో ఒక అనూహ్య మలుపు. అయితే శివశంకర్ జీవితం అటువంటి అనూహ్య మలుపులు ఎన్నిటినో చూసిందని ఆయన జీవితగాథ విశదం చేస్తుంది. దృఢ సంకల్పం, అవిరామ కృషితో ఆయన శిఖరాలను అధిరోహించారు, అవరోధాలను అధిగమించారు. సమాజంలోని బలహీన వర్గాల (శివశంకర్ సైతం ఈ సామాజిక వర్గాల నుంచి ప్రభవించినవాడే) అభ్యున్నతికి తాను చేయగలిగినదంతా చేశారు. గమనార్హమైన విషయమేమిటంటే వెనుకబడిన వర్గాల శ్రేయస్సునకు తాను చేయలుచుకున్నది చేసేందుకు ఆయన ఏ పదవి కోసమూ వేచివుండలేదు. అధికారాన్ని కోరుకోలేదు. ఒక వ్యక్తిగా తాను చేయగలిగినదంతా చేసిన ఉదాత్తుడు శివశంకర్. న్యాయవాద వృత్తిని చేపట్టిన నాటి నుంచి జీవితపు తుది దశ వరకూ బలహీన వర్గాల వారి పురోగతికి శివశంకర్ విశేష సేవలు అందించారు.

మీరు ఎప్పుడైనా సామాజిక వివక్షను చవి చూశారా? అదేమిటో శివశంకర్‌కు బాగా తెలుసు. తనలాంటి బలహీన వర్గాల వ్యక్తులు ఆ అమానుషానికి ఎంతగా బాధపడుతున్నారో ఆయనకు బాగా తెలుసు. అందుకనే శివశంకర్ తన జీవిత పర్యంతం ఆ సామాజిక వర్గాల సంక్షేమానికి పాటుపడ్డారు. ఇందులో భాగమే 1972 జనవరి 28న ఒక ప్రభుత్వ న్యాయవాదిగా తన అసాధారణ వాదనలతో వెనుకబడిన వర్గాల వారికి సంబంధించిన అలనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వు (జి.వో. నెంబర్ 1793)కు అనుకూలంగా సుప్రీంకోర్టులో చరిత్రాత్మక తీర్పును సాధించడంలో ఆయన సఫలమయ్యారు. ఇదే 'స్టేట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అండ్ అదర్స్ వర్సెస్ యుఎస్‌వి బలరామ్'గా సుప్రసిద్ధమైన కేసు.

1970 దశకంలో ఇందిరాగాంధీపై జనతా పార్టీ ప్రభుత్వం పలు కేసులను బనాయించింది. ఆ కేసులలో తన తరపున సుప్రీంకోర్టులో వాదించాలని శివశంకర్‌ను ఇందిర స్వయంగా అభ్యర్థించారు. ఇది ఆయన జీవితంలో ఒక ముఖ్య మలుపు. శివశంకర్ తన న్యాయశాస్త్ర వైదుష్యంతో ఇందిరపై కేసులను కొట్టి వేయించడంలో సంపూర్ణంగా సఫలమయ్యారు. శివశంకర్ సహాయాన్ని ఇందిర మరచిపోలేదు. 1980లో మళ్లీ అధికారానికి వచ్చిన తరువాత ఆయనను కేంద్ర న్యాయశాఖ మంత్రిగా ఆమె నియమించారు. న్యాయశాఖ మంత్రిగా న్యాయవ్యవస్థలో ఆయన పలు మార్పులు తీసుకువచ్చారు ఆనాడు అమలులో ఉన్న 'కోటా' విధానాన్ని పక్కన పెట్టి మైనారిటీ వర్గానికి చెందిన మరొకరిని న్యాయమూర్తిగా నియమించే వెసులుబాటు అదనంగా కల్పించారు. దీంతో మైనారిటీ వర్గానికి చెందిన న్యాయమూర్తుల సంఖ్య పెరిగింది. వెనుకబడిన వర్గాలు, షెడ్యూల్డు కులాలకు చెందిన వారిని సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా నియమించేందుకు శివశంకర్ విశేష శ్రద్ధ చూపారు. ఆయన కృషి ఫలితంగానే 1980లో ప్రప్రథమంగా ఆ సామాజిక వర్గాలకు చెందినవారు దేశ సర్వోన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తులుగా నియమితులయ్యారు. సుప్రీంకోర్టు ఉనికిలోకి వచ్చిన 30 సంవత్సరాల అనంతరం ఈ ప్రగతిశీల పరిణామం చోటుచేసుకున్నదనేది ఎవరూ విస్మరించకూడని వాస్తవం. ఆయన కృషి కారణంగానే 1980 దశకంలో బీసీ, ఎస్సీ న్యాయవాదులు గరిష్ఠ సంఖ్యలో సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగాను, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులుగాను నియమితులయ్యారు. అలాగే ఆ వర్గాలకు చెందిన ప్రతిభావంతులయిన న్యాయవాదులు అనేక మందిని హైకోర్టులలో న్యాయమూర్తులుగా నియమించడంలో కూడా శివశంకర్ ఎంతో శ్రద్ధ చూపారు. బలహీన వర్గాలకు చెందిన ఒక న్యాయవాదిని హైకోర్టు న్యాయమూర్తిగా నియమించాలని శివశంకర్ సిఫారసు చేశారు. అయితే నాటి రాష్ట్రపతి ఆ ప్రతిపాదనకు ఆమోదం తెలుపలేదు. శివశంకర్ స్వయంగా రాష్ట్రపతిని కలుసుకుని, సదరు న్యాయవాది ప్రతిభా పాటవాలను వివరించి న్యాయమూర్తిగా నియమితుడు అయ్యేందుకు అతడు ఎలా అర్హుడో వాదించారు. తన అసమాన వాదనా పటిమతో ఆ న్యాయవాదిని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాదిగా నియమించేందుకు అంతిమంగా రాష్ట్రపతి ఆమోదాన్ని సాధించారు. న్యాయవ్యవస్థలో కులాధిపత్యం ఎలా బలీయంగా ఉన్నదో శివశంకర్ గుర్తించారు. ఆ ఆధిపత్యాన్ని కూలదోయందే ప్రజలకు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల వారికి సరైన న్యాయం జరగదని ఆయన విశ్వసించారు. ప్రతీ రాష్ట్రంలోనూ న్యాయవ్యవస్థ ఒక ప్రాబల్య కులం ఆధిపత్యంలో ఉండడాన్ని కూడా శివశంకర్ గుర్తించారు. ఈ పరిస్థితిని తొలగించేందుకు హైకోర్టు ప్రధాన న్యాయమూర్తులను ఇతర రాష్ట్రాల ఉన్నత న్యాయస్థానాలకు బదిలీ చేసే నియమాన్ని ప్రవేశపెట్టారు. హైకోర్టు

ప్రధాన న్యాయమూర్తుల నిర్ణయాల మేరకు న్యాయవాదులను న్యాయమూర్తులుగా నియమించడం పరిపాటిగా ఉండేది. మరో రాష్ట్రం నుంచి వచ్చిన ఒక ప్రధాన న్యాయమూర్తికి తాను చీఫ్ జస్టిస్‌గా ఉన్న రాష్ట్రంలో కుల సమీకరణాలపై అవగాహన ఉండదు గనుక న్యాయమూర్తుల నియమాకంలో సాధ్యమైనంతవరకు నిష్పాక్షిక నిర్ణయాలు తీసుకునే అవకాశముంటుంది. ఇతర రాష్ట్రాల హైకోర్టులకు ప్రధాన న్యాయమూర్తుల బదిలీ నియమంతో రాష్ట హైకోర్టులలో కులాధిపత్యాన్ని శివశంకర్ కూల్చివేశారు. శివశంకర్ నిర్ణయం ఫలితంగా తమ ప్రతిభాపాటవాలు గుర్తింపు పొంది, జడ్జీలు అయ్యే అవకాశం లభించిందని, తదనంతర కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాల నుంచి న్యాయమూర్తులు అయినవారు పదే పదే చెప్పారు.

పేద ప్రజలకు న్యాయం ఎందుకు జరగడం లేదు? న్యాయం వారి పక్షాన లేకపోవడం వల్ల కానేకాదు. న్యాయాన్ని పొందే స్తోమత లేనందువల్లేనని శివశంకర్ గ్రహించారు. పేదలకు ఉచిత న్యాయ సేవలు అందించేందుకు ఉద్దేశించిన కేంద్ర న్యాయ సేవల చట్టాన్ని తీసుకురావడం ద్వారా శివశంకర్ ఒక న్యాయకోవిదుడుగా చరితార్థుడు అయ్యారు.ఇందిరా గాంధీ,రాజీవ్ గాంధీ మంత్రివర్గంలో కేంద్రమంత్రిగా 18 సవంత్సరాలు కీలక రెండు మూడు శాఖలకు స్వతంత్రంగా

బాధ్యతలు నిర్వర్తించారంటే అతని సమర్థతను కొనియాడ వలిసిందే ఎంత ఉన్నతమైన పదవిలో ఉన్న తాను బి సి బిడ్డ నని మర్చి పోకుండా అగ్ర కుల ముఖ్య మంత్రులను కాదని బి సి రిజర్వేషన్ల ను సాధించి చరిత్రలో నిలిచి పోయారు. మున్నూరు కాపు మహా సభ నిర్మాణం కోసం బొజ్జమ్ నర్సింలు తో కలిసి ట్రస్ట్ కు కృషి చేశారు. మ్యడం జనార్ధన్ రావు ను ట్రస్ట్

భవన్ కు పరిచయం చేసింది పుంజాల శివశంకర్ పటేల్ కాబట్టి మన మంత అతన్ని స్మరించుకోవాల్సిన బాధ్యత మనమీద ఎంతయినా ఉంది.

మొదటి వర్ధంతి పురస్కరించుకొని హైకోర్టు న్యాయవాదులు 'హైకోర్టు మెమోరియల్ కమిటీ " ఆధ్వర్యంలో సంస్కరణ సభను సుందరయ్య విజ్ఞాన కేంద్రం బాగ్ లింగం పల్లి లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జస్టిస్ చంద్ర కుమార్,ప్రొఫెసర్ కంచె ఐలయ్య, దళిత నాయకులు జె బి రాజు, డాక్టర్ పుంజాల వినయ్ కుమార్ మహాజన పత్రిక ఎడిటర్ దుర్గం సుబ్బారావు, డాక్టర్ పర్వతం వెంకటేశ్వర్ మొదలైన వారు ప్రసంగించారు. మొదటగా సభకు శివశంకర్ జీవితం గురించి పర్వతం వెంకటేశ్వర్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చిన 30 యేళ్ల తర్వాత తెలుగు రాష్ట్రాల్లో 1977-78లో బి సి లకు రిజర్వేషన్ అమలు పర్చడానికి కృషి చేసిన ఘనత పుంజాల శివశంకర్ పటేల్ కు దక్కుతుంది 1970 లో బి సి హక్కుల కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి,తానే సుప్రీం కోర్ట్ లో కేసు వాదించి ఎనిమిది నెలలు అక్కడనే ఉండి అణగారిన వారి హక్కులను కాపాడి రిజర్వేషన్ సంపాదించాడు. కేంద్రమంత్రిగా 18 సవంత్సరాలు పనిచేశారు.

అందుకే తెలుగు రాష్ట్రాల బహుజనులకు రిజర్వేషన్ల పితామహుడు అయ్యారని అయన సేవ ను పర్వతం వెంకటేశ్వర్ కొనియాడారు.

జస్టిస్ చంద్ర కుమార్ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసం,క్రమశిక్షణ దృఢ సంకల్పం,దూర దృష్టి ఉంటె పేద కుటుంబంలో పుట్టిన అత్యున్నత శిఖరాలకు అందుకోవచ్చని నిరోపించిన ఆదర్శ మూర్తి జస్టిస్ పుంజాల శివశంకర్ అని కొనియాడారు.నేటి బహుజన యువత శివశంకర్ గారిని ఆదర్శనంగా తీసుకొని ఉన్నత స్థానానికి ఎదగాలని సూచించారు. తన న్యాయ విద్యను 23 సంవత్సరాలకే పూర్తి చేసి న్యాయ వాది గా పనిచేసి హైకోర్టు న్యాయమూర్తి గా పని చేశారంటే అతని గొప్పతనం అర్థం చేసుకోవచ్చు. హైకోర్టు న్యాయమూర్తి కి ఎన్ని సౌకర్యాలు ఉంటాయో నాకు తెలుసు అటువంటి న్యాయమూర్తి పదవికి పదకొండు నెలల్లోనే రాజీనామా చేసారంటే అతని గుండె ధైర్యాన్ని మెచ్చుకోవాలని కొనియాడారు. అప్పటి రాష్ట్ర ప్రభుత్వం నలుగురు న్యాయవాదులను హైకోర్టు న్యాయమూర్తిలు గా ప్రమోట్ చేస్తూ రాష్ట్ర పతికి సిపారసు చేసింది. అందులో మొదటి పేరు శివశంకర్ దే గాని ప్రమాణ స్వీకార సమయంలో శివశంకర్ పేరు చివరి పేరు గా మారిపోయింది. అడిషనల్ జడ్జి గా నియమించారు. దీనికి శివశంకర్ న్యాయమూర్తి గా ప్రమాణ స్వీకారాము చేయడానికి ఒప్పుకోలేదు.ప్రభుత్వం ప్రమాణ స్వీకారాము రెండు రోజులు వాయిదా వేసింది దీని వెనుక రెడ్డి లాబీయింగ్ జరిగిందని అవమానకరంగా భావించి పదకొండు నెలలకె న్యాయ మూర్తి కి రాజీనామా చేశారు ఈ విషయాన్నీ తాను న్యాయ శాఖ మంత్రి గా ఉన్నప్పుడు రాష్ట్ర పతి భవన్ నుండి ఆ ఫైలు తెప్పించి, రెడ్డిల కుట్ర ను ఇందిరా గాంధీ దృష్టి కి తీసుకెళ్లాడు. అతని కమిట్మెంట్ దూర దృష్టి ఉన్నతమైనది అని మెచ్చుకున్నాడు.

ప్రొఫెసర్ కంచె ఐలయ్య మాట్లాడుతూ పుంజాల శివశంకర్ ఉన్నత చదువుల కోసం చెప్పులు కుట్టి పల్లీలు అమ్మి అమృత్ సర్ లో న్యాయ విద్యను పూర్తి చేశారంటే అతని సామజిక స్పృహ ఎంత ఉందో అర్థం అవుతుంది ఇతని జీవిత చరిత్రను ఇంగ్లీష్ లో వ్రాస్తే అంతర్జాతీయ గుర్తింపు వచ్చేది అయన దేశానికి చేసిన సేవలకు గుర్తింపు గా ఒక ట్రస్ట్ ను ఏర్పాటు చేయాలనీ అతని కుటుంబ సభ్యులను కోరారు. దీని ద్వారా పేద విద్యార్థులకు ఇంగ్లీష్ విద్య అందించాలని సూచించారు పర్వతం వెంకటేశ్వర్ రాసిన శివ శంకర్ బుక్ ను చూశాను అతన్ని ప్రోచాహించమని వినయ్ కుమార్ కోరారు కానీ ఇప్పటివరకు 50 పేజీలపుంజాల శివశంకర్ గ్రంధం ప్రింటింగ్ కు నోచుకోలేదు.ఎవరైనా ముందుకు వస్తే ఆ గ్రంధం ప్రచురిస్తాం.

డాక్టర్ పుంజాల వినయ్ కుమార్ మాట్లాడుతూ శివ శంకర్ గారి జీవిత కాలం మొత్తం దళిత బహుజనుల కు సేవ చేశారని అన్నారు సుప్రీం కోర్ట్ ,హై కోర్ట్ లో దళిత న్యాయ వాదులను న్యాయ మూర్తులను చేయారు వారిలో జస్టిస్ బాలకృష్ణన్,జస్టిస్ రామ స్వామి మొదలైనవారు ఉన్నారు 2018 లోనే శివశంకర్ మెమోరియల్ ట్రస్ట్ ను జస్టిస్ బాలకృష్ణన్ ప్రారంభిస్తారని చెప్పారు కానీ ఇప్పటికి ఏర్పాటు చేయలేదు

లెజెండ్ స్టార్ హీరో 'పైడి జయరాజ్'

తెలంగాణ తొలి నటుడు, ఫాల్కే అవార్డు గ్రహీత కరీంనగర్ జిల్లా వాసి పైడి జయరాజ్1

**అతడెవరో ఈతరం వారికి తెలిసి ఉండకపోవచ్చు. డెబ్బై ఏళ్ళ సినీ ప్రస్థానంలో హిందీ చిత్రసీమ ఇచ్చిన గుర్తింపు అతడికి మన తెలుగు వాళ్లు ఇవ్వలేకపోయారు.** కాని ,పాతతరం

వారికీ జై రాజ్ లేక జయరాజ్ నటన బాగా గుర్తుండే ఉంటుంది .నటుడుగా ,నిర్మాత ,దర్శకుడుగా హిందీ సినిమాలను కొన్నేళ్ళు శాసించిన జైరాజ్ తెలుగు వాడని అసలు ఎవరికీ తెలియదు. ఆయనకూడా ఎప్పుడూ చెప్పుకోలేదు కూడా .అలాంటి విలక్షణ హిందీ హీరో అసలుపేరు పైడి పాటి జయరాజ నాయుడు .బాలీవుడ్ లో పైడి జైరాజ్ .వెడల్పైన ముఖం ,కాంతివంతమైన కళ్ళు, చక్కని నటన ఆజానుబాహు స్పురద్రూపం , మంచి వాచకం జైరాజ్ ను హిందీ చిత్రసీమ అందలం ఎక్కించింది .28-9-1909 లో తెలంగాణా కరీం నగర్ లో జైరాజ్ జన్మించాడు .సరోజినీ నాయుడుకు మేనల్లుడు .ఇతని అన్నలు సుందరరాజ నాయుడు ,దీన దయాళ్ నాయడు .

నిజాం కాలేజిలో డిగ్రీ చదివి,అప్పటికే తెలుగు నాటకాలలో నటించి ప్రతిభ చాటాడు .సినిమాలో నటించాలన్న కోరికఉండేది .ఆ రోజుల్లో సినిమా వ్యాపారం లాభ సాటికాదు అని అందరి అభిప్రాయం . ఆతను తన కోరికను పెద్దలకు చెప్పగా వాళ్ళు వెళ్ళవద్దని ఆంక్ష విధించారు.తన నిశ్చయాన్ని మార్చు కోకుండా జయరాజ్ వారికి చెప్పకుండా 1929 లోఇంట్లోంచి పారిపోయి బొంబాయి చేరాడు .అప్పటికి తెలుగు సినీ పరిశ్రమ ఇంకా తప్పటడుగులు వేస్తోంది .అప్పటికే బొంబాయి లో ఏడాదికి 200 సినిమాలు రిలీజ్ అయ్యేవి .సంపన్న కుటుంబాలకు చెందినవారికి మాత్రమే అప్పుడు అక్కడ సినీ వేషాలు దక్కేవి .ఇంట్లో వాళ్ళు ఇతని సాహసానికి మెచ్చక దాదాపు పాతిక ఏళ్ళు అతని గురించి పట్టించుకోలేదు .ఉత్తర ప్రత్యుత్తరాలే లేవు .ఎన్నో ఇబ్బందులు ఎదుర్కున్నాడు .చిన్న చిన్న కూలి పనులు చేశాడు .అన్నిటినీ మనో ధైర్యం తో తట్టుకొని నిలబడ్డాడు .తన ధ్యేయాన్ని నేరవేర్చుకున్నాడు .తొలితరం బాలీ వుడ్ నటుడుగా తెలంగాణా తెలుగు బిడ్డ విజయపతాకాన్ని ఎగర వేసి సూపర్ స్టార్ అయ్యాడు .

బొంబాయిలో డూప్లికేట్ స్టంట్ మాస్టర్ గా ముందు పని చేశాడు .సెట్ లను అమర్చేవాడు .కెమెరా వాళ్లకు సహాయం చేసేవాడు . కాలం కలిసోచ్చి శారదా ఫిలిం కంపెనీ లో చేరి అదే ఏడాది మూకీ చిత్రం ''స్టార్ కింగ్ యూత్ ''లో 19 వ ఏటనే మొట్టమొదటగా నటించిన అదృష్ట వంతుడు జైరాజ్ .వెంటవెంటనే 11 సైలెంట్ సినిమాలలో నటించాడు. అందులో ''ట్రయాంగిల్ ఆఫ్ లవ్ ',మాతృభూమి ,ఆల్ ఫర్ లవర్ ,మహాసాగర్ మోతి,ఫ్లైట్ ఇంటూ డెత్ ,మై హీరో మొదలైనవి ఉన్నాయి .

తెలుగు నాటకానుభవం, మంచి ఆకర్షణతో ఉన్న పర్సనాలిటి జైరాజ్ కు బాగా తోడ్పడి ,అతనిని ఏ మాత్రం సంకోచించకుండా కత్తి వీరులైన ధీరోదాత్త రాజపుత్ర వీరుల ,రాజుల పాత్రలకు ఎంపిక చేసి నటింప జేశారు .1957 లో ''అమర్ సింగ్ రాధోడ్''1859 లో ''పృథ్వీ చౌహాన్ ''1960 లో ''మహారాణా ప్రతాప్ ''మొదలైన చిత్రాలలో హీరో వేషం వేసి అసలు వారంతా జైరాజ్ లాగానే ఉండేవారా అన్నంతగా నటించి మెప్పించాడు .ఇవన్నీ సూపర్ హిట్ సాధించాయి .19 47 లో ''షాజహాన్ ''పాత్రలో గాంభీర్యం ఒలికించాడు .1959 లో ''టిప్పు సుల్తాన్ '',1962 లో ''హైదరాలి ''సినిమాలలో లీడ్ రోల్స్ పోషించి సెభాష్ జైరాజ్ అని పించుకున్నాడు .ఇంతటి వైవిధ్య పాత్రలలో నటించి తనకు సాటిలేరని పించుకొన్నాడు

1947 నాటి ''సస్సి పున్నా '',1956 ''హాతిం తాయ్ ''1963 ''చంద్రశేఖర ఆజాద్ ''1964 లో '' దుర్గా దాస్ ''చిత్రాలు ఆయన కీర్తి కిరీటం లో కలికితు రాళ్ళు . ఆపాత్రలకోసమే ఆయన పుట్టాడా అన్నంత సహజం గా నటించాడు కాదు జీవించాడు .చారిత్రాత్మక, జానపద ,సాంఘిక హీరో పాత్రలలో తనకు సాటి లేరని పించాడు .

ఆ తరం మేటి నటి'' సురయా '' తో 6 సినిమాలలో19 40 నుండి దశాబ్దం పాటు 1950 వరకు నటించాడు .అందులో 1943 లోని ''హుమారిబాత్ ''1949 ''శింగార్ '',అదే ఏడాది లో ''అమర్ కహాని ''1951నాటి ''రాజపుట్ '' ,1952లో రేషం''చిత్రాలలో సురయా ప్రక్కన హీరో గా

నటించారు .ఆ రోజుల్లో ఆ ఇద్దర్నీ ''వెండితెర వేల్పులు ''గా భావించేవారు .1952 లోనే వచ్చిన ''లాల్ కున్వార్ ''లో సురయా తో సెకండ్ హీరో గా చేశాడు .ఇంతటి నటనానుభవం ఉందికదా అని '' ప్రసిద్ధ ఆంగ్లకవి టెన్నిసన్ రాసిన ఒక కవిత ఆధారం గా నటుడు భారత్ భూషణ్ హీరో గా '' సాగర్ ''సినిమా నిర్మించి చేతులు కాల్చుకున్నాడు .అట్టర్ ఫ్లాప్ అయి మళ్ళీ నిర్మాణం జోలికి పోకుండా బుద్ధిగా ఉన్నాడు . అతని నట జీవితంపై ఈ ఫైల్యూర్ ప్రభావం పడలేదు .హీరో గా దూసుకు పోతూనే ఉన్నాడు ,జైత్రయాత్ర సాగిస్తూనే ఉన్నాడు జయ రాజ్ .

ఢిల్లీ కి చెందిన పంజాబీ అమ్మాయి సావిత్రి ని కుటుంబ పెద్దలు కుదర్చగా పెళ్లి చేసుకొన్నాడు .ఈ సంబంధాన్ని నాటి సాటిలేని మేటినటుడు పృధ్వీ రాజకపూర్ తండ్రి ఇరువైపులవారినీ సంప్రదించి కుదిర్చాడు .పృధ్వీ రాజ్ కపూర్ జైరాజ్ కు మంచి మిత్రుడు .అశోక్ కుమార్ తో సాన్నిహిత్యం బాగా ఉండేది .అంతర్జాతీయ సినీ నటులు రాబర్ట్ మోర్లీ ,జోస్ ఫెర్రెర్ లతో కలిసి పని చేసిన హీరో జైరాజ్ . అతడు అతి సునాయాసంగా చాలా భాషలు మాట్లాడే శక్తి సామర్ధ్యాలున్నవాడు .అందుకే భిన్నభాషల సినిమాలలోనూ రాణించాడు .ఇంగ్లీష్ ,ఉర్దూ లలో అమోఘ పాండిత్యం ఉండేది ఆయనకు ..మేనత్త నైటింగేల్ ఆఫ్ ఇండియా సరోజినీ నాయుడు తో మేనల్లుడు జైరాజ్ చాలా చనువుగా గౌరవంగా ఉండేవాడు ఆమెకూ అతనిపై అభిమానం జాస్తీ గా ఉండేది .జైరాజ్ సినిమా రంగం లోని చెడు పోకడలకు చాలాదూరం గా ఉండేవాడు .భార్యను అమిత ప్రేమతో చూసేవాడు .వాళ్ళది అన్యోన్య, ఆదర్శ దాంపత్యం .ఇద్దరు కొడుకులు నలుగురు కూతుళ్ళు పుట్టారు.

1980 లో జైరాజ్ మొట్ట మొదటిగా ''దాదా సాహెబ్ ఫాల్కే ''అవార్డ్ పొందాడు . అంటే అక్కినేనికంటే ముందే ఫాల్కే అవార్డ్ పొందిన తెలుగు బిడ్డడు జైరాజ్ .దురదృష్ట వశాత్తూ ఈ విషయాన్ని మనవాళ్ళు ఎవరూ అప్పుడు ప్రచారంచేయనే లేదు .తెలుగు వాడికి వచ్చిందని గర్వ పడనూ లేదు .గుజరాతీ ,మరాఠీ ,హిందీ లలో మొత్తం 350 కి పైగా సినిమాలలో నటించాడు .హిందూలాల్ యాజ్ఞిక్ ''ది ప్రిజనర్ ఆఫ్ జెండా ''లో అతనికి మొదటి అవకాశం ఇచ్చాడు .ఇక వెనక్కి తిరిగి చూడాల్సిన అవసరమే లేకపోయింది .ఇందులో మాధురి హీరోయిన్ .ఈ సినిమా సూపర్ డూపర్ హిట్ అవటం తో యాజ్ఞిక్ మరినాలుగు సినిమాలలో అవకాశమిచ్చాడు ..అత్యధిక పారితోషికం తీసుకున్న తొలి హీరో గా రికార్డ్ సృష్టించాడు జై రాజ్ .1930 లో అతని పారితోషికం వంద రూపాయలు .అతని సినిమాలో పైన పేర్కొన్నవికాక సూపర్ హిట్లు సాధించి సూపర్ స్టార్ ను చేసిన సినిమాలలో ''షికారి ,మజ్దూర్ ,స్వామి ,పన్నా ,రాజ్ పుటాని,ముంతాజ్ మహల్ ,లాల్ కిలా ఉన్నాయి .స్వామి సినిమా తో దశ తిరిగి రెమ్యూనరేషన్ విపరీతంగా పెంచారు .ప్రఖ్యాత డ్రీం గర్ల్ దేవికా రాణి సరసన ''హమారీ బాత్ ''లో నటించాడు .ఇది మ్యూజికల్ గా కూడా సూపర్ హిట్ అయింది .మాధురి ,షకీలా ,నటనకే భాష్యం చెప్పిన మీనాకుమారి, శశికళ వంటి టాప్ హీరోయిన్స్ తో కూడా నటించాడు .1950 నుండి 1960 వరకు జైరాజ్ సినీ జీవితం లో స్వర్ణ యుగం .156 చిత్రాలలో హీరోగా , 200 సినిమాలలోవిలన్ , కేరెక్టర్ యాక్టర్ కామెడీ యాక్టర్ గా చేశాడు ..జైరాజ్ 3 సినిమాలకు దర్శకత్వం వహించాడు . .అన్నీ కనకవర్షాలే కురిపించాయి .ప్రతిమా ,సాగర్ . మొహర్ సినిమాలు మూడూ అద్భుత విజయాలు సాధించాయి . సాగర్ ,మొహర్ రెండిటిలో తన శిష్యుడు షమ్మీ కపూర్ కు హీరో గా అవకాశం ఇచ్చాడు జైరాజ్ .సోదరులు రాజ్ కపూర్ ,షమ్మీకపూర్ లు జైరాజ్ ను ''పాపాజీ ''అని గౌరవంగా సంబోధించేవారు .

జైరాజ్ సుదీర్ఘ సినీ రంగ సేవకు 1980 లో ప్రతిష్టాత్మకమైన ''దాదా సాహెబ్ ఫాల్కే ''పురస్కారం అందుకున్నాడు ..ఫాల్కే అవార్డ్ అందుకున్న మొట్టమొదటి తెలుగు నట దర్శక నిర్మాత జైరాజ్ గుజరాత్ మహారాష్ట్ర ప్రభుత్వాలు జైరాజ్ ను ఘనంగా సత్కరించాయి . దిలీప్ కుమార్ రెండవ సినిమా''ప్రతిభ '' కు డైరెక్టర్ జయరాజ్ అంటే మనకు ఆశ్చర్యమేస్తుంది .మధుర సంగీత సృష్టికర్త నౌషాద్ ను వెండి తెరకు పరిచయం చేసింది జైరాజే .1913 లో దాదాసాహెబ్ ఫాల్కే మొదటి సినిమా తీసి రికార్డ్ సృష్టించాడు .జైరాజ్ బాంబే సినీ రంగ ప్రవేశం 1929 లో చేసి ఆయన పేరిట ఉన్న అవార్డ్ ను 1980 లో పొందిన ఘనుడు జైరాజ్ .మన అక్కినేని రామారావు

లు సినీ అరంగేట్రం చేయకముందే బాలీవుడ్ లో చరిత్ర సృష్టించిన వాడు జైరాజ్ .ఇంత గొప్పతెలుగు నటుడిని మనవాళ్ళు మరచి పోయి అతని ఆనవాళ్ళు లేకుండా చేయటాని ప్రయత్నించినట్లు కనిపిస్తోందని సినీ విమర్శకులు అంటారు .తెలుగు సినీ చరిత్ర పుస్తకం లో అగ్రస్థానాన ఉండాల్సిన వాడిని ఇంతగా విస్మరించిన జాతి మనది .ఆయన శిలా విగ్రహం, ఆయన పేరిట పారితోషికం కూడా ఇవ్వని గొప్పమనసు మనది . సినీకళాకారుల సంక్షేమం కోసం, మాజీ సైనికుల సంక్షేమం కోసం ఎంతో కృషి చేసిన మానవతా మూర్తి జైరాజ్ .జాతీయ విపత్తులలో సర్వం కోల్పోయినవారి సహాయార్థం సంగీత కచేరీలు నిర్వహించి అందజేసేవాడు

.జైరాజ్ చని పోవటానికి ఏడాది ముందే భార్య సావిత్రి కేన్సర్ తో చనిపోయింది.. ఆమె మరణం అతని ఆరోగ్యం పై బాగా ప్రభావం చూపింది .తట్టుకోలేక పోయాడు .ఆతర్వాత అతని మరణం దాకా తండ్రి బాగోగులు కూతురు గీత చూసుకొనేది .భార్యపై మమకారం ,బెంగ లతో జైరాజ్ 11-8-2000 న 91 వ ఏట మరణించాడు .అతని మనవడు అంటే ఈకూతురి కొడుకు ''రాజన్ షాహి'' టి.వి. ప్రొడ్యూసర్, డైరెక్టర్ గా మంచి పేరు పొందాడు .ఇతనొక్కడే జై రాజ్ కుటుంబానికి మిగిలిన ఏకైక వారసుడు .మిగిలిన వారంతా చనిపోయారు .20 18 లో తెలంగాణా ప్రభుత్వం ''లైఫ్ జర్నీ ఆఫ్ జైరాజ్ ''అనే డాక్యుమెంటరి ఫిలిం నిర్మించి ఈతరానికి పరిచయం చేసి,అతని శత జయంతిని ఘనంగా నిర్వహించి ఋణం తీర్చుకొన్నది .

కొసమెరుపు –హీరో,విలన్ ,కేరక్టర్ ఆర్టిస్ట్ గా వందలాది చిత్రాలలో నటించి నిర్మాత దర్శకుడిగా ప్రాభవం పొందిన జైరాజ్ యెంత సంపాదించాడో, .డబ్బుతో ఎన్నో బంగళాలు ఇళ్ళూ, స్థలాలుకొన్నాడో , బ్యాంకుల్లో యెంత డబ్బు మూలుగుతోందో ఆయనకే తెలియదు .అంతటి సంపన్నుడు .ఆ తరం లో కుబేరుడే .''మనీ మేనేజ్'' మెంట్ పై అసలు దృష్టి పెట్టలేదు సంపాదించింది పధ్ధతి ప్రకారం కొడుకులకు, వారసులకు ఇవ్వ లేకపోయాడు .దీనితో కొడుకు లిద్దరిదీ ఇష్టా రాజ్యమై పోయింది .అందినంత బొక్కేశారు.వ్యసనాలకు బానిసలై ఉన్నదిఅంతా ఊడ్చేశారు .చివరికి మిగిలిన ఒకే ఒక్క ఇల్లు ను కూడా కొడుకు కోడలు ఆక్రమించి ఆయన్ను ఒక చీకటి గదికే పరిమితం చేసి,మానవత్వం మరచి ప్రవర్తించారు .అతనికి కట్టుకోవటానికి సరైన బట్టలే ఉండేవి కావట .తిండీ తిప్పల సంగతి ,ఆరోగ్యం విషయం అస్సలు పట్టించు కోకుండా గాలికి వదిలేశారు ఒకప్పటి ఆసూపర్ స్టార్ జైరాజ్ ను.తప్పని సరి పరిస్థితులలో గత్యంతరం లేక కూతురు గీత కు ఫోన్ చేస్తే ఆమె వచ్చి ,ఇక్కడి పరిస్తి స్థితులకు బిక్క చచ్చి తండ్రి దీనావస్థ కు పరిష్కారం గా అన్నావదినలను ఇంటినుంచి గెంటేసి ఇంటిని స్వాదీనంచేసుకొని ,విషయాలను చక్క దిద్ది తండ్రి బాగోగులు చూస్తూ ఊరట కల్గించి ,తండ్రి తరఫున వాళ్ళపై కోర్ట్ లో కేసు వేసింది.ఒక రోజు కోర్టు లో జైరాజ్ జడ్జి గారితో ''నన్ను నా ఇంట్లో ప్రశాంతంగా మరణించే అవకాశం కల్పించండి ప్లీజ్ ''అని దీనంగా వేడుకొన్నాడు .కోర్టు అన్నికోణాల్లో పరిశీలించి జైరాజ్ కు న్యాయం కలిగించి ,ఆ ఇల్లు ఆయన కే చెందుతుందని తీర్పు ఇచ్చింది .ఎంతటి హీరోకు ఎంతటి పరిస్థితి ?దైవ లీలలు చిత్రాలే కానీ మనం కూడా మన విషయాలలో జాగ్రత్తగా ఉండక పొతే ఇలాంటి పరిస్థితులే వస్తాయిఅని అందరూ గుర్తించాలి .అతని జీవితం అందరికీ అన్ని విధాలా గుణ పాఠం .

తెలుగు సినిమా ఓనమాలు నేర్చుకోక ముందే తెలంగాణ నుంచి మున్నూరుకాపు బిడ్డ బాలీవుడ్ లో మొనగాడిగా నిలిచాడు. టాకీలు రాకముందే మూకీ సినిమాల్లో నటించి దేశానికి తెలంగాణ వ్యక్తిత్వాన్ని చాటి చెప్పాడు. బాలీవుడ్లో 'జయ'కేతనాన్ని ఎగురవేసిన తొలితరం సూపర్ స్టార్ కరీంనగర్ బిడ్డ అయిన పైడి జయరాజ్. దక్షిణ భారతదేశంలో మొదటగా భారతీయ చలనచిత్ర రంగంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును అందుకున్న దక్షణ భారత దేశం లోనే మొదటి హిందీ, మరాఠి ,గుజరాతి నటుడు పైడి జయరాజ్ కరీంనగర్ లో 1909 సెప్టెంబర్ 28న పుట్టి నిజాం కాలేజీలో చదువుకుని.. బాలీవుడ్ లో గొప్ప నటుడుగా

ఎదిగిన పైడి జయరాజ్, టాకీలు ఇంకా ప్రారంభం కాని ఆ కాలంలోనే ఆయనకు సినిమాలపై మక్కువ ఏర్పడి, 1929లో బాంబే చేరుకున్నారు. బాలీవుడ్‌లో దాదాపు 500కు పైగా సినిమాలలో నటించి ప్రతిష్టాత్మకమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు పొందిన పైడి జయరాజ్ భవిష్యత్ తరాలకు ఆదర్శంగా నిలిచారు.తెలంగాణలోని మున్నూరు కాపు ప్రముఖులు చిత్రకారులు కాపురాజయ్య ఏలె లక్ష్మణ్, తెలంగాణలోని సినీ రంగ ప్రముఖులు పైడి జయరాజ్ సంగీత దర్శకుడు చక్రి , సినీ రచయిత చంద్రబోస్ మొదలైన వారు మున్నూరుకాపులు కావటం వల్ల తెలుగు సినిమా పునాదిలోనే వారి పేరు లేకుండా చేశారు.పెన్ను పేపర్ ఎవరి చేతిలో ఉంటె వారే చరిత్ర రాసుకున్నారు. వీరంతా కోస్తా గడ్డ పై పుట్టి ఉంటె ఇప్పటికి ఆకాశానికి ఎత్తేవారు. పైడి జయరాజ్ 70 ఏండ్ల పాటు సినిమా రంగంలో నటుడిగా, నిర్మాతగా, దర్శకుడిగా రాణించిన తెలుగు సినీ పరిశ్రమ విస్మరించడం బాధాకరము.సంపన్న కుటుంబాలే సినిమాలు తీయాలి. ఉన్నత కులం,తమ ప్రాంతం వాడైతేనే ఈ సినీ పరిశ్రమ ఆదరిస్తుంది. తెలంగాణ వచ్చి ఇన్ని రోజులు అయినా కూడా ఇంకా తెలుగు సినిమాలో తెలంగాణ వారిని చిన్న చూపు చూస్తున్నారు.

## మొట్టమొదటి తెలంగాణ ఉద్యమ నిర్మాత

పైడి జయరాజ్ బాలీవుడ్ నటుడుగా వెలుగొందే సమయం లో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ కి అత్యంత సన్నిహితుడు 1969 తెలంగాణా ఉద్యమానికి మద్దతుగా మర్రి చెన్నారెడ్డి, సిద్ధిపేట నాయకులూ మదన్ మోహన్ లను ప్రోత్సాహించారు. ఆ సమయంలో హైదరాబాద్ కు వచ్చి ఈ ఇద్దరి నాయకులకు చెరో కారు కొనిచ్చి ఉద్యమాన్ని ప్రోత్సహించారు. పైడి జయరాజ్ ఫ్యామిలీకి శ్రీనగర్ కాలినిలో 65 ఎకరాల భూమి ఉండేది.సత్యసాయి ట్రస్టు కు కొంత భూమి దానము చేశారు.ఇతనికి వచ్చిన భూమి అమ్మి లక్ష రూపాయలు ఉద్యమానికి ఆర్థిక సహాయం చేశారు. మర్రి చెన్నారెడ్డి ముఖ్యమంత్రి కావడానికి జయరాజ్ చొరవ తీసుకోవడం వల్ల ఇందిరాగాంధీ ఇతన్ని నియమించింది. పుంజాల శివశంకర్ చురుకు ధనాన్ని గమనించి ఇందిరాగాంధీ కి పరిచయం చేయడమే కాకుండా మంత్రి పదవి రావడానికి కృషి చేశాడు. భవనం వెంకట్రామ్ ముఖ్యమంత్రి గా ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడుకి మంత్రి పదవి ఇప్పించాడు. అతనికి కృతజ్ఞతగా పైడి జయరాజ్ చనిపోయినప్పుడు బాంబే లో జరిగిన అంత్యక్రియలకు హాజరైనారు. తొలి తెలంగాణా ఉద్యమంలో పైడి జయరాజ్ చరిత్ర ఎక్కడా కనిపించదు.

## భవిష్యత్ తరాలకు పైడి జైరాజ్ ఆదర్శం

పైడి జయరాజ్ బొంబాయిలో అడుగుపెట్టే సమయానికే చాలా కాంపిటీషన్ ఉంది... సంపన్నకుటుంబాలకు మాత్రమే సినిమా అవకాశం దక్కేది..ఆరడుగుల ఎత్తు, ఆకట్టుకునే శరీర సౌష్టవం, ఉత్తర భారతీయులను తలదన్నే రూపంతో జయరాజ్ పది మందిలో ప్రత్యేకంగా కనిపించేవాడు..చిన్ననాటి ఫ్రెండ్ సహాయంతో మహావీర్ ఫిలిం కంపెనీ జగమతి జవానీ అనే మూకీ సినిమాలో జయరాజ్ నటించాడు. అప్పటికి జయరాజ్ వయసు 19 ఏళ్లే.ఆ సినిమాలో హీరో ఫ్రెండ్ గా నటించి మంచి పేరు తెచ్చుకున్నాడు.తెలంగాణాలో పుట్టడం, హైదరాబాద్ లో చదువుకోవడం కారణంగా ఉర్దూ, హిందీ, ఇంగ్లీష్ అనర్గళంగా మాట్లాడటం జయరాజ్ కు కలిసొచ్చింది.దక్షిణభారతదేశం నుంచి హిందీ సినిమాల్లో కనిపించిన మొదటి వ్యక్తి తెలంగాణ

బిడ్డ పైడి జయరాజ్. తెలంగాణ చరిత్రను, అస్థిత్వాన్ని, ఇక్కడి మట్టి మనుషుల పోరాటాన్ని వాళ్లు సాధించిన ఘనవిజయాలను భావితరాలకు అందకుండా కుహనా చరిత్రకారులు చాలా కష్టపడ్డారు. అందుకే తెలంగాణా ఆణిముత్యం జయరాజ్ చరిత్ర పుస్తకంలో లేకుండా పోయారు.భారతీయ సినిమాకు ఆభరణంగా నిలిచిన మన తెలంగాణ ముద్దుబిడ్డ పైడి జయరాజ్. సమైక్య పాలనలో గుర్తింపుకు నోచుకోని ఈ మహాకళాకారుని పేరిట 'పైడి జయరాజ్ జాతీయ చలనచిత్ర బహుమతి'ని కొత్తగా ప్రవేశపెట్టింది తెలంగాణ ప్రభుత్వం. అఖిలభారత స్థాయి ప్రాతిపదికగా, భారతీయ చలనచిత్రరంగం ఉన్నతికీ, అభివృద్ధికీ అసమాన సేవలు అందించిన చలనచిత్ర ప్రముఖునికి ఈ అవార్డును ప్రదానం చేస్తారు. ఈ అవార్డు కింద 5 లక్షల రూపాయల నగదు, బంగారు సింహ, సన్మానపత్రం అందజేస్తారు. హైదరాబాద్ లోని రవీంద్రభారతి, మొదటి అంతస్తు కు పైడి జయరాజ్ సమావేశమందిరంగా నామకరణం చేశారు మరో తెలంగాణ ప్రముఖ నటులు కాంతారావు పౌరాణిక, జానపద, సాంఘిక చిత్రాల అజరామర కథా నాయకుడు. "కాంతారావు" పేరిట 'కాంతారావు చలనచిత్ర బహుమతి' ఏర్పాటు చేయడం జరిగింది. ప్రతియేటా తెలుగు చలనచిత్రరంగం ఉన్నతికి, అభివృద్ధికీ అసమాన కృషి చేసిన తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర రంగానికి చెందిన ప్రముఖునికి ఈ అవార్డును ప్రదానం చేస్తారు.

## షాంఘై ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ లో 'ఇన్విన్సిబుల్ హీరో'

దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు.. భారతీయ చిత్రసీమలో అస్కార్‌తో పోల్చదగినది. ఈ అవార్డు సొంతం చేసుకోవడం ప్రతి నటుడికి జీవితాశయం. తెలంగాణలో పుట్టి బాలీవుడ్ హీరోగా రాణించారు పైడి జయరాజ్. తెలుగు వ్యక్తిగా.. మొట్టమొదట 1980లోనే దాదాసాహెబ్ పాల్కే అవార్డును జయరాజ్ అందుకున్నారు. కానీ ఏ తెలుగు పత్రికలు,టాలీవుడ్ పట్టించుకోలేదు. అదే పది ఏండ్ల తర్వాత అక్కినేని నాగేశ్వర్ రావుకు వస్తే పత్రికలు, టాలీవుడ్ వారం రోజులు పండుగ చేసుకున్నాయి. సినీ పరిశ్రమ కులానికి ఎంత ప్రాధాన్యత ఇస్తుందో ఈ సంఘటన ద్వారా తెలుస్తుంది. పైడి జయరాజ్ 'ఇన్విన్సి బుల్ హీరో' అనే డాక్యుమెంటరీని తెరకెక్కించారు. ఈ సినిమా కలకత్తా ఇంటర్నేషనల్ ఫిల్మ్‌ఫెస్టివల్లో ఉత్తమ దర్శకుడి విభాగంలో అవార్డు గెలుచుకుంది. దీంతో పాటు చైనాలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే షాంఘై ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ కు ఎంపికైంది.ఇప్పటికే మూడు ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్స్‌లో ప్రదర్శించిన, నోయిడా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్లో స్పెషల్ జ్యూరీ అవార్డు గెలుచుకుంది. తెలంగాణకు చెందిన పైడి జై రాజ్ పై రూపొందించిన డాక్యుమెంటరీ ఇంటర్నే షనల్ ఫెస్టివల్ కు ఎంపికయింది.

## నటనా జీవితం

తెలంగాణలో మొదటి తరం నటుడు పైడి జయరాజ్ ఆ రోజుల్లోనే ఆయన ముంబైకి వెళ్లి అక్కడ హీరోగా ఓ గుర్తింపు తెచ్చుకున్నారు. తెలుగు సినిమా చరిత్రలో ఆయన పేరు వినిపించడం లేదు. కానీ వారు తెలంగాణ వాళ్ళను పట్టించుకోరు. వాళ్ళకు వాళ్ళ వర్గంవాళ్ళకు లేదా వాళ్ళ ప్రాంతంవారిపట్ల మాత్రమే ప్రేమ వుంటుంది. తెలంగాణ వచ్చి ఇన్ని రోజులు అయినా కూడా ఇంకా తెలుగు సినిమాలో తెలంగాణ వారిని చిన్నచూపు చూస్తున్నారన్నారు. నిజాం కాలంలోనే తెలంగాణలో మనుషులు ఎలా బతకాలో అని ఆలోచిస్తున్న రోజుల్లోనే ముంబై వెళ్లి అక్కడ హీరోగా నిలబడ్డాడు ఓ తెలంగాణ వ్యక్తి. ఆయన చరిత్రను ఇక్కడ తెలుగు పరిశ్రమవారు పట్టించుకోవడంలేదు. ఆయన చరిత్ర భావితరాలకు తెలియాలి. తెలంగాణ ఫిలింసిటీకి జయరాజ్ పేరుపెట్టాలి ఫిలింనగర్‌లో ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి. దానికోసం అందరం ప్రయత్నం చేద్దామని అన్నారు. ఆయన గురించి అందరికీ తెలియాల్సిన అవసరం ఎంతైనా వుంది

తన అద్భుత నటనతో చారిత్రక పురుషు లకు ప్రాణ ప్రతిష్ఠ చేసిన ఆయన నటనాకౌశలం ఇప్పుడు చరిత్రగానే మిగిలింది. ఇప్పటి మెగా, సూపర్‌స్టార్ల భజనతోనే స్మరిస్తూ మీడియా కూడా అలాంటి దిగ్గజాలను విస్మరిస్తోంది. ఇటీవల కాలంలో అది బాలీవుడ్ కావొచ్చు.. టాలీవుడ్ కావొచ్చు.. కోలీవుడ్, శాండల్‌వుడ్.. ఇలా చెప్పుకుంటూ పోతే ఈ భాష చిత్రసీమలోనైనా వారసుల భజన ఎక్కువైంది .ఇక తెలంగాణ నటుల విషయానికి వస్తే మరింత దుర్మార్గంగా వ్యవహరిస్తోంది. శాటిలైట్ చానెళ్ల విస్తృతిలో దీనికి అంతే లేకుండా పోతుంది. ప్రతిష్ఠాత్మక దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు సొంతం చేసుకున్న తీరును మీ ముందుంచుతున్నాం. ఇటీవల చెన్నైలో జరిగిన భారతీయ చలన చిత్ర పరిశ్రమ శతాబ్ది ఉత్సవాల్లోనూ మన నటదిగ్గజం పేరు వినిపించకపోవడం ఆశ్చర్యానికి గురిచేసింది. అవమానంగానూ అనిపిస్తోంది. మన నటదిగ్గజం ఘన కీర్తిని మనవాళ్లకు పరిచయం చేద్దామనే ఈ ప్రయత్నం...

స్వతహాగా అందగాడైన జైరాజ్‌కు సినిమా పరిశ్రమలో ఎవరితో పరిచయం లేకపోయినా స్వయం కృషితో ఎదిగాడు. 156 చిత్రాలలో హీరోగా నటించాడు. 300లకు పైగా మూకీ, టాకీ సినిమాలలో నటించాడు. జైరాజ్ నటించిన మొదటి మూకీ చిత్రం 'స్పార్క్లింగ్ యూత్' 1930లో విడుదలైంది. అదే ఏడాది 'ట్రయంగ్ ఆఫ్ లవ్' అనే మరో మూకీ సినిమాలో నటించాడు. జైరాజ్ మొత్తం 11 మూకీ చిత్రాల్లో నటించారు. 1931లో భారత్‌లో టాకీ చిత్రాల నిర్మాణం ప్రారంభం కాగా అదే ఏడాది 'షికారి' అనే ఉర్దూ చిత్రంలో నటించారు. తర్వాతి కాలంలో అప్పటి బాలీవుడ్ ప్రముఖులు శాంతారాం, పృథ్వీరాజ్‌కపూర్ తదితర పెద్ద హీరోలతో కలిసి నటించి పెద్ద హీరోగా పేరు తెచ్చుకున్నారు. బాలీవుడ్ ఆల్‌టైం గ్రేట్ హీరోయిన్లు నిరుపారాయ్, శశికళ, దేవికారాణి, మీనాకుమారి లాంటి ఎందరో హీరోయిన్లు జైరాజ్ పక్కన నాయికలుగా నటించారరు. హీరోగా జైరాజ్ అనేక విలక్షణ పత్రలను పోషించి తనదైన ముద్ర వేశారు. ఉర్దూ అధికార భాషగా గల కరీంనగర్‌లో జన్మించిన జైరాజ్ మాతృభాష తెలుగు. అప్పట్లో తెలుగు చిత్ర పరిశ్రమ మద్రాస్‌లోనే ఉండేది. 20 ఏళ్ల చిరుప్రాయంలోనే బాలీవుడ్‌లో కథనాయకుడిగా కెరీర్ ప్రారంభించిన జైరాజ్ ఉర్దూ, మరాఠీ, గుజరాతీ భాష చిత్రాల్లో కథానాయకుడిగా నటించి మంచి పేరుతెచ్చుకున్నారు. జైరాజ్ నటించిన సినిమాల్లో కొన్ని : జగ్మతీ జవాని (1930), షికారీ (1932), మాయాజల్, పతిత్ పావన్, ఔరత్ కా దిల్(1933), మజ్దూర్ (1934), షేర్ దిల్ ఔరత్, జీవన్ నాటక్ (1935), తూఫానీ ఖజానా (1937), మధుర్ మిలన్ (1938), జుగారీ, లితాఫేస్ (1939), చంబే ది కాలీ(1940), ప్రభాత్, మాలా, స్వామి (1941), నయీ దునియా (1942), నయీ కహానీ, హమారీ బాత్, ప్రేమ్ సంగీత్ (1943), పన్నా (1944), షాజహాన్, రాజ్‌పుతానీ (1946), సాజన్ కా ఘర్, అంజుమన్, ఆజాదీ కి రాపర్(1948), దరోగజీ, రుమాల్, సింగార్, అమర్ కహానీ (1949), రాజ్‌పూత్, సాగర్ (1951), లాల్ కున్వర్ (1952), బాదాన్ (1954), తీరందాజ్, ఇన్సానియాత్ (1955), పరివార్, హతిమ్ తాయి(1956), ముంతాజ్ మహల్, జర్నీ బియాండ్ త్రీ సీస్ (1957), రిటర్న్ ఆఫ్ మిస్టర్ సూపర్‌మ్యాన్, లాల్ ఖిలా (1960), రజియా సుల్తానా, ఆస్ కా పంచీ, జయ్ చితోడ్ (1961), నైన్ అవర్స్ టు రామా (1963), ఖుఫియా మహల్ (1964), బాగీ హసీనా (1965), మాయా (1966), నీల్ కమల్ (1968), గునా ఔర్ ఖానూన్, జీవన్ మృత్యు (1970), నాదాన్, చోటీ బాను (1971), సాజిదా (1972), గెహ్రీ చాల్, సూరజ్ ఔర్ చంద, చెలియా, నాగ్ మేరే శాంతి (1973), చోర్ చోర్, ఫస్లా(1974), ఖాలా సోనా, షోలే, తూఫాన్ (1975), హీరా పెరీ, నాగ్ చంపా (1976), చిల్లా బాను, కచ్చా చోర్ (1977), డాన్, ఆఖ్రీ దాను, ఖూన్ ఖా బాద్‌లా ఖూన్ (1978), అహింసా, నాగీన్ ఔర్ సుహగాన్ (1979), జ్యోతి బనే జ్వాలా, జజ్బాత్ (1980), ఫిఫ్టీ ఫిఫ్టీ, ఖూన్ ఔర్ పానీ, క్రాంతి (1981), అర్ధ్ సత్య, మాసూమ్, కరాటే, పుకార్ (1983), బిందియా చమ్కేగి, ఉంచీ ఉరాన్ (1984), జిందా లాష్ (1986), ఖూన్ బరీ మాంగ్ (1988), లంబూ దాబా(1992), బేటాజ్ బాద్‌షా (1994), గాడ్ అండ్ గన్ (1995). ప్రతిమ (1945), సాగర్ (1951), మోహన్ (1959) చిత్రాలకు జైరాజ్ దర్శకత్వం వహించారు. ఎందరో దిగ్గజాలు జైరాజ్ కలిసి అడుగులేశారు. చిత్రసీమలో కలకాలం గుర్తిండుపోయే పాత్రలు ధరించిన జైరాజ్ మన తెలంగాణ బిడ్డ.. కరీంనగర్ వాడు కావడం అందరికీ గర్వకారణం

కానీ ఆయన ఒక్క తెలుగు సినిమాలోనూ నటించలేదు. వైవిధ్యభరితమైన పాత్రలతో నటుడిగా చిరస్థాయిగా నిలిచిపోయిన జైరాజ్ ను చలన చిత్రరంగం కావాలనే విస్మరిస్తోంది అనేది నిజం. టిప్పూ సుల్తాన్, పృథ్వీరాజ్ చౌహాన్, రాణాప్రతాప్, అల్లావుద్దీన్, చంద్రశేఖర్ ఆజాద్, షాజహాన్, తదితర చారిత్రక, జాతీయ నాయకుల పాత్రల్లో ఒదిగిపోయారయన. సినిమాల్లో ఎన్నిరకాల పాత్రలు ధరించినా జాతీయ నాయకుల పాత్రలు దేశానికి గుర్తుండేవి, ప్రేరణ కలిగించేవి అని ఆయన చెప్పేవారు. జైరాజ్ నటుడిగానే కాదు దర్శకుడిగా, నిర్మాతగా చిత్రసీమకు ఎనలేని సేవలందించారు. మెహర్, రాజ్ ఘర్, మాల, ప్రతిమ చిత్రాలకు దర్శకత్వం వహించారు. పీజే ఫిల్మ్స్ యూనిట్ పతాకంపై 'సాగర్' చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రంలో సుప్రసిద్ధ కథానాయిక నర్గీస్ హీరోయిన్. భారతీయ చిత్రసీమకు జైరాజ్ చేసిన సేవలను గుర్తించిన కేంద్ర ప్రభుత్వం జైరాజ్ పంజాబీ యువతి సావిత్రిని జీవిత భాగస్వామిగా స్వీకరించారు. ఆయనకు ఇద్దరు కుమారులు, ముగ్గురు కుమార్తెలు. 1930లో తెరంగేట్రం చేసిన జైరాజ్ 1995లో ముఖానికి మేకప్ వేసుకోవడం మానేశారు. ఇష్టమైన సినిమాలకు దూరమయ్యాననే దిగులుతోనే 2000 ఆగస్టు 11 ముంబయిలో కన్నుమూశారు. ఇంత ఘన విజయం సాధించిన పైడి జయరాజ్ తెలంగాణ ఆణిముత్యం చరిత్ర పుస్తకాలలో లేకపోవడం మున్నూరుకాపులు ఆలోచించాలి.

పరోపకారి మనోహర్ పంతులు

భాంచంద్ దొర నీ కాళ్ళు మొక్కుతా అనే బడుగు జీవుల ఉద్ధరణకై బంధుకను చేపట్టిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, తెలంగాణ మట్టి పరిమళాలను ఒంటినిండా నింపుకొని మట్టి మనుషుల జీవితాలలో వెలుగులు నింపిన క్రాంతికారుడు. పరోపకారం ఆయన నడుస్తున్న బాట! ఈ జీవన ప్రయాణానికి సెంచరీ బోని కొట్టింది హాయ్ నీ ప్రముఖ స్వాతంత్ర సమరయోధుడు జనం మనిషి వేమవరపు మనోహర్ పంతులు.

జనవరి 1,1921 లో వెంకటరత్నం సత్యమ్మ పుణ్య దంపతులకు నల్గొండ జిల్లా రామన్నపేట మండలంలోని జనం పల్లి గ్రామంలో జన్మించారు. రామన్నపేట గ్రామంలో ఏ పేదవాడు చనిపోయిన దహన ఖర్చులు ఇచ్చేవాడు. పేరెంటి అమ్మాయిల పెళ్లి ఖర్చులకు 5000 అవసర నిమిత్తం మరి ఎక్కువగా ఇచ్చేవాడు. విద్యాదానం మహాదానం అని నమ్మి తన గ్రామంలో ప్రాథమిక పాఠశాలను ఉన్నత పాఠశాలగా అప్ గ్రేడ్ చేయించాడు. గురుకుల పాఠశాలకు తన సొంత భూమి 10ఎకరాలు భూమితో పాటు 11 లక్షల 50 వేల రూపాయల విరాళంగా ఇచ్చి తన జీవితాన్ని స్వార్ధకత చేసుకున్నారు. సాయిధ పోరాట యోధుడు, వామపక్షాలను ఆకలింపు చేసుకున్న గాంధీయవాది మనోహర్ పంతులు. జనంపల్లి గ్రామంలో ఆయన చేస్తున్న ప్రజా సేవలు భవిష్యత్ తరాలకు మైలురాళ్లు. అన్ని కులాలకు అతీతుడైన గుండె నిండా గాంధీ వాదం, మనసు నిండా ఆత్మీయ దయాగుణశీలి. నల్లగొండ జిల్లాలోని మున్నూరు కాపుల ఐక్యత కోసం సంక్షేమం కోసం దాతృత్వ గుణాన్ని చాటుకుంటూ వస్తున్నారు.

**మున్నూరుకాపు మహాసభ -బొజ్జం నర్సిములు**

మహారాష్ట్రలో సత్య శోధక్ సమాజంలో పని చేస్తూ సాంఘీక సంస్కరణోద్యమంలో ముఖ్య భాగస్వామ్యులైన మున్నూరు కాపుల పని విధానం మరియు ఆ మహాత్మ జ్యోతి బాపూలే ప్రభావం తెలంగాణా (నిజాం హైదరాబాద్ లోని ) మున్నూరు కాపులపై పడింది. తుంగా బాలకిష్టయ్య ,పోస్ట్

ఆఫీసు వెంకటస్వామి , టీ.ఆగయ్య మరియు బొజ్జమ్ నర్సింహులు వీధి వీధి తిరిగి మున్నూరుకాపు పురోభివృద్ధికై కారణములు అన్వేషించి ,కులానికి సరియైన పేరు కోసం అభిప్రాయములు సేకరించింర్రు. అందరి ఏకీభావముతో 11-08-1931 నా ఫీల్ఖానాలో సురవరం ప్రతాపరెడ్డి ( గెస్ట్ ) గారి అధ్యక్షతన ఒక బ్రహ్మాండమైన సభ జరిగింది. బొంబాయిలోని మన మున్నూరుకాపు వారు వారితో సంబంధ బాంధవ్యముల నెలకొల్పుకును ఉద్దేశ్యముతో , ఈ సభలలో పాల్గొని ,తమ అమూల్య అభిప్రాయములు వెలిబుచ్చింర్రు. దీనికి ముందు పరిస్థితి " మున్నూరుకాపులు తాగుడుకు విపరీతంగా అలవాటుపడిపోయింర్రు.బాల్యవివాహాల వల్ల జాతి మొత్తం చైతన్యరాహిత్యమై నిర్వీర్యమైపోయింది.విద్యా ఆమడ దూరం పారిపోయింది.పండుగలకు పబ్బాలకు అర్థములేని ఖర్చులు విపరీతంగా పెరిగిపోయినవి. " ఈ పరిస్థితిని గుర్తించి కొందరు నవయువకులు కులం పేరిట సంఘటితమైతే తప్ప ,ఒక సంఘమేర్పర్చుకొని కొన్ని నియమాలకనుగుణంగా పోతే తప్ప జాతిని కాపాడుకోలేమని తమ వృత్తి ఐన తోట బలిజ వృత్తి పేరుతో "తోటబలిజ సంఘం " ని నెలకొల్పుకున్నరు.ఈ తోట బలిజ ( పూల్ - మాలీ ) పేరు వెనుకాల తమ కుల వృత్తితో పాటు సత్య శోధక్ సమాజ్ ప్రభావం ఉండి ఉంటది. గాదె బుధ్ధన్న ,పెద్ది లక్ష్మయ్య, అమిదాల వెంకన్న గార్లు ఈ సంఘం పేరుతో సాంఘీక సంస్కరణలను అమలు చేసి విశేషంగా కృషి చేసింర్రు. వీరి మరణానంతరం సంఘ బాధ్యత పద్మం ముకుందయ్య గారు తమ భుజ స్కంధాల మీదేసుకొని చక్కగా నిర్వహించింర్రు. బాల్య వివాహాలని తొలగించాలని ఈ సంఘం బాలికల వివాహ వయసుని హెచ్చించింది. వివాహాలలో దుబారా ఖర్చుని తొలగించడానికి వివాహక్రతువునంతా ఒకే రోజులో జరిపించాలని ప్రకటించింది. కులములోని శైవ (విభూధీదారులు ), వైష్ణవ (తిరుమనధారులు ) పద్ధతుల పాటించే వారి మద్య వివాహ సంబంధాలని ఏర్పాటు చేసింది. అంతే కాక పండుగలు పబ్బాలప్పుడు అథితులకు మధ్యమాంసాలని ఇచ్చే సంధర్బములో వాటిని ముట్టుకోబోమని సంఘ సభ్యులు వెయ్యి మంది అలా రాసి ఇచ్చింర్రు. హైదరాబాద్ ,సికింద్రాబాద్ లలో నివశిస్తున్న మున్నూరుకాపు యువకులు అనేక మంది ఈ సంఘములో పని చేసి తమ కులం యొక్క అభివృద్ధికి విశేషంగా కృషి చేసింర్రు. గిరి పెంటయ్య , గిరి విశ్వనాధం , పూజారి శ్రీనివాసారావు. బర్మ నారాయణస్వామి, రామగిరి వరధారాజులు , పుప్పాల పాపయ్య, కామిశెట్టి నర్సింహులు, మిట్ట లక్ష్మినర్సయ్య...., తమ కులాన్ని సంస్కరించడములో విశేషంగా పాటుపడ్డరు. వీరిలో చాలా మంది శాఖాహారులు.వీరు మూసి నది దగ్గరలోని జియారుగూడెములోని కంసాలుల ఆధీనములోనున్న ధూపదీప నైవేధ్యములకు నోచుకోకుండా ఉన్న దేవాలయ నిర్వహణ భారాన్ని తమ భుజాల మీదేసుకున్నరు. తమ కులం వారి వద్దనుండి చందాలు విరాళాలు సేకరించి నిత్య పూజా పురస్కారాలని అమలుపరిచారు. ఈ విషయములో శ్రీపతి రంగయ్య ,గుమ్మళ్ళ నారాయణస్వామి ,కీసరి సత్తయ్య ,సింగంశెట్టి వెంకటస్వామి గార్లు ఎంతగానో కృషి చేసింర్రు. విశాలమైన ఈ దేవాలయ ఆవరణలో వేల మందితో సమావేశాలు జరిగేవి. కుల విద్యార్థుల కోసం ఒక పాఠశాలని ప్రారంభించే ప్రయత్నం జరిగింది. ఐతే ఆ ప్రయత్నం విజయవంతం కాలేదు. మొత్తానికి ఈ దేవాలయం మున్నూరుకాపుల ఉద్యమ కేంద్రమయింది. ఐతే సంఘ కార్యకర్తలు వ్యవసాయ మద్య తరగతి కుటుంబీకులు ఆర్థికంగా లేకపోవడం, విద్యాభ్యాసం అంతా మాత్రమే ఉండడం వల్ల కార్యకర్తలు పెరగలేదు. అందువల్ల విద్యవ్యాప్తి కోసం స్కాలర్షిప్స్ ఇవ్వాల్సి వచ్చింది.ప్రతి జిల్లా తాలుకాలలో తోటబలిజ సంఘాల్ని ఏర్పాటు చేయాల్సి వచ్చింది. పొన్నాల అంతయ్య, బీరం రాందాస్, వేముల కిష్టాన్న, అన్నం రత్నయ్య, అమరం రాజయ్య, చుక్క రాజన్న , మూల గౌరయ్య లాంటివారు ఆర్థిక సహాయం చేసింర్రు. బాదే రామన్న 10000 రూపాయలతో 108 మంది బీదవారికి వివాహాలు జరిపించిండు. తొలి ద్వితీయ సమ్మేళనాలకు నిజాం రాష్ట్రములోని అనేక మంది హాజరయింర్రు.మహారాష్ట్రలో ఆర్థికంగా స్థిరపడిన రెండు వందల ఏండ్ల కింద వలస పోయిన కానీ మద్య మద్య వస్తూ పోతున్న బొంబాయి రాష్ట్ర మున్నూరుకాపులతో సత్సంబంధాలు పెట్టుకోవాలి వారిని ఇటువంటి సమావేశాలకి ఆహ్వానించాలని నిర్ణయించుకున్నారు. 1922 లో పద్మం ముకుందయ్య ,కీసరి సత్తయ్య గార్లు ఆలోచించి కులానికి పేరుని అందరి ఆమోదయోగ్యం అయ్యే విధంగా " తోటబలిజ నామకరణ మహోత్సవం" పేరిట కార్యక్రమం చేయ నిర్ణయించింర్రు. ఈ కార్యక్రమములో మొదట మహారాష్ట్ర మున్నూరుకాపు

మహానీయులు మహాత్మా జ్యోతిబాపులే కి కుడి భుజంగా ఉండి సంఘ సంస్కరణలో పాలు పంచుకున్న సాయాజీ నాగోజీరావు గారికి నివాళులర్పించే క్రమములో జరిగిన చర్చలో నరహరి పటేల్ గారి అద్భుతమైన ప్రసంగానికి అందరూ ముగ్ధులైపోయింద్రు. తెలంగాణ నుండి మహారాష్ట్ర , గుజరాత్ , మద్య ప్రదేశ్ , కరాచీ (ప్రస్తుత పాకిస్తాన్ )వరకు మున్నూరుకాపులుగా పిలవబడుతున్న మనము అదే పేరుతో కొనసాగాలి. తోటబలిజలుగా కేవలం వృత్తి పేరిటనే కొనసాగడం సమంజసం కాదని చేసిన వాదనతో తోటబలిజ అనే పేరు క్రమ క్రమంగా అంతర్ధానమయింది. ఈ సందేహాలని , సంఘర్షణని తొలగించేందుకు బొజ్జమ్ నర్సింహులు గారి నేతృత్వములో 1.08. 1931 లో పీల్ఖానలోని ఆంజనేయస్వామి దేవాలయములో సురవరం ప్రతాపరెడ్డి గారిని అధ్యక్షులుగా పిలిచి 600 మందిని సమావేశపరచి అప్పటికే ప్రచారములోనున్న “మున్నీరుకాపు “ పేరునే నిర్ణయించింద్రు. ఈ సమావేశానికి మహారాష్ట్ర ప్రముఖులు ఉత్సాహంగా హాజరయింద్రు. ఐతే ఈ మున్నీరుకాపు అప్పటికే నిజాం ప్రభుత్వము చేత ప్రకటితమై , మహారాష్ట్రలో మున్నూరు గా పిలవబడడముతో అదే వాడుకమయింది. ఆ తర్వాత కాలంలో మున్నూరు కాపులు తెలంగాణాలో విద్య కొరకు హాస్టల్సు మొదలు రెగ్యులర్ గా జిల్లా , రాష్ట్ర , జాతీయ మున్నూరు కాపు మహా సభలని నిర్వహిస్తూ పేరుకే కుల సంఘం కానీ ఆలోచనలలో తీర్మానాలలో, పని విధానంలో ఒక జాతీయ సంఘంగా పని చేసుకుంటూ ముందుకు పోయింది. కుల సంఘమే అయి ఉండి కులాంతర వివాహాలు చేసుకోవాలని తీర్మానించింది. అస్పృశ్యత కొనసాగినట్లైతే బాబా సాహెబ్ అంబేడ్కర్ నాయకత్వంలో దళితులందరు వేరే మతంలోకి పోయే అవకాశం ఉంటుందని సవర్ణులని దళితుల పట్ల మానవీయ కోణంతో మెలగాలని కోరింది. విద్యను ప్రోత్సహించింది. మూఢ నమ్మకాలని , దురాచారాలని వ్యతిరేకించింది. కానీ బొజ్జం నర్సింహులు గారు చనిపోయిన తర్వాత సంఘంలో నిశ్శబ్దం ఏర్పడింది. 200 ఏండ్లు వెనక్కు వెల్లింది.
మహారాష్ట్రలో మాత్రం మహాత్మ జ్యోతి బాపూలే సంఘ సంస్కరణోద్యమాన్ని, సామాజిక పరివర్తనని అందిపుచ్చుకున్న ముందుకు నడిపించిన మున్నూరు కాపులు తెలంగాణ గౌ. ముఖ్యమంత్రి , శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు ఉద్యమ కాలంలో చెప్పినట్లు " తెలంగాణ నుండి వలస పోయిన మారుతీరావు కన్నం వార్ (కరీంనగర్ జిల్లా ) మహారాష్ట్రలో రెండో సీఎమ్ అయిండు. కానీ ఆంధ్రలో కలిసిన ఇరవై ఏండ్లకు కూడా తెలంగాణ వాడు ముఖ్యమంత్రి కాలేదు " కన్నం వార్ మున్నూరు కాపు బిడ్డ. అలాగే ముంబాయి ఫస్ట్ స్పీకర్ సయాజీరావు శీలం మున్నూరు కాపు. స్వాతంత్రనంతర కాలంలోనే ముంబాయి మేయర్ , నిజామాబాద్ పూర్వీకుడు పుప్పాల నర్సింగారావు మున్నూరు కాపు. మహారాష్ట్ర మాత్రమే కాదు నవ భారత నిర్మాణంలో మున్నూరు కాపుల పాత్ర , చరిత్ర చాలా చారిత్రాత్మకమైనది. సామాజిక పరివర్తన ద్వారా రాజ్యాధికారం సాధించునని ఈ దేశంలో పూలేయిజం అంటూ ఒకటుందని , సమాజాన్ని సంస్కరణల బాటలో నడిపిస్తే ఫలితముంటదనీ చరిత్రలో మహారాష్ట్ర మున్నూరు కాపులు నిరూపించింద్రు.

## మున్నూరు కాపుల ఆత్మ బంధువు -బొమ్మ వెంకటేశ్వర్లు

ఎర్రజెండా జోరుకు ఎదురొడ్డి పోరాడిన అపర చాణక్యుడు.సీపీఐ కంచుకోటను బద్దలుకొట్టి హుస్నాబాద్ శాసనసభ్యుడిగా విజయం సాధించారు బొమ్మ వెంకటేశ్వర్లు. ఆయన ఆధునిక భావాలు, నిర్ణయాత్మక శక్తి కలిగిన న్యాయవాదిగా, కాంగ్రెస్ నాయకుడిగా, మాజీ శాసన సభ్యుడుగా మున్నూరు కాపు కుల బాంధువుడిగా... ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలకు సుపరిచితులు అందరూ బొమ్మ వెంకన్న అని ఆప్యాయంగా పిలుచుకుంటారు. తొలుత న్యాయవాద వృత్తిలో అడుగుపెట్టిన బొమ్మ... ఎంతో మంది పేదలకు సేవలందించారు. యువ న్యాయవాదులకు ఆదర్శంగా మారారు. సీనియర్ న్యాయవాదిగా ఎన్నో ఏళ్లు ప్రాక్టీసి చేసి... పలువురికి న్యాయం అందేలా ప్రయత్నించారు. రాజకీయాల్లో కూడా తనదైన మార్కును

చూపించారు  చొక్కారావు శిష్యుడిగా, వైఎస్సార్ కు సన్నిహితుడిగా బొమ్మం వెంకన్నకు పేరుంది.ఒకప్పుడు తమ ఇలాకాల్లో ఎదురులేని నాయకులు. వారు చెప్పిందే వేదం..వారు చేసిందే పని అన్నట్లుగా రాజకీయ పటాటోపం సాగించారు. వారు లేకుంటే అయన నియోజకవర్గములో పార్టీ పనులు స్థంభించినట్లే.కార్యకర్తలు కూడా వారి మాట వేదవాక్కులా పాటించారు. వారి వారి అసెంబ్లీనియెజకవర్గాల్లో అన్నీ తామై పార్టీని పెంచి పోషించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అయితే వారు, లేకుంటే వారి అనుచరులను మాత్రమే బరిలో నిలిపి, గెలిపించుకునేవారు. వారంతా పలుమార్లు పోటీ చేసి ఓటమి పాలైనా, ఆతర్వాత జరిగే ఎన్నికల్లో వారికి చేదోడు వాదోడుగా ఉండేవారు. తమ నియోజకవర్గం లో పట్టువదలని విక్రమార్కుల్లా వీరు తమ ప్రాధాన్యతను పెంచుకుంటూ, పార్టీలో, తమ సెగ్మెంట్లలో పూర్వ వైభవం పొందేందుకు కృషి చేశారు.

## జన్మించిన ప్రాంతం

కరీం నగర్ జిల్లా కోహెడ మండలం, రాంచంద్రాపూర్లోని కిష్టయ్య–బూదవ్వ దంపతుల నాలుగవ సంతానం అయిన బొమ్మ వెంకటేశ్వర్లు 11 డిసెంబర్ 1945లో కరీంనగర్లో జన్మించారు. బొమ్మ వెంకన్న నిజాం కళాశాలలో బీకామ్, ఉస్మానియా యూనివర్సిటీలో ఎల్ఎల్బీ పూర్తి చేశారు. 1966లో కరీంనగర్లో న్యాయవాద వృత్తి చేపట్టి క్రిమినల్ న్యాయవాదిగా పేరొందారు.బొమ్మ వెంకన్నకు ఒక కుమారుడు, ముగ్గురు కుమార్తెలు ఉన్నారు.దివంగత మాజీ ఎంపీ చొక్కారావు శిష్యుడైన వెంకన్న కరీంనగర్ మున్సిపల్ కౌన్సిలర్గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన నేతగా ఎదిగిన బొమ్మవెంకటేశ్వర్లు 1999 లో ఎమ్మెల్యేగా విజయం సాధించి ప్రజలకు సేవలందించారు. చిన్నప్పటి నుండి ప్రజాసేవ పట్ల బొమ్మ వెంకన్నఆసక్తి కలిగి ఉండేవాడు. మొట్టమొదటగా కౌన్సిలర్ గా రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన బొమ్మ...ఇందుర్తిఅసెంబ్లీ నియోజకవర్గం నుంచి జనతా పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలైన బొమ్మ వెంకటేశ్వర్ అనంతర కాలంలో కాంగ్రెస్లో చేరారు. 1989, 1994లో కాంగ్రెస్ అభ్యర్థిగా రెండు సార్లు పోటీ చేసి ఓడిపోగా, రాష్ట్ర రాజకీయాలలో  కాంగ్రెస్ పార్టీకి చెందిన రాజకీయ నాయకుడు మాజీ శాసనసభ్యుడు భారత కాంగ్రెస్ తరపున 1999 నుండి 2004 వరకు హుస్నాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయం సాధించి ప్రజలకు సేవలందించారు. కరీంనగర్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మూడుసార్లు గెలుపొందారు. ఎంపీటీసీ లీగల్ అడ్వైజర్గా కరీంనగర్ సుస్మిత ఆస్పత్రి వ్యవస్థాపక సభ్యులుగా రేకుర్తి కంటి ఆస్పత్రి చైర్మన్గా వ్యవహరించారు. ఎన్నో కార్మిక సంఘాలకు, బ్యాంకులకు గౌరవ అధ్యక్షునిగా వ్యవహరించారు. 1969లో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న బొమ్మ వెంకన్న 1977లో జనతా పార్టీ నుంచి ఇందుర్తి నియోజకవర్గంలో పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం కాంగ్రెస్ పార్టీలో చేరిన ఆయన 1989, 1994లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి ఓడిపోయారు. 1999లో ఇందుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యేగా విజయ సాధించారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు... ఆయన ఎమ్మెల్యేగా ఉన్నారు.2004 వరకు ఎమ్మెల్యేగా కొనసాగిన ఆయన హుస్నాబాద్ అభివృద్ధికి ఎనలేని కృషిచేశారు. 2004లో కాంగ్రెస్ టిక్కెట్ రాకపోవడంతో ఇండిపెండెంట్గా పోటీ చేసి ఓటమి చెందారు. 2009లో

నియోజకవర్గ పునర్విభజనలో ఇందుర్తి, హుస్నాబాద్ నియోజకవర్గంగా మారింది. అప్పుడు బొమ్మ వెంకటేశ్వర్లు కాకుండా మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్రెడ్డికి కాంగ్రెస్ టిక్కెట్ ఇవ్వడంతో ఆయన స్తబ్దతగా ఉన్నారు. 2014లో వేములవాడ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీచేసి ఓటమి చెందారు. బొమ్మ వెంకన్న కాంగ్రెస్ పార్టీలో పీసీసీ కార్యదర్శిగా క్రమశిక్షణ సంఘం నాయకుడిగా, పీసీసీ సభ్యుడిగా నియోజకవర్గ ఇన్చార్జిగా అనేక పదవులు పొంది ఆ పార్టీ పటిష్ఠతకు కృషిచేశారు. కమ్యూనిస్టుల కంచుకోటగా ఉన్న ఇందుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసింది బొమ్మ వెంకన్నేఅని అధిష్ఠానం గుర్తించింది. హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధికి ఆయన నిర్విరామంగా కృషిచేశారనే పేరుంది. ముఖ్యంగా గౌరవెల్లి ప్రాజెక్టు మంజూరులో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్రెడ్డిని ఒప్పించిన ఘనత బొమ్మ వెంకన్నదేనని చెప్పుకుంటారు. నియోజకవర్గమే కాకుండా జిల్లా, రాష్ట్ర రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్న బొమ్మవెంకన్న 2019 మార్చి 18వ తేదీన మరణించిడం ఈ ప్రాంతానికి తీరనిలోటు అని అభిమానులు గుర్తు చేసుకుంటారు.

### ప్రజలకు ఆరాధ్య దైవం

**రైతుల పట్ల అమితమైన ప్రేమ, ప్రజల కోసం మాత్రమే ఆయన జీవితం ఆ విషయానికి వచ్చినట్టయితే** ఇందుర్తి నియోజకవర్గ ప్రజలు దేవుడిలా కొలుస్తారు. అనుక్షణం ప్రజాసమస్యల పరిష్కారం కోసం పరితపించిన బొమ్మ... అసెంబ్లీ తమ నియోజకవర్గ సమస్యల పరిష్కారానికి గళమెత్తారు. జాతీయ బీడీ కార్మికుల సంక్షేమ నిధి సెంట్రల్ అడ్వైజరీ సభ్యుడిగా పని చేశారు. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీకి ప్రధాన కార్యదర్శిగా మూడు పర్యాయాలు పదవిలో ఉన్నారు. నేషనల్ టెక్స్ టైల్ కార్పొరేషన్ డైరెక్టర్ గా పని చేశారు. శాతవాహన గ్రామీణ బ్యాంకు డైరెక్టర్ గా సేవలందించారు. ఆంధ్రప్రదేశ్ కోఆపరేటివ్ హౌజింగ్ సొసైటీకి ఐదేళ్లపాటు ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. చనిపోయే వరకు కూడా ఎన్నో సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకున్నారు. ప్రస్తుతం లయన్స్ క్లబ్, కంటి ఆసుపత్రి రేకుర్తి ఛైర్మన్ గా, తెలంగాణా రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ స్క్రీనింగ్ డిసిప్లినరీ కమిటీ సభ్యుడిగా, జిల్లా మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహం అధ్యక్షుడిగా ఉన్నారు. వేములవాడ దేవస్థానం చైర్మన్ గా కూడా బొమ్మ వెంకన్న పనిచేశారు. పుణ్యక్షేత్ర అభివృద్ధికి కృషి చేశారు.ఇవే కాకుండా చాలా సంఘాలకు గౌరవాధ్యక్షుడిగా వ్యవహరించారు. మున్నూరు కాపు కులాభివృద్ధికి ఎంతోగానో పరితపించిన బొమ్మ వెంకటేశ్వర్లు... మున్నూరుకాపు వసతి గృహం ఏర్పాటుకు ఎంతగానో కృషి చేశారు. కరీంనగరంలో మున్నూరు కాపులను ఏకం చేయడంలో... రాజకీయంగా, సాంఘికంగా వారిని బలోపేతం చేసేందుకు ప్రయత్నించారు. ఎన్నో ఏళ్లుగా కరీంనగరంలోని అశోక్ నగర్ లో నివసిస్తున్న బొమ్మ వెంకటేశ్వర్లు... కులాభివృద్ధికి ఎంతగానో తోడ్పడ్డారు.

### మాజీ ఎమ్మెల్యే వెంకన్న సేవలు మరువలేనివి

మంచిని చెప్పే ఒక ఆత్మీయునిలాగ, ధర్మాన్ని తెలియజెప్పే ఒక గొప్ప యోగిలాగ, మంచి చెడులను సరిగ్గా నిర్ణయించి తెలియజెప్పే ఒక న్యాయమూర్తిలాగ ఎల్లవేళలా అభివృద్ధిని

కాంక్షించే బొమ్మ వెంకటేశ్వర్లు మున్నూరుకాపు సమావేశాల్లో మాట్లాడుతూ కులబంధువులారా నిన్ను నీవే ఉద్ధరించుకోవాలి. అనగా త్రికరణ శుద్ధితో మంచిపనులు చేస్తూ, సమాజసేవ చేసిన గొప్పవానివి అవుతావు. అపుడు అందరు నీకు ఆప్తులు అవుతారు' అని అని అన్నాడు. నా ఎం ఎల్ ఏ పదవీకాలం ఐదు సంవత్సరాలు వచ్చే ఎన్నికలలో గెలవడానికి టైం బౌండ్ పెట్టుకొని నియోజకవర్గ అభివృద్ధికి కృషిచేస్తాం.మీరు కూడా కులాభివృద్ధికి టైం బౌండ్ పెట్టుకొని పనిచేయమని కోరారు.చెప్పడమే కాకుండా జీవితాంతం సేవ చేశారు అదేవిధంగా మున్నూరు కాపులకు ఒక ఉనికి తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి బొమ్మ వెంకన్న. కరీంనగర్ మున్నూరు కాపు ముద్దు బిడ్డ దివంగత బొమ్మ ఎంకన్న గారి ఆశయాలకు అనుగుణంగా వై యస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఉన్న కాలంలో బొమ్మకల్ గ్రామంలోని మున్నూరు కాపు వసతి గృహం నకు ఐదు ఎకరాల భూమిని కేటాయించారు. బొమ్మ వెంకటేశ్వర్లు ఆ సమయంలో శాసన సభ్యుడు కాకపోయినా తన మాటను గౌరవించి భూమిని కేటాయించడం అయనకు మంచి పేరు తెచ్చిపెట్టింది.ఇప్పుడు ఆ వసతి గృహంలో 200 మంది విద్యార్థులకు సరిపోను వసతి ఉంది. ఇక్కడే మున్నూరు కాపు విద్య వసతి గృహం చాలా అద్భుతంగా పిల్లలకు తక్కువ ఫీజుతో అందుబాటులో ఉంది. ఇక్కడి వసతులు అంటే భోజనం కానీయండి రూమ్ లో లైట్లు ఫర్నిచర్ ఇలాంటివి ఆరోగ్యకరమైన పద్ధతిలో సమకూర్చుతున్నారు. ఇటీవల మరణించిన బొమ్మ వెంకన్న స్మృతి కి చిహ్నంగా తెలంగాణ రాష్ట్ర బీసీ శాఖ మంత్రి గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్సీ సంతోష్ కుమార్ల చొరవతో కరీంనగర్ రూరల్ మండలంలోని బొమ్మకల్ గ్రామంలోని మున్నూరు కాపు వసతి గృహం ఆవరణలో బొమ్మ వెంకటేశ్వర్లు కాంస్య విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ చేశారు. కాపు సంఘం బలోపేతానికి అహర్నిశలు కృషి చేసి ఎందరో కాపు కులబాంధువులను ఆదుకున్నారని గంగుల కమలాకర్, మాజీ ఎమ్మెల్సీ సంతోష్ కుమార్ లు వెంకన్న సేవలను పలువురు గుర్తుచేశారు. కాంస్య విగ్రహ నిర్మాణ పనులకు గానూ ఎమ్మెల్యే సోదరుడు గంగుల సుధాకర్ రూ.50 వేల విరాళం ఇవ్వగా, బొబ్బిలి లచ్చయ్య రూ.40 వేలు, మాజీ ఎమ్మెల్సీ సంతోష్ కుమార్, చల్లా హరిశంకర్, దాడి సుధాకర్, ఉప్పుల అంజనీ ప్రసాద్, తోట సత్యనారాయణలు ఒక్కొక్కరు రూ. 25 వేలు, కోల సంపత్ రెడ్డి రూ.20 వేలు ఇవ్వనున్నట్లు ఈ సందర్భంగా ప్రకటించారు. ప్రతి ట్రస్టు బోర్డు సభ్యుడు 10 వేల రూపాయల విరాళం అందించేలా తీర్మానం చేశారు.

సినీ సంగీత ' చక్రి 'ధరుడు- చక్రి

**ఆయన రాగాలతో శ్రోతల హృదయాల్ని రంజింపజేస్తారు. స్వరాలతో మధురిమ చిలకరిస్తారు. గమకాల తమకాలతో తన్మయపరుస్తారు. సినీ సంగీతాన్ని మెస్మరైజ్ చేసిన ఆయన చక్రధర్. చక్రిగా లబ్ధప్రతిష్ఠులు. లయరాజు ఇళయరాజా స్ఫూర్తిని అందుకున్న ఆయన కొన్ని సినిమాల్లో ఇళయరాజాని గుర్తించే రీతిలో గీతాలకు బాణీలు సమకూర్చారు. 1974 జూన్ 15న జన్మించిన చక్రి ప్రధానంగా తెలుగు సినిమాలకు సంగీతాన్ని సమకూర్చారు. తమిళ, కన్నడ భాషల సినిమాలకు కూడా సంగీతాన్ని అందించారు. అలాగే కొన్ని పాటలను గానం చేశారు కూడా. సంగీత దర్శకుడు చక్రి అసలు పేరు జిల్లా చక్రధర్.** తెలుగు చలనచిత్ర పరిశ్రమ మద్రాసు నుంచి హైదరాబాద్‌కు తరలివచ్చాక ఇక్కడ కెరీర్‌ను ప్రారంభించి, అచిరకాలంలోనే అగ్రస్థాయికి చేరిన తొలి సినీ సంగీత దర్శకుడిగాచక్రిని చెప్పుకోవచ్చు. 2000 ప్రాంతంలో తెలుగు చిత్రసీమలోకి పొంగిపొర్లి వచ్చిన కొత్తనీరులో ఆయన

భాగం. జాగ్రత్తగా గమనిస్తే, దర్శకుడు పూరీ జగన్నాథ్, హీరోగా రవితేజ, సంగీత దర్శకుడు చక్రి, రచయిత భాస్కరభట్ల తదితరుల కెరీర్ దాదాపు ఏకకాలంలో కలసి ఉన్నత శిఖరాల వైపు సాగినట్లు కనిపిస్తుంది.

### తనువంతా తెలంగాణం

ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబంలో పుట్టిన జిల్లా చక్రధర్ సినీరంగంలో 'చక్రి'గా తనకంటూ పేరు, స్థానం సంపాదించుకోవడానికి ముందు ఎన్నో ఒడుదొడుకులను ఎదుర్కొన్నారు. వరంగల్ దగ్గరి స్వస్థలం నుంచి ఉద్యోగార్థం హైదరాబాద్ వచ్చిన ఆయన తొలిరోజుల్లో అమీర్‌పేట ప్రాంతంలో చిన్న చిన్న ఉద్యోగాలు కూడా చేశారు.వరంగల్ జిల్లాలోని కంబలపల్లి మహబూబాబాద్‌లో చక్రి జన్మించారు. ఈయనకు ఒక సోదరుడు, ముగ్గురు సోదరీమణులు ఉన్నారు. చక్రి సోదరుడు కూడా సంగీత దర్శకుడే. సోదరి పేరు కృష్ణప్రియ. ఆమె జిల్లా పరిషత్ హైస్కూల్ చెల్పూర్, హుజురాబాద్, కరీంనగర్‌లో ప్రభుత్వ విద్యా ఉపాధ్యాయురాలుగా సేవలు అందించారు. ఉపాధ్యాయుడైన చక్రి తండ్రి వెంకటనారాయణ కళాకారుడు కూడా. బుర్రకథలు స్వయంగా రాసుకొని ప్రదర్శించేవారు. చక్రి తల్లి విద్యావతి గాయని. చక్రికి సంగీత జ్ఞానం అబ్బడానికి కారణం తల్లిదండ్రులే. చిన్నప్పట్నుంచీ చక్రి బాగా పాడేవారు. కొడుకు మనోభీష్టాన్ని గౌరవించి తల్లిదండ్రులు కూడా బాగా ప్రోత్సహించారు.కంబాలపల్లిలో పదవ తరగతి వరకూ చదువుకున్న చక్రి... అక్కడే ఫ్లూట్ నేర్చుకున్నారు. వరంగల్ జిల్లా మహబూబాబాద్ సమీపంలోని కంబాలపల్లి చక్రి స్వస్థలం..ఇంటర్మీడియట్ నుంచి డిగ్రీ వరకూ మహబూబాబాద్‌లో చదువుతూ.. అక్కడే వయొలిన్, కర్ణాటక సంగీతం అభ్యసించారు.అప్పట్లో మహబూబాబాద్ చుట్టుపక్కల ఎలాంటి కార్యక్రమాలు జరిగినా... చక్రి సంగీత విభావరి ఉండాల్సిందే. చక్రి ట్రూప్ పేరు 'సాహితీ కళాభారతి'. డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్నప్పుడు... కళాశాల వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన ఓ కార్యక్రమంలో 'ఒకే జాతి మనదిరా... ఒకే బాట మనదిరా' అనే పాటను చక్రి స్వయంగా రాసి, స్వరపరిచి ఆలపిస్తే... కాలేజ్ ఆడిటోరియమంతా కరతాళ ధ్వనులతో మారుమోగిపోయింది. చక్రి ప్రతిభను గమనించిన స్నేహితులందరు... 'నువ్వు ఉండాల్సింది ఇక్కడ కాదు. నీ పాట ఊళ్లల్లో జరిగే శుభకార్యాలకు పరిమితం కాకూడదు. తెలుగు సినీ సంగీతాన్ని శాసించే సత్తా నీలో ఉంది. నువ్వు హైదరాబాద్ వెళ్లు' అంటూ బతిమాలారట. కానీ... చక్రి మాత్రం పెడచెవిన పెట్టాడు. హైదరాబాద్ మహానగరం ఆయనకు అగమ్య గోచరంగా అనిపించింది. ఏం చేయాలో తెలీక ఫిలింనగర్ అంతా తిరిగారు. చివరకు పదివేలు ఖర్చు పెట్టి **పండు వెన్నెల** అనే మ్యూజిక్ ఆల్బమ్ చేశారు. దానికి పేరైతే వచ్చింది కానీ... డబ్బులు మాత్రం రాలలేదు.

### ప్రైవేట్ ఆల్బమ్స్ నుంచి సినీ సంగీతం

సంగీతం మీద ఆసక్తితో కాలేజీ రోజుల్లోనే సాంస్కృతిక ఉత్సవాల్లో ఒక దేశభక్తి గీతానికి చక్రి బాణీ కట్టారు. ఆ తరువాత తనలాగే సంగీతం పట్ల ఆసక్తి ఉన్న మిత్రులను కలుపుకొని, ఒక ఆర్కెస్ట్రా బృందాన్ని ఏర్పాటు చేసుకున్నారు. తొలి రోజుల్లో కొన్ని క్యాసెట్లు కూడా రూపొందించి, విడుదల చేశారు. చివరకు పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో 'బాచి' (2000) చిత్రంతో తెలుగు తెరకు సంగీత దర్శకుడిగా చక్రి పరిచయమయ్యారు.చక్రి సుమారు 85 సినిమాలకు గీతాలను సమకూర్చారు. ప్రతిష్ఠాత్మకమైన ఫిలింఫేర్, నంది పురస్కారాలను సైతం గెలుచుకున్నారు. ఎంతోమంది ఔత్సాహిక గీత రచయితలను, గాయనీగాయకులను, టెక్నిషియన్లను టాలీవుడికి పరిచయం చేశారు. ఒక దశలో సినిమా అవకాశం కోసం అమితంగా కష్టపడ్డ ఆయన ఆ తరువాత ఏకంగా ఒకే ఏడాది 18 సినిమాలకు సంగీతం అందించిన మ్యూజిక్ డైరెక్టర్‌గా అరుదైన ఘనత సాధించారు. 1980లలో ప్రముఖ సంగీత దర్శకుడు స్వర్గీయ చక్రవర్తి తరువాత మళ్ళీ సంఖ్యాపరంగా ఆ ఘనత అందుకున్నది చక్రి కావడం, ఇద్దరికీ పేరులో సారూప్యత ఉండడం యాదృచ్ఛికమే అయినా, గమ్మత్తై వాస్తవం

### పూరి, రవితేజాలతో ఎక్కువ సినిమాలు

'బాచీ' సినిమాతో తెరంగేట్రం చేసిన సంగీత దర్శకుడు చక్రి... ఆ తరువాత వెనక్కి తిరిగి చూసుకోవాల్సిన అవసరం రాలేదు. మాస్ మహారాజ రవితేజ, దర్శకుడు పూరీ జగన్నాథ్‌లతో ఎక్కువసార్లు పని చేశారు చక్రి. రవితేజాతో చక్రి ఎనిమిది సినిమాలకు పని చేయగా.... పూరీ జగన్నాథ్, చక్రి కలయికలో మొత్తం పది సినిమాలు వచ్చాయి. సంక్రాంతి సీజన్ జనవరి నెలలో చక్రికి ఎక్కువ హిట్లు వచ్చాయని విశ్లేషకులు అంటారు. 'దేవదాసు', 'దేశముదురు', 'కృష్ణ', 'మస్కా' సినిమాలు సంక్రాంతికి విడుదల అయ్యి చక్రికి ఎంతోమంది పేరు తెచ్చిపెట్టాయి.

**వ్యక్తిగత జీవితం**

చక్రి భార్య పేరు శ్రావణి. వివాహం తరువాత జూబ్లీ హిల్స్‌లోని జర్నలిస్ట్ కాలనీలో ఓ కాంప్లెక్స్‌లో నివాసముండేవాడు. శ్రావణి కుటుంబం కొత్తగూడెం ప్రాంతానికి చెందినది. ఉద్యోగ రీత్యా గోదావరిఖనికి వీరు మారారు.

**చక్రి సంగీత 'చక్రం'**

'సత్యం' సినిమాకు ఉత్తమ గాయకుడిగా ఓ ఫిలింఫేర్ పురస్కారాన్ని, 'సింహ' చిత్రానికి ఉత్తమ మ్యూజిక్ డైరెక్టర్‌గా ఓ నంది పురస్కారాన్ని అందుకొన్నారు.'బాచి', 'ఇట్లు శ్రావణి సుబ్రహ్మణ్యం', 'ఆడుతూ పాడుతూ', 'అవును వాళ్లిద్దరూ ఇష్టపడ్డారు', 'ఇడియట్', 'అమ్మాయిలు అబ్బాయిలు', 'ధన లక్ష్మి ఐ లవ్ యు', 'కబడ్డీ కబడ్డీ', 'అమ్మ నాన్న ఓ తమిళ అమ్మాయి', 'డ్రీమ్స్', 'ఒక రాజు ఒక రాణి', 'దొంగ రాముడు అండ్ పార్టీ', 'శివమణి', 'సత్యం', 'తొలి చూపులోనే', 'ఆంధ్రావాలా', 'పెదబాబు', '143', 'అందరూ దొంగలే దొరికితే', 'కొంచెం టచ్‌లో ఉంటే చెబుతాను', 'ధన 51', 'సోగ్గాడు', 'చక్రం', 'భగీరథ', 'పార్టీ', 'చుక్కల్లో చంద్రుడు', 'దేవదాసు', 'అసాధ్యుడు', 'భాగ్యలక్ష్మి బంపర్ డ్రా', 'సత్యభామ', 'దేశముదురు', 'ఢీ', 'టక్కరి', 'కాశీపట్నం చూడరా బాబు', 'కృష్ణ', 'నగరం', 'విక్టరీ', 'నేనింతే', 'మస్కా', 'గోపి గోపిక గోదావరి', 'రాజు మహారాజు', 'సింహ', 'గోలీమార్', 'ఆకాశ రామన్న', 'బావ', 'సరదాగా కాసేపు', 'వాంటెడ్', 'జై బోలో తెలంగాణ', 'నా ఇష్టం', 'శ్రీమన్నారాయణ', 'దేవరాయ', 'లడ్డు బాబు', 'రేయ్', 'యుద్ధం', 'ఎర్ర బస్సు', 'టామీ', 'వెన్నెల్లో హాయ్ హాయ్' తదితర సినిమాలకు చేశారు. కృష్ణవంశీ దర్శకత్వంలోని 'చక్రం' సినిమాలో సిరివెన్నెల గీతం జగమంతా కుటుంబం... చక్రికి గాయకుడిగా ఎంతో పేరు తెచ్చింది.

**చక్రి మరణం**

తెలంగాణ ప్రాంతం నుంచి వచ్చిన ఈ సంగీతకారుడు ఆ మధ్య 'జై బోలో తెలంగాణ' చిత్రానికి సంగీతం అందించి, పుట్టినగడ్డ ఋణం తీర్చుకొనే ప్రయత్నం చేశారు. రానున్న గోదావరి పుష్కరాలకు ఒక ప్రత్యేక గీతాన్ని కూర్చాలని రచయిత భాస్కరభట్లతో చర్చిస్తున్నారు. ఆ కోరిక నెరవేరకుండానే హఠాత్తుగా కనుమరుగయ్యారు. ఇప్పుడు ఆయన లేరు... ఆయన పాటలే తీపిగుర్తులుగా మిగిలాయి. చక్రికి 'సాక్షి' తరఫున నివాళులర్పిస్తున్నాం.మీడియా కథనం ప్రకారం, 2014 డిసెంబర్ 15 ఉదయం సమయంలో భార్య శ్రావణి ఎన్ని సార్లు లేపిన చక్రి నిద్ర లేవలేదు. దాంతో, దగ్గరలోని హాస్పత్రికి చక్రిని ఆమె తీసుకెళ్లారు. ఉదయం సుమారు 7:45 ప్రాంతంలో చక్రి చనిపోయినట్టు డాక్టర్లు చెప్పారు. ఊబకాయ సమస్యతో చక్రి బాధపడుతూ వచ్చారు. చక్రి బహుశా గుండెపోటుతో చనిపోయి ఉండవచ్చన్న అనుమానాలు కూడా ఉన్నాయి. చక్రి అకాల మరణం తెలుగు సినిమా పరిశ్రమను ఓ కుదుపు కుదిపేసింది.

**అన్నయ్య బాటలో చక్రి సోదరుడు మోహిత్..**

చక్రి.. ఈయన గురించి ప్రత్యేకంగా పరిచయం అవసరం లేదు. తెలుగు ఇండస్ట్రీలో ఒకప్పుడు స్టార్ మ్యూజిక్ డైరెక్టర్. అయితే అనుకోకుండా కేవలం 4 0 ఏళ్ల వయసులోనే 2014 డిసెంబర్‌లో కన్ను మూసాడు. ఆ తర్వాత ఆయన తమ్ముడు, తల్లి ప్రస్తుతం వేరుగా ఉంటున్నారు. ఇప్పుడు చక్రి తమ్ముడు మోహిత్ నారాయణ్ కూడా అన్న బాటలోనే వెళ్తున్నాడు. సంగీత దర్శకుడిగా పేరు తెచ్చుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. ఈ క్రమంలోనే ఓ తెలుగు నిర్మాత ఆయనకు ఆఫర్ ఇచ్చింది. కరోనాపై ట్యూన్ చేయమని అడిగారు. దీనికి సిద్ధం అవుతున్నాడు ఈయన. ఈ క్రమంలోనే చక్రి ఇంటికి వచ్చి కావాల్సిన మందులు ఇచ్చారు.

**ఉత్తమ విద్యాధికారి- ఆకుల లింగారెడ్డి**

సాధారణ ఉపాధ్యాయుడు - పాఠం చెబుతాడు.
మంచి ఉపాధ్యాయుడు - పాఠాన్ని వివరిస్తాడు.
ఉత్తమ ఉపాధ్యాయుడు - ఉదాహరణలతో బోధిస్తాడు.
గొప్ప ఉపాధ్యాయుడు - ఉత్తేజపరుస్తాడు.

ఆయన అక్షరాలే నేస్తాలు... పాఠశాలే కుటుంబం విద్యార్థులే కుటుంబ సభ్యులు మున్నూరుకాపు వ్యవసాయ కుటుంబంలో పుట్టి అక్షర సేద్యం చేశారు. అజ్ఞానమనే చీకటిని తొలగించి జ్ఞానమనే వెలుగును చూపించే మార్గదర్శకుడు, భారత రాష్ట్రపతి ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ఆకుల లింగారెడ్డి గారు. ఆయన ఈనెల 21న జగిత్యాలలో మరణించారని తెలుపుటకు చింతిస్తున్నాము.గొప్ప పనులు చేసే మహనీయులే గొప్ప నాయకులు కాదు. గొప్ప పనులు చేసే వారిని తయారుచేసేవాడే గొప్ప లీడర్ అవుతాడు. తరగతి గదిలో ఉపాధ్యాయుడు లీడర్‌గా మారి తన ఫిలాసఫీని, తన ఆదర్శాలను విద్యార్థుల ముందు పెట్టి వారిని గొప్ప ఆవిష్కర్తలుగా తయారుచేస్తాడు మాములు మనుషులను మహోన్నతులుగా తీర్చి దిద్ది మంచిని మమతను పెంచేవాడు టీచర్. నిర్లక్ష్య గరళాన్ని గుండేలోనే ఉంచుకొని నిరలాక్షుడు కావాలి టీచర్. బడిని గుడిగా మార్చేది టీచర్. బాలలను ఉన్నత పౌరులుగా తీర్చిదిద్దేది టీచర్.ఆకుల లింగారెడ్డి గారు తన 38 ఏళ్ళ ఉపాధ్యాయ వృత్తిలో లెక్కలేనన్ని అవార్డులు రివార్డులు సొంతం చేసుకున్నారు

**జీవిత విశేషాలు**

ఆకుల లింగారెడ్డి గారు 1950లో కరీంనగర్ జిల్లా జగిత్యాల మండలం తాటిపల్లి గ్రామంలో జన్మించారు. తన గ్రామంలో పాఠశాల లేకపోవడంతో ఆర్థికంగా వెనుకబడి ఉన్నందున బస్సు కిరాయి 20 పైసలు భరించే స్థోమత లేక కాలినడకన మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న మేడిపల్లి గ్రామానికి వెళ్లి ఐదో తరగతి వరకు చదివాడు. తాలుకా కేంద్రమైన జగిత్యాలలో ఎనిమిదవ తరగతి వరకు అభ్యసించారు. ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా చదువు కొనసాగించలేకపోయారు. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి చెందిన ఆంధ్ర మెట్రిక్యులేషన్ విజయవాడ లయోలా కాలేజీలో ఉత్తీర్ణత సాధించాడు. జగిత్యాలలో పియుసి, డిగ్రీ చదివాడు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో ఎంఎలో ప్రవేశం పొంది, ఆర్థిక పరిస్థితుల కారణంగా మధ్యలోనే చదువు ఆపేశాడు . అదే సమయంలో ఆదిలాబాద్ జిల్లాలో డిఎస్సీ1973 రాసి 1974, జనవరి 18న గణితశాస్త్రం స్కూల్ అసిస్టెంట్‌గా ఆదిలాబాద్ జిల్లా పొనకల్ గ్రామంలోని హైస్కూల్లో నియమితులయ్యాడు.ఆ తర్వాత సిర్పూర్ కాగజ్నగర్, తాండూర్ గ్రామాల్లో పనిచేశాడు. అంతర్ జిల్లా బదిలీపై కరీంనగర్ జిల్లాలో పొలాస గ్రామానికి వచ్చాడు . అనేక గ్రామాల్లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేశాడు.2005లో రాయకల్ మండలంలో ఎంఇవోగా విజయవంతంగా విధులు నిర్వహించి 2008, జూన్ 30న ఉద్యోగ విరమణ పొందాడు. ఆకుల లింగారెడ్డి రిటైర్డ్ అయినా నాటి

నుంచి అలుపెరగకుండా అవిశ్రాంతంగా విద్యారంగ అభివృద్ధి కోసం కృషి చేస్తునే ఉన్నారు. నైతిక విలువలు పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి విద్యార్థులకు ప్రబోధిస్తున్నారు.

2005లో మాజీ రాష్ట్రపతి ఎపిజె అబ్దుల్ కలాం ఏర్పాటు చేసిన లీడ్ ఇండియా-2020 కార్యక్రమంలో దేశం కోసం... నేను సైతం అంటు తన వంతు పాత్రను నిర్వర్తించారు. పదవి విరమణ తర్వాత కూడా పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి నైతిక విలువలు, దేశభక్తి, పౌరుల పాత్ర గురించి వివరించారు. ఆయన సేవలకు గాను అబ్దుల్ కలాం ప్రశంసలు పొందారు.అప్పటి నుంచి లీడ్ ఇండియాలో చురుకుగా పాల్గొన్నాడు . తెలంగాణ, ఎపి తోపాటు చత్తీస్గడ్, హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రాల్లోని పాఠశాలల్లోనూ నైతిక విలువలపై విద్యార్థుల్లో సామాజిక స్పృహ పై అవగాహన కల్పించారు. విద్యార్థులకు మానవతావిలువల గురించి ,సామాజిక స్పృహ,పర్యావరణ పరిరక్షణ పై ఉద్బోధించారు.కరీంనగర్ జిల్లా జగిత్యాల మండలం లక్ష్మీపూర్ గ్రామంలో ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్నప్పుడు గంట ముందే పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు ఆదర్శనంగా నిలిచేవారు.సాయంత్రం పాఠశాల సమయం పూర్తయిన తర్వాత కూడా, అక్కడే ఉండి సాయంత్రం 7 నుంచి రాత్రి 10 గంటల వరకు విద్యార్థులను చదివించేవారు.సబ్జెక్టు టీచర్లు పూర్తిస్థాయిలో లేకపోవడంతో గణితం, సామాన్యశాస్త్రం, ఇంగ్లీష్ సబ్జెక్టులను బోధించేవారు. ఇలా కష్టపడి వరుసగా నాలుగేండ్లపాటు పదో తరగతిలో వందశాతం ఉత్తీర్ణత సాధించారు. అలాగే 91 మంది ఉన్న విద్యార్థుల సంఖ్యను 230కి పెంచారు. ఇలా ఎక్కడికి వెళ్లినా పిల్లలతో మమేకమయ్యేవారు. ఇంటర్నెట్ యుగంలో ఇవాళ గురువు పాత్ర తగ్గింది. గురుశిష్యుల మధ్య అనుబంధం తగ్గింది. గురువులను ఎక్కడైతే గౌరవిస్తారో ఆ ప్రాంతం సుభిక్షంగా ఉంటుంది.మన చిన్నతనంలో ఓ టీచర్ బదిలీ అయితే ఆ గ్రామస్తులు మేళతాళాలతో, మహిళలు మంగళహారతులతో ఊరేగింపుతో సాగనంపేవారు. నాటి గురువులకున్న గౌరవానికి, నేటి గురువులు పొందుతున్న దానికి తేడా ఉంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రభుత్వ విద్యారంగం క్షీణదశకు చేరింది. దీనికి ఉపాధ్యాయుడు, విద్యార్థి, తల్లిదండ్రులు, ప్రభుత్వం ప్రధాన కారణాలు. ఉపాధ్యాయుల్లో స్వార్థచింతన మితిమీరిపోయింది. బుద్ధుడు గయలో కూర్చొని ప్రవచనాలు చేయలేదు. తరగతి గది విస్తీర్ణాన్ని బుద్ధుడు పెంచుతూ పోయాడు కాబట్టే బౌద్ధమతం శ్రీలంక, జపాన్, చైనా వరకూ విస్తరించగలిగింది.తక్షశిల, నలంద విశ్వవిద్యాలయాల్లో చదివేందుకు గతంలో భారత్ కు వచ్చేవారు. ఇప్పుడు భారతీయులు ఇతర దేశాల్లో చదవడానికి వెళ్లే పరిస్థితి వచ్చింది.ఆకుల లింగారెడ్డి గారు 35 ఏండ్లపాటు ఉపాధ్యాయ వృత్తిలో స్కూల్ అసిస్టెంట్గా, ప్రధానోపాధ్యాయునిగా, మండల విద్యాధికారిగా సేవలందించారు . పెద్దలు లింగారెడ్డి గారు చేసిన సేవలకు గాను ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు అనేక పురస్కారాలు అందించారు అవి

- జాతీయ ఉత్తమ ఉపాధ్యాయుడు అవార్డు-2000

- రాష్ట్ర ఉత్తమ ప్రధానోపాధ్యాయుని అవార్డు -1994

- జిల్లా ఉత్తమ ప్రధానోపాధ్యాయుని అవార్డు

- మున్నూరుకాపు సంఘం  అందించిన విద్యాశిరోమణి అవార్డు

- రమ్య ఆర్ట్స్ వారు అందించిన విద్యారత్న అవార్డు

- లీడ్ ఇండియాలో ఉత్తమ సేవకు అబ్దుల్ కలాం ప్రశంసలు

- సామాజిక సేవారత్న అవార్డు

చివరగా జీవించినంత కాలం ప్రతి ఒక్కరూ వృత్తికి అంకితం కావాలి. నిజాయితీతో పనిచేయాలి. విద్యార్థుల్లో సామాజిక పరివర్తన పెంపొందించేలా నిస్వార్థంగా కృషి చేయాలి. తనకోసం జీవించేవాడు మరణిస్తాడు. సమాజం కోసం పనిచేసేవాడు ఎల్లప్పుడూ బతికే ఉంటాడు.

## **ధిక్కారానికి నిలువెత్తు రూపం-** ఓంకార్

మే1 సాయంత్రం నిమ్స్ హాస్పిటల్ నుండి ఫోన్ –ఓంకార్ మాటలు ఆగిపోయాయని. అంతకు ముందు మధ్యాహ్నం ఫోన్‌లో మాట్లాడాము. ఆ రోజు రాత్రి భోజనం తీసుకువస్తున్నామని. ఓంకార్ వ్యక్తిత్వం 1978 నాటి సిరిసిల్ల, జగిత్యాల రైతాంగ పోరాటాల నేపథ్యంలో ముందుకొచ్చిన యువ తరంగంలో రూపుదిద్దుకున్నది.

మే1 సాయంత్రం నిమ్స్ హాస్పిటల్ నుండి ఫోన్ –ఓంకార్ మాటలు ఆగిపోయాయని. అంతకు ముందు మధ్యాహ్నం ఫోన్‌లో మాట్లాడాము. ఆ రోజు రాత్రి భోజనం తీసుకువస్తున్నామని. అంతలో హఠాత్తుగా ఈ వార్త. దారిలో వివరాలు తెలుసుకుంటుండగానే తాను ఇక లేడన్న చేదు వార్త అందింది. ఓంకార్ రక్తనాళాలకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ ఉన్నాడు. మొదట ఎడమ పాదంలో కొంత భాగాన్ని తొలగించారు. కోలుకున్నాక సమస్య మళ్ళీ తలెత్తడంతో, మోకాలి కింద భాగాన్ని పూర్తిగా తొలగించారు. శస్త్ర చికిత్స అనంతరం కోలుకుంటున్న సమయంలో, హఠాత్తుగా గుండె ఆగిపోవడంతో మే 1న సాయంత్రం 5 గంటల సమయంలో కన్నుమూశాడు. ధిక్కారం, ధీమా కలగలిసిన తనదైన జగిత్యాల మాట తీరుతో గుర్తుండిపోయే ఆ మనిషి ఇక మళ్ళీ మనకు కనిపించడు.

ఉస్మానియా యూనివర్సిటీలో ఓంకార్ చదువులు, డిగ్రీలు ఒక చరిత్ర. ‘చదివించిరి నను గురువులు/ చదివితి ధర్మార్థ ముఖ్య శాస్త్రంబుల్/ నే చదివినవి కలవు పెక్కులు/ చదువులలో మర్మమెల్ల చదివితి తండ్రీ!’ అని బమ్మెర పోతన పద్యం. ప్రహ్లాదుడు చదివినవేమో గానీ, ఓంకార్ చదువుకున్నవి మాత్రం అనేకం. జాగ్రఫీ, సోషియాలజీలతో పాటు న్యాయశాస్త్రాన్ని అధ్యయనం

చేసిన వ్యక్తి. జాగ్రఫీలో డాక్టొరేట్, పోస్ట్ డాక్టొరల్ ఫెలోషిప్ పొందిన వ్యక్తి. ఉస్మానియా యూనివర్సిటీ జాగ్రఫీ విభాగంలో పదేళ్లు ప్రొఫెసర్‌గా పనిచేసి 2017లో ఎలాంటి పెన్షన్ వసతి లేకుండా రిటైర్ అయ్యాడు. విద్యాధికునిగా తన చదువులనీ, డిగ్రీలనీ ఆధిక్యతా ప్రదర్శన కోసం ఎన్నడూ ఉపయోగించుకోలేదు. విద్యార్థి ఉద్యమంలో చురుకుగా పనిచేసినా, రైతాంగ, కార్మిక వర్గ ఉద్యమాలకు మద్దతుగా అనేక కర్తవ్యాలు నిర్వహించినా, తాను ఎంత సీనియర్ అయినా ఎన్నడూ తనని తానొక నాయకుడుగా చూసుకోలేదు. కార్యకర్తలలో కార్యకర్తగానే పనిచేశాడు.

ఓంకార్‌ని తలచుకుంటే చాలా విషయాలు గుర్తుకొస్తాయి. వ్యక్తిగా తనని వేరుగా నిలబెట్టిన వ్యక్తిత్వంలో అనేక పార్శ్వాలు కనిపిస్తాయి. గుర్తింపు కోసం అర్రులు చాచని నిరాడంబరత, ఉద్రేకంతోనో, ఉద్వేగంతోనో ఏదో వైపు కొట్టుకుపోకుండా, స్థిరమైన దృక్పథంతో తరచి చూసే నిలకడతనం, పరోక్షంలో చాటుమాటున కాకుండా ఎదురుగా నిలబడి నిర్మొహమాటంగా విమర్శించే నిజాయితీ, ఎందరెందరికో అలవోకగా సహాయం చేసినా అతిశయమెరుగని ఆత్మనిర్భరత, స్వార్థాన్ని తిరస్కరించిన నిర్భీకత ఆయనలో ప్రస్ఫుటంగా కనిపిస్తాయి.

దాదాపు నాలుగు దశాబ్దాలుగా ఉస్మానియా యూనివర్సిటీతో, విద్యార్థి, ప్రజా ఉద్యమాలతో పెనవేసుకున్న జీవితం ఓంకార్‌ది. 1980–95 మధ్య ముత్యాల లాంటి అక్షరాలతో రాసిన ఫోకస్ గోడ పత్రికలు, అబ్బురపాటుతో నినాదాలని నిలబడి చూసేటట్లు చేసే గోడ రాతలు, పోస్టర్లు, బ్యానర్లు అన్నింటి వెనకా కనిపించని అదృశ్య శక్తి, వ్యక్తి ఓంకార్. 1989లో నిజామాబాద్‌లో జరిగిన ఐఎఫ్‌టియు జాతీయ మహాసభలలో ఒంటి చేత్తో మూడు వందల బ్యానర్లు రాసిన వ్యక్తి ఓంకార్. చేతిలో సిగరెట్‌తో, చివరి నిముషంలో పనిని తనపై పెట్టినందుకు మాటలలో విసుక్కుంటూనే, అప్పగించిన పనిని పూర్తి చేసేదాకా నిద్రాహారాలు మాని పనిచేసే నిబద్ధతకి నిలువెత్తు రూపం ఓంకార్. ఆ రోజులు ఏమైపోయాయో కానీ, మనిషిగా అదే నిక్కచ్చితనంతో, నిజాయితీతో ఇప్పటికీ నిలబడిన వ్యక్తి ఓంకార్. నిజాన్ని నిగ్గదీసి అడిగే తన మాటలు మళ్ళీ మనకు వినపడతాయా?

1989లో సిరిసిల్ల ఎంఎల్‌ఏగా ఎన్‌వి కృష్ణయ్య గెలిచిన తర్వాత, 1989–94 కాలంలో 168, ఎంఎల్‌ఏ క్వార్టర్స్ బాధ్యునిగా తాను నిర్వహించిన పాత్ర అమోఘమైనది. విప్లవకారుల ప్రతినిధిగా నిలబడిన ఎన్‌వి కృష్ణయ్యని కలవడానికి ఎందరెందరో వచ్చేవారు. వివిధ రాజకీయ సంస్థల ప్రతినిధులు, తమ తమ సమస్యల పరిష్కారం కోసం వచ్చే బాధితులు, ఢిల్లీ, యూపీ, బిహార్, బెంగాల్, ఒరిస్సా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, కేరళ, పంజాబ్, ఇంకా ఆనాటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే కార్యకర్తలు, నాయకులతో ఆఫీసు ఎప్పుడూ రద్దీగా ఉండేది. ఇందులో ఎవరు ఏమిటో అంచనా వేయడం కష్టమైన పని. దీనికి తోడు, అందరికీ, అన్నిటికీ

సమాచార వారధిగా ఉండిన టెలిఫోన్ (ల్యాండ్ లైన్ నంబరు ఒక్కటే దిక్కు ఆనాడు). ఎక్కడ ఎవరిని అరెస్టు చేసినా, ఎవరికీ ఏ ముప్పు వాటిల్లినా అర్ధరాత్రో, అపరాత్రో ఫోన్. పనుల గురించి వచ్చి తెల్లవారుజామున తలుపు తట్టేవాళ్ళు ఎవరో ఒకరు. వేళకానివేళ ఆకలితో అలమటిస్తూ వచ్చేవారు కొందరు. ఇన్ని రకాల మనుషుల మధ్య, ఒత్తిడుల మధ్య ఆఫీసు బాధ్యతలు నిర్వహించడం కత్తిమీద సాము లాంటిది. విసుక్కుంటే నొచ్చుకోవడం తేలిక. కానీ, నిరంతరం విసుగు తెప్పించే వత్తిడుల మధ్య, ప్రాథమ్యాలను తెలుసుకుని పనిచేయడం క్లిష్టమైన పని. ఎటువంటి వంకలు లేకుండా ఆ బాధ్యతలు అవిరామంగా నిర్వహించిన అపురూపమైన మనిషి ఓంకార్. విషాద పరిణామాలకు, ఉద్రిక్త పరిస్థితులకు సాక్షీభూతంగా నిలబడిన కాలమది. కరీంనగర్ జిల్లా పార్టీ నాయకుడు భూపతిరెడ్డి అరెస్టు వార్త తనకి ఎవరో ఫోన్ చేసి చెబితే, విశాఖపట్నం ఎఐఎఫ్‌టియు మహాసభల దగ్గర ఉన్న రాష్ట్ర నాయకులకు క్షణాలలో ఆ వార్త అందేలా చూశాడు. అందరూ తక్షణమే స్పందించినా తనని కాపాడుకోలేకపోయామని చాలాసార్లు బాధపడేవాడు. పేరుతో సంబంధం లేకుండా ఫోన్‌లో అవతలి వైపు నుండి మాట్లాడే మనిషి చెప్పుకున్న పేరుతో సంబంధం లేకుండా గొంతుని బట్టి గుర్తుపట్టి, అందించాల్సిన సమాచారాన్ని సంకేత పూర్వకంగా అందించే నేర్పు ఓంకార్ సొంతం. ఇందులో మనుషులకి రకరకాల పేర్లు పెట్టేవాడు. కాలక్రమంలో ఆ వ్యక్తులకి ఆ పొట్టి పేర్లు స్థిరపడిపోయాయి కూడా. ఆ పరిస్థితులు అలాంటి వ్యక్తిని సృష్టించాయా? అలాంటి పరిస్థితుల మధ్య బాధ్యతలు నిర్వహించేలా ఆ వ్యక్తి తనని తాను మలుచుకున్నాడా?

ఓంకార్ గురించి తలచుకోగానే ఆయన రూపు దిద్దిన బిగి పిడికిలి గుర్తుకొస్తుంది చాలా మందికి. అది ఒక సామూహిక పోరాట శక్తికి సంకేతం. ఉక్కుపాదం నవలలో, జాక్ లండన్ సృష్టించిన పాత్ర ఎర్నెస్ట్ మాటలు గుర్తుకొస్తాయి. 'సంపద కంటే బలీయమైన శక్తి ఒకటి ఉంది. దాన్ని మీరు మానుంచి లాగేసుకోలేరు గనుకనే అది మహాశక్తిమంతమైనది. మా కండరాలలో, ఓట్లు వేసే మా చేతులలో, తుపాకీ గురిపెట్టి ట్రిగ్గర్ నొక్కే మా చేతి వేళ్ళలోనే మా బలం, మా శ్రామికవర్గపు శక్తి ఉన్నాయి. ఆ శక్తిని, బలాన్ని మీరు మా నుంచి దూరం చేయలేరు. ఈ శక్తి ఆదిమ శక్తి, జీవితానికి ఆధారభూతమైన శక్తి. ఇది మీ ఐశ్వర్యం కంటే, సంపదల కంటే బలమైన శక్తి. సంపద నాశనం చేయలేని శక్తి'. ఓంకార్ గీసిన బిగి పిడికిలి చిత్రం, తన జీవితాచరణ, పెట్టుబడి సంపదమీద ఆధారపడి నడిచే రాజ్యం నాశనం చేయలేని శ్రామికవర్గ సామూహిక శక్తికి ప్రతీక.

ఒకరకంగా ఓంకార్ వ్యక్తిత్వం 1978 నాటి సిరిసిల్ల, జగిత్యాల రైతాంగ పోరాటాల నేపథ్యంలో ముందుకొచ్చిన యువతరంగంలో రూపుదిద్దుకున్నదేనని అనిపిస్తుంది. నిశిత పరిశీలన,

విమర్శ, సాటి మనుషుల పట్ల ప్రేమ, లక్ష్యం పట్ల అంకిత భావం, నిష్కర్ష, సున్నితత్వం కలగలిసిన అంతర్ముఖీన వ్యక్తిత్వం ఓంకార్‌ది. ఆ రైతాంగ ఉద్యమంలోని తొలితరం కార్యకర్తలలో ఈ లక్షణాలని పోల్చుకోవచ్చు. సమతా ఆదర్శాల పట్ల అంకితభావం, స్వార్థ రాహిత్యం ఓంకార్ జీవితాంతం కొనసాగింది. వివాహం, కుటుంబం చట్రానికి బయట ఒక్కడిగా నిలబడిన ఓంకార్ ఒంటరి మనిషిగా కనిపించవచ్చు గానీ, తన బలమూ, బలగమూ సమూహమే. అది కుటుంబానికి గిరిగీసుకున్న పరిధిలో ఒదిగేది కాదు. రక్తసంబంధాలకి పరిమితమైన అనుబంధమూ కాదు. ఒంటరిగా కనిపించినా, తానే చిత్రించిన బిగి పిడికిలి సామూహిక శక్తికి నిలువెత్తు రూపం ఓంకార్.

**వైస్ ఛాన్స్లర్ రామకృష్ణయ్య**

**గ్రామీణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన రామకృష్ణయ్య చిన్నతనం నుంచి చదువులో ఆసక్తి కనబరుస్తూ ఎంతో విజ్ఞానాన్ని అర్జించారు. కష్టపడి చదివి విద్యారంగంలో ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించి మనకందరికీ ఆదర్శప్రాయంగా నిలిచారు. విద్యా విధానంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేశారు. శ్రీ రామకృష్ణయ్య వద్ద శిక్షణ పొందిన విద్యార్థులు ఎందరో ప్రపంచ దేశాల్లో ఉన్నతమైన పదవులు చేపట్టారు. నల్గొండ జిల్లా మునుగోడు గ్రామంలో 1932లో ప్రొఫెసర్ వీ రామకృష్ణయ్య గారు జన్మించారు. ఎంకం ఎల్ఎల్బీ పిహెచ్డి పూర్తి చేసిన రామకృష్ణయ్య 1956లో ఉస్మాన్ యూనివర్సిటీలో ఫ్యాకల్టీ మెంబర్గా జాయిన్ అయ్యారు. ఆ తర్వాత యూనివర్సిటీ ప్రొఫెసర్ ఆఫ్ మేనేజ్మెంట్ గా, హెడ్ ఆఫ్ ది డిపార్ట్మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్మెంట్ గా, యూనివర్సిటీ రిజిస్టార్ గా, కాలేజ్ డెవలప్మెంట్ కౌన్సిల్ డిన్ గా పని చేశారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ గా ఆరు సంవత్సరాలు తమ సేవలను అందించారు. ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్స్లర్గా మూడు సంవత్సరాలు పనిచేశారు. వైస్ ఛాన్సలర్ స్థాయి కి ఏదిగారు**

**అదిలాబాద్ ముద్దుబిడ్డ పడాల భూమన్న**

**అతి సామాన్య కుటుంబంలో పుట్టి రాజకీయ రంగ ప్రవేశం చేసిన తొలి నాళ్లలోనే మంత్రి స్థాయికి ఎదిగి రాష్ట్ర చేనేత జౌళి శాఖ మంత్రిగా పడాల భూమన్న పనిచేశారు. పేద బడుగు వర్గాల అభ్యున్నతికి పాటుపడడటమే తన జీవితధ్యేయమని అంటున్నారు. అనుకున్న పనిని అంకితభావంతో పూర్తి చేయడం ఆయన పాలసీ. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను పరిష్కరించడంలో ముందుగా ఉంటారు.**

**బాల్యం :1938జూన్ 7వ తేదీన అదిలాబాద్ జిల్లా తాంసీ మండలం కప్పర్లలో జన్మించారు. తన తండ్రి పేరు పోచన్న, మరాఠీలో తన ప్రాథమిక విద్య నుండి పదవ**

తరగతి లేదా హెచ్ఎస్సీ పూర్తి చేశాడు. గిరిజన కోఆపరేటివ్ బ్యాంకులో 30 సంవత్సరాలు పనిచేశాడు.

వివాహం : 1959లో లక్ష్మీబాయి తో పెళ్లి జరిగింది. ఇతనికి ఆరుగురు పిల్లలు ఉన్నారు. పెద్ద కూతురు లక్ష్మీబాయి, రెండవ కూతురు విజయ, పెద్ద కుమారుడు దేవిదాస్, రెండో కుమారుడు ఆనంద్ రావు, మూడో కుమారుడు శ్రీనివాస్, నాలుగవ కుమారుడు సుదర్శన్, ఇద్దరమ్మాయిలు ఇద్దరు కుమారుల పెళ్లిళ్లు అయ్యాయి. ఎవరికి వారు వ్యాపారం చేసుకుంటున్నారు.

రాజకీయ రంగ ప్రవేశం :అతని వంశంలో ఎవరు రాజకీయ నాయకులు లేరు. ఉద్యోగానంతరం 1993లో తెలుగుదేశం లో చేరాడు. 1994 లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టికెట్ రాకున్నా స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం 1999లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పార్టీ తరఫున టికెట్ ఇవ్వడంతో అదిలాబాద్ నియోజకవర్గంలో నుండి పోటీ చేసి అఖండ మెజార్టీతో గెలిచారు.

దినచర్య : ఉదయమే వార్తాపత్రిక చదువుతాడు. నియోజకవర్గ సమస్యలు పత్రికల్లో వచ్చినట్లయితే వాటిని దృష్టిలో పెట్టుకొని వెంటనే తగిన చర్యలు తీసుకుంటారు. ఉదయం ఎనిమిది గంటలకల్లా తయారై సందర్శకులను కలుసుకుంటారు. శాఖర భోజనం అంటే చాలా ఇష్టం.

కులం అండ దేశం జెండాతో ఎదిగిన శ్రీపతి

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం చాలామంది రాజకీయ నాయకులు దశ మార్చింది. ఇందులో మున్నూరు కాపు కులానికి చెందిన శ్రీపతి రాజేశ్వర్ ఒకరు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాత ఎన్టీ రామారావు కు శ్రీపతి రాజేశ్వర్ చాలా సన్నిహితులయ్యారు. 1983 లో జరిగిన ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై పోటీ చేసి ముషీరాబాద్ నియోజకవర్గం నుండి శాసనసభ్యులుగా ఎన్నికయ్యారు. మూడుసార్లు శాసన సభ్యుడిగా ఎన్నికై, రెండుసార్లు మంత్రిగా పనిచేశారు. శ్రీపతి రాజేశ్వర్ 1944 ఫిబ్రవరి 6న సికింద్రాబాద్ లో జన్మించారు. ఆయనకి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు. కుల సోదరుల అండదండలు, తెలుగుదేశం పార్టీ ఆవిర్భావమే తన ఎదుగుదల కారణమని అంటాడు. 1983లో శాసనసభ్యులుగా ఎన్నికైన తర్వాత ఆల్ ఇండియా ఎన్టీఆర్ అభిమాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన వర్గాల సేవా సహకార సంస్థ చైర్మన్ గా, హైదరాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ గా కూడా పనిచేశారు. తర్వాత జరిగిన మంత్రివర్గ విస్తరణలో రాజేశ్వర్ కు పర్యాటక మరియు సాంస్కృతిక శాఖ మంత్రిగా పనిచేశారు. 1985 లో జరిగిన శాసనసభ ఎన్నికల్లో రెండోసారి సనత్ నగర్

**నియోజకవర్గం నుండి ఎన్నికై ఏపీ ఎస్ ఎస్ ఐ డి సి చైర్మన్గా నియమించబడ్డారు. తర్వాత ఏపీఎస్ఆర్టీసీ భాగ్యనగర్ రీజినల్ డైరెక్టర్గా, వికలాంగుల సేవా సహకార సంస్థ చైర్మన్ గా, సెంట్రల్ సెన్సార్ బోర్డ్ డైరెక్టర్గా తన సేవలు అందించారు. పార్టీలో కీలక పదవులు నిర్వహిస్తూ బలహీన బడుగు వర్గాల ప్రజలకు ఎన్నో సేవలు అందించారు. వాళ్ళ సమస్యల పరిష్కారం కోసం కృషి చేశారు.**

భూపోరాటాల స్ఫూర్తిప్రదాత కాచం కృష్ణమూర్తి

భూమీ,భుక్తీ విముక్తి కై ఫ్యూడల్ రాచరిక దురాగతాలకు వ్యతిరేకంగా ఎదురొడ్డి పోరాడిన ఉక్కు మనిషి కాచం కృష్ణమూర్తి గారి జీవితం నేటి తరానికి స్ఫూర్తి దాయకంనాడు తెలంగాణలో ఫ్యూడల్ రాచరిక పాలన కొనసాగుతున్న రోజులవి. జనగాం తాలూకా దేవరుప్పల మండలం నీర్మాల గ్రామంలో కృష్ణమూర్తి  మధ్య తరగతి కుటుంబంలో జన్మించారు.పువ్వు పుట్టగానే పరిమళిస్తుంది అన్నట్లు కాసం కృష్ణమూర్తి గారు బాల్యం నుండి పోరాట మార్గాన్ని ఎంచుకున్నాడు.ఐలమ్మ భూపోరాటం,ఆ తదుపరి సాగిన ఊరేగింపుపై దేశముఖ్ గుండాలు సాగించిన కాల్పులకు నేలకొరిగిన దొడ్డి కొమురయ్య ఉదంతం నుండి కృష్ణమూర్తి గారి కార్యాచరణ,మండే కొలిమిలా గ్రామాల్లో ప్రజలను చైతన్యపర్చడం, అడవుల్లో దళాలు నడపడం,భూపోరాటం నిర్వహించడం,సంఘాన్ని విస్తరించడం,మిలటరీ క్యాంపులపై దాడి, ఆయుధాల సేకరణ ఆయన రోజువారీ కార్యక్రమం.అజ్ఞాతంలో "రాగన్న"గా వెలుగొందారు.

ఇప్పటి ఉమ్మడి నల్లగొండ,రంగారెడ్డి,

వరంగల్ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో ఆనాటి పోరాట స్మృతులు ప్రజల మదిలో "రాగన్న"గా పేరు నేటికి మారుమోగుతుంది.ప్రాణానికి ఎప్పుడు ముప్పు వస్తుందో తెలియదు,ప్రాణం మీద తీపిని వదులుకునే ఈ విప్లవ

ఉద్యమంలోకి ప్రవేశించిన కృష్ణమూర్తిగారి జీవితం నేటి తరానికి స్ఫూర్తి దాయకం.

సుదీర్ఘకాలం పాటు ఆ విప్లవోద్యమంలో అలుపెరుగని పోరాటయోధుడిగా ఆయన జీవితంలో ఎన్ని కష్టనష్టాలు వచ్చినా ఫ్యూడల్ దురాగతాలకు ఎదురొడ్డి పోరాడిన ఉక్కు మనిషి కాసం కృష్ణమూర్తి గారు.ఆయన తేది.01.08.2006 అనారోగ్యముతో మరణించారు.ఆ వీరుడు మరణించి 16 సంవత్సరాలు అయ్యింది.ఈ సందర్భముగా వారి జీవితాన్ని,పోరాట ఘట్టాలను,స్మరించుకోవడం,వారి ఆశయ సాధన కోసం కృషి చేయడం మనందరి కర్తవ్యం.

జనగాం తాలూకా నీర్మాల గ్రామం నాడు నల్లగొండ జిల్లాలో భాగముగా ఉండేది.కృష్ణమూర్తిగారి తండ్రి ఆ గ్రామ దేశ్ముఖ్ వద్ద పోలీసు పటేల్గా ఉద్యోగం చేసేవాడు.కృష్ణమూర్తిగారిని బాగా చదివించాలనే తపన తన తండ్రికి ఉండేది.3వ తరగతి వరకు స్వగ్రామంలో చదివాడు.5వ

తరగతి వరకు జనగాంలో చదువు సాగించాడు.చదువులో దిట్ట,తెలివి గల విద్యార్థిగా పార్సీ,ఉర్దూ భాషల్లో కవిత్వాలు కూడా వ్రాయగలిగే స్థాయికి ఎదిగాడు.విద్యార్థిగా ఉన్న కాలములో అందరితో మంచి సంబంధాలు నెలకొల్పుకునేవారు. భారతం,భాగవతం,రామాయణం బాగా చదివేవారు.అందులో శ్లోకాలు కంఠస్తం పట్టేవారు.చర్చా గోష్ఠుల్లో మంచి నైపుణ్యం,సమయస్ఫూర్తితో మాట్లాడడం అలవాటుగా మార్చుకున్నాడు.విద్యార్థి దశలో అభ్యుదయ భావాలు అలవర్చుకున్నాడు.గ్రామంలోని అన్ని వృత్తుల వారితో,అన్ని కులాల వారందరితో చనువుగా ఉండేవాడు. ఆటపాటల్లో చాలా హుషారుగా పాల్గొనేవారు.గ్రామంలో బడిఈడు పిల్లలందరిని ఒక దగ్గరకు చేర్చి చదువు చెప్పేవారు.

తన చిన్నతనంలో ఫ్యూడల్ వ్యవస్థే కాకుండా బానిస వ్యవస్థ అవశేషాలు మిగిలి ఉన్నాయి.గ్రామాల్లో పెత్తందారీతనం చెలాయించే భూస్వాములు,దేశ్ముఖ్లు తమ ఇండ్ల వద్ద భోగం వేశాలతో నాటకాలు వేయిస్తూ ఆనందించేవారు.దేశముఖ్ల విలాసాలకు అయ్యే ఖర్చు జనం మీద నుండే బలవంతంగా వసూలు చేసేది.నాడు గ్రామాల్లో ఫ్యూడల్ రాచరిక పాలన,పైనేమో బ్రిటీష్వారి పాలన ఈ రెండింటితో ప్రజలు దుర్భరమైన బ్రతుకులు వెళ్ళదీసేవారు.

ఆనాడు మధ్యయుగాల నాటి ఫ్యూడల్ వ్యవస్థ దానిపై ఆధారపడే కరుడుగట్టిన కులవ్యవస్థ ఉండేది.అప్పటి గ్రామాల్లో ఏ రాజకీయ కార్యకలాపాలు కూడా లేవు.బ్రిటీష్కు వ్యతిరేకంగా దేశంలో జాతీయోద్యమ ప్రభావం,ఆర్య సమాజం వారు మాత్రమే సంఘ సంస్కరణలు ప్రచారం చేసేవారు.ఆ ప్రభావంతో కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాడాలనే దోరణి ఆయనను ఆకర్షించింది. గ్రామాల్లో ఫ్యూడల్ వర్గాలతో జరుగుతున్న ఘర్షణ,దోపిడీ వర్గాలకు వ్యతిరేకంగా పోరాడాలనే సంకల్పం విద్యార్థి దశ నుండే అలవర్చుకున్నాడు.గ్రామాల్లో దోపిడీదారులైన దేశ్ముఖ్లకు వ్యతిరేకంగా యువకులందరిని కూడగట్టి భజన మండలి పెట్టి భజన చేయించి గ్రామ దేశ్ముఖ్ ఆగడాలపై పోరుకు సిద్ధం చేశాడు.

నాడు గ్రామాల్లో జరుగుతున్న దేశ్ముఖ్ల దుర్మార్గాలకు వ్యతిరేకంగా,దౌర్జన్యాలకు, దోపిడీలకు వ్యతిరేకంగా చివరికంటా పోరాటానికి తన శక్తిని ధారపోస్తానని శపథం చేసి 1944లో ఆంధ్రమహాసభ కార్యకర్తగా చేరి ఆంధ్రమహాసభ వృత్తాంతాన్ని అధ్యయనం చేసి ఆంధ్రమహాసభ పేరుతో సంఘ విస్తరణకు కార్యరూపం దాల్చాడు.నీర్మాల గ్రామంతోపాటు రామన్న పేట తాలూకా,తూర్పు బోనగిరి ఏరియాలోని వెల్మజాల, సీతారాంపురం,మరిపడిగా,ఉత్తరం పక్కన ఉన్న జనగాం తాలూకాలో అనేక గ్రామాల్లో సంఘ విస్తరణ కోసం గ్రామ వాలెంటీర్లను,గుత్పల

సంఘాలు పెట్టి పల్లె పల్లెన పాటలు,రాజకీయ ఉపన్యాసాలు,గ్రామాల్లో సభలతో జైత్రయాత్ర కొనసాగించాడు.

బోనగిరిలో జరిగిన 11వ ఆంధ్రమహాసభ వెట్టిచాకిరీకి వ్యతిరేకంగా పిలుపునిచ్చింది.ఖమ్మంలో జరిగిన 12వ ఆంధ్రమహాసభ భూ బేదఖళ్లకు వ్యతిరేకంగా ప్రతిఘటించాలన్న పిలుపును ఇచ్చింది.ఈ మహాసభ నాటికి తెలంగాణ ప్రాంతంలో భూ సమస్య అత్యంత ప్రధానమైనదిగా ముందుకొచ్చింది.జనగాం తాలూకాలో పాలకుర్తి ఐలమ్మ భూ సమస్య,మొండ్రాయి,ధర్మాపురం లంబాడి రైతుల భూ సమస్య ఈ పోరాటాలన్ని భూ సమస్యలను వెలుగులోకి తెచ్చాయి.

1945లో కృష్ణమూర్తిగారు విజయవాడలో పొందిన కర్రసాము శిక్షణ పాలకుర్తి ఐలమ్మ భూపోరాటం కర్రసాము శిక్షణను ఇక్కడ సువర్ణ అవకాశంగా ఉపయోగించుకొని ఆ పోరాటానికి నాయకత్వం వహించాడు.

ఈ పోరాటంలో ముఖ్య నాయకత్వాన్ని అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌లో నిర్బందించి చిత్రహింసలకు గురిచేశారు.మన నాయకులపైన పాసిస్టు పైశాచిక చర్యలు ఇంకా అనేకం చేశారు.ఇంత జరిగినా ఐలమ్మ పోరాటాన్ని గాని,ఆ పొలంలో పండిన పంటను గాని దేశ్‌ముఖ్‌లు స్వాధీనం చేసుకోలేక పోయారు.పేరు మోసిన దేశ్‌ముఖ్ విసునూరు రామచంద్రారెడ్డిపై సాధించిన ఈ విజయం మొత్తం తెలంగాణ ప్రజలను ఉత్తేజపరిచ్చింది,ధైర్యాన్ని ఇచ్చింది.ఈ సందర్బంగా కృష్ణమూర్తిగారిపై కేసు మోపపడ్డది.

నిజాం ప్రభుత్వం మార్షల్ లా ప్రకటించింది.ఉద్యమ కేంద్రాలపైన వరుసపెట్టి దాడులు నిర్వహించింది. దేవరుప్పల,కడవెండి,నీర్మాల గ్రామాలపై నిజాం సైన్యం విరుచకపడిరది, కిరాతకానికి వడిగట్టింది,చిత్రహింసలు పెట్టింది.ఈ మూడు కేంద్రాలు ఉద్యమ కేంద్రాలు.ఈ కేంద్రాలను రక్షించుకునేందుకు పార్టీ కూడా కొత్త పంథాలోకి అడుగు పెట్టింది.పార్టీ తీసుకున్న నిర్ణయం ఉద్యమ గతినే మార్చేందుకు దోహదం చేసింది.దీని నుంచి మూడు నిర్ణయాలకు వచ్చారు.

1)శతృవులను దెబ్బకొట్టాలంటే ఆయుధాలు చేపట్టాలి.

2)నిర్బందాలను,దౌర్జన్యాలను అడ్డుకొని పోరాటాన్ని విస్తరించాలి.

3) మాసివ్‌గా కదిలి వడిశాలలు,కర్రలతోపాటు సాయుధులను నివారించాలంటే మనం కూడా సాయుధులం కావల్సి ఉంటుంది.

ఈ నిర్ణయంతో ప్రభుత్వం గడగడలాడి పోయింది.ఈ పోరాటానికి నాయకత్వం వహిస్తున్న కృష్ణమూర్తి గారిపై నిఘా పెరిగింది.గ్రామాల్లో భయంకరమైన పరిస్థితులు ఏర్పడిరది.భూస్వాముల

ఇండ్లలో పోలీసులు,రజాకారులు మకాం పెట్టారు.ప్రజల సలహా మేరకు పోలీసులకు దొరకకుండా చాకలి వేశంతో తన భార్యను తీసుకొని హైద్రాబాద్‌కు చేరుకున్నాడు.

అరెస్టులు,నిర్బంధం:`

హైద్రాబాద్ తన అత్తగారి ఇంటికి చేరుకొని ఉదయం టిఫిన్ చేస్తున్న కృష్ణమూర్తి గారి పక్కా సమాచారం తెలుసుకొని ఇంటి చుట్టూ ముట్టడిరచారు.పోలీసులతో ప్రతిఘటించడానికి తల్వార్ పట్టుకున్నారు.ఎస్సై ఫిస్టల్ చూపిస్తూ కదిలితే చంపేస్తానని తన చేతుల్లో ఉన్న తల్వార్‌ను లాక్కున్నాడు. నిరాయుధులైన కృష్ణమూర్తిగారు తప్పని పరిస్థితుల్లో అరెస్టు కావల్సి వచ్చింది.ముషిరాబాద్ పోలీసు స్టేషన్‌కు తరలించారు.

అక్కడి నుండి జనగాంకు తరలించి లాకప్‌లో బంధించారు.సింగరాజుపల్లి పోలీసు క్యాంప్‌లో చెట్టుకు కట్టేసి కాళ్ళు,చేతులు బంధించి రాత్రిపూట భూస్వాములు,దేశ్‌ముఖ్‌లు మారువేశాల్లో పోలీసు దుస్తులతో వచ్చి కర్రలతో తీవ్రంగా దాడి చేయడంతో స్పృహ కోల్పోయాడు.శరీరంలో తీవ్రమైన గాయాలైనాయి.తరువాత లాకప్‌లో బంధించారు.అక్కడి నుండి ఒక లారీ నిండా పోలీసులతో చేతులకు బేడీలు వేసి తాళ్ళు కట్టి అచ్చం క్రూరమృగంలా మోత్కూర్ క్యాంప్‌కు తీసుకొని వెళ్ళారు.ఇంత నిర్బాందానికి గురైన కృష్ణమూర్తి గారిలో ధైర్యం సడలలేదు.మళ్ళీ జైల్లో రాజకీయ కార్యకలాపాలు సాగించారు.జైలుకు వెళ్ళగానే గోడపత్రికను ప్రారంభించారు.జైల్లో ఉన్న ఖైదీలతో ప్రత్యేక సమావేశం జరిపి మీరు రాజకీయ నిర్బంధితులే.మీరు నేరస్తులు కాదు.ప్రభుత్వం మిమ్ములను గౌరవించాలి, జైలులో సరైన వసతులు కల్పించాలని జైలు అధికారులపైన తిరుగుబాటు బావుటా ఎగురవేశారు.నిజాం ప్రభుత్వం యొక్క ఆగడాలను ఎదురించినందుకు గాను కృష్ణమూర్తిగారిపై 30 కేసులు బనాయించింది.వీటిలో 15 కేసుల్లో నిరూపించలేక ప్రభుత్వమే ఉపసంహరించుకున్నది.

కృష్ణమూర్తిగారిపై మోపబడ్డ కేసులన్ని గ్రామాల్లో ప్రజలను రెచ్చగొట్టి ప్రభుత్వ పాలనను సాగకుండా చేశాడనే నెపంతో కేసులు మోపబడ్డాయి.ఎన్ని నిర్బాందాలు వచ్చినా,కేసులు మోపబడ్డా తన జీవితంలో పోరాటాలను అంతర్భాగం చేసుకొని ముందుకు సాగాడు.

గెరిల్లా పోరాటం :`

సాయుధ పోరాటం ఆరంభంలో కా॥ కృష్ణమూర్తి గారు జైలు నుంచి తప్పించుకొని పార్టీ పిలుపులో భాగంగా సహాయ నిరాకరణ ఉద్యమాన్ని తెలంగాణ పల్లెల్లోకి విస్తృతంగా తీసుకపోవాలని పిలుపునిచ్చింది.లెవీ ధాన్యాన్ని వసూలు చేయకుండా అడ్డుకోవడం,పటేల్,పట్వార్‌ల వద్ద గల రికార్డులను లాక్కోవడం,పన్ను వసూళ్ళు నిరాకరించడం,పన్నులు చెల్లించకుండా ఉండటం పెద్ద ఎత్తున సాగింది.ఒక వెల్లువలా ప్రజలు కదిలారా,దీంతో ప్రభుత్వం గడగడలాడిపోయింది.

ఉవ్వెత్తున సాగుతున్న ఉద్యమాన్ని అణచివేయాలని పోలీసులు,రజాకారులను ఊర్ల మీదకు పంపింది.ఈ ముష్కరులు ఊర్ల మీద పడి దాడులకు ఉపక్రమించారు.ప్రభుత్వం సాయుధ దాడికి దిగేసరికి దానిని ప్రతిఘటించేందుకు తప్పని పరిస్థితుల్లో సాయుధ పోరును చేపట్టాల్సిన అవసరం వచ్చింది.

ఈ నేపథ్యంలో 1947లో ఆయుధాల సేకరణకు పార్టీ పిలుపునిచ్చింది.జాగీరుదార్లు,దేశ్‌ముఖ్‌ల గడీల మీద పడి ఆయుధాలు లాక్కోవడం సాయుధ గెరిల్లా పోరాటం ప్రారంభమైంది.మిలటరీ యాక్షన్ పూర్వం,గ్రామరాజ్యాలు వాటి పరిరక్షణకు గ్రామ దళాలు ఏర్పడ్డాయి.భూ పంపిణీ విస్తారంగా జరుగుతున్న కాలంలోనే ప్రతిఘటన శక్తి అనేక రెట్లు పెరిగింది.నిజాం రజాకారుల క్యాంపులను తుడిచిపెట్టే ట్రెండ్ బయలుదేరింది.దళం వేసే ప్రతి అడుగు వెనుక జనం అండదండలు మెండుగా ఉన్నాయి.క్యాంపులనే లక్ష్యం చేసుకొని దాడులు మొదలయ్యాయి.మోత్కూరు, మొంౖడాయి,గుంౖడాంపల్లి,బైరాన్‌పల్లి రాజాకారుల,పోలీసుల క్యాంపులపై దళాలు చుట్టుముట్టి దాడి చేసి ఆయుధాలను సేకరించింది.దళాలన్ని ఒక పకడ్బంది వ్యూహంలో నడిచే విధంగా వ్యూహాలు రచించాడు.

మోత్కూరు ప్రాంతంలో గడ్డం అమీన్ ఆగడాలు పెచ్రేగిపోయాయి.గ్రామాల్లో రజాకారులతో కలిసి దాడి చేశారు.కృష్ణమూర్తి గారి దళం అమ్మనబోలుకు చేరుకొని అక్కడ ధాన్యాన్ని బండ్లపై పోలీసులు తీసుకుని వెళ్తుంటే ప్రతిఘటించి అట్టి ధాన్యాన్ని తిరిగి ప్రజలకు పంపిణీ చేశారు.దళాలన్ని చురుకుగా కదిలి పనిచేస్తున్న సమయంలో మోత్కూరు సమీపంలో బొడ్డుగూడెం గ్రామంలోకి అర్మీ వచ్చింది.

కృష్ణమూర్తిగారిపై నిఘా పెట్టడంతో నిర్బందం పెరిగింది.రెండు,మూడు రోజుల పాటు తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి దళ సభ్యులకు క్షుణ్ణంగా వివరించారు.ఆయుధాలను జాగ్రత్త పరిచే విషయంతో పాటు ఆయుధాలను ఒక దగ్గర డంప్ చేసి ఆత్మరక్షణ కోసం కావల్సిన ఆయుధాలను దగ్గర ఉంచుకొని వ్యక్తులుగా తమను తాము ఎలా కాపాడుకోవాలో దళ సభ్యులకు వివరించారు.అక్కడ నుండి బయలుదేరి సెంటర్‌లో ఉన్న పుచ్చలపల్లి సుందరయ్య,రావి నారాయణరెడ్డి, నంద్యాల శ్రీనివాస్‌రెడ్డి గార్లతో చర్చలు జరిపారు.సుందరయ్యగారితో కృష్ణమూర్తి గారు చర్చలు జరిపి తూర్పు బోనగిరి,మోత్కూర్ ప్రాంతాల్లో ఉన్న పరిస్థితులు,మిలటరీ దాడులు ప్రత్యేకంగా తమ ప్రాంతం మీద దాడులు కేంద్రీకృతమైన పద్ధతిని సవివరింగా కృష్ణమూర్తిగారు సుందరయ్యగారికి వివరించగా ఆయన దళాలను రక్షించు కోవడంపై కొన్ని సూచనలు చేశారు.దళాలన్నింటిని షర్బీ పక్కన బాగాయత్ (బాగాయత్ అంటే నైజాం స్వంత జాగీర్ ప్రాంతం,ఇప్పటి రంగారెడ్డి జిల్లా) ప్రాంతానికి రావాలని అక్కడ రక్షణ తీసుకోవాలని చెప్పారు.

హైద్రాబాద్ చుట్టూ

ఉంటుంది.కృష్ణమూర్తిగారికి ఈ ప్రాంతంలో ఉండి కార్యకలాపాలు సాగించాలని రాచకొండ గుట్టల్లో రక్షణ తీసుకోవాలని సుందరయ్యగారు చెప్పారు.ఆయన సూచన మేరకు కృష్ణమూర్తి గారు రంగారెడ్డి జిల్లా రాచకొండ ప్రాంతానికి వెళ్ళి అక్కడ దళాలను సిద్ధం చేసి గ్రామాల్లోకి వెళ్ళి ప్రదర్శనలు చేస్తూ ఆ ప్రాంతంలో ప్రజలు కమ్యూనిస్టులంటే భయపడేవారు అలాంటి ప్రజల దగ్గరకు వెళ్ళి ''సంఘం అంటే ఏమిటి'', ''కమ్యూనిస్టు పార్టీ ఏం చెబుతుంది?'', ''ఎవరి కోసం పోరాడుతుంది?'', మిలటరీ దాడుల నుండి రక్షణ తీసుకోవడం కోసం వచ్చాము,మాకు వ్యతిరేకంగా పెత్తందారులు చెప్పింది వినకండి అని ప్రజలందరిని ఒప్పించేందుకు కృషి చేశారు.గ్రామాల్లో ఒక నిర్మాణ యంత్రాంగాన్ని సృష్టించాడు.ఆరుట్ల గ్రామం చాలా పెద్దది,పెద్ద రాజకీయ కేంద్రం కూడా.తెలంగాణలో అన్ని ప్రాంతాల్లో పన్నుల నిరాకరణ ఉద్యమం అమలవుతుంది.ఆ గ్రామంలో బలమైన పెత్తందారి వర్గం ఉండడంతో అమలు జరగడంలేదు.ఆ ప్రాంతంలో పెత్తందారి వర్గాల ఆగడాలకు వ్యతిరేకంగా మొదటిసారిగా తన దళం రంగంలోకి దిగి ఆరుట్ల,రంగాపురం, చీదేడు,దాచుపల్లి,చింతపట్ల,నల్లవెల్లి గ్రామాల్లో భూస్వాములను, జమీందార్లను భయపెట్టి వారి రికార్డులను తగలపెట్టడం,గ్రామాల్లో సంఘ కార్యకలాపాలు విస్తరించుకుంటూ దేవరకొండ సరిహద్దుల్లో ఉన్న గౌరవెల్లి వరకు విస్తరించింది.

ఈ గ్రామాల్లో ప్రధానంగా కౌలు చెల్లించకుండా,కౌలుదారులు బేదఖలు కాకుండా ప్రచారం సాగించారు.భూసమస్యే ప్రధాన వ్యూహంగా ముందుకు వచ్చింది.ఫారెస్టు భూములు,ప్రభుత్వ బంజరు భూములు గ్రామాల్లో ప్రజలకు స్వాధీనం చేశారు. రాచకొండ ప్రాంతంలో జరుగుతున్న యాక్టీవిటిని చూసేందుకు హుజూర్‌నగర్ ప్రాంతం నుండి  మద్దికాయల ఓంకార్,అరిబండి లక్ష్మినారాయణ,దొడ్డా నర్సయ్య,కె.నారాయణలు ఈ ప్రాంతానికి వచ్చి 10 రోజుల పాటు కృష్ణమూర్తి గారి వద్ద ఉండి వారి దళం ప్రజలతో మమేకమైన తీరు,వారు అనుసరించే పద్ధతి అధ్యయనం చేసి అమరాబాద్ ప్రాంతానికి వెళ్ళారు.కా॥ కృష్ణమూర్తిగారు రాచకొండ ప్రాంతంలో మిలటరీ క్యాంపుల మధ్య కార్యకలాపాలు కొనసాగిస్తున్న రోజుల్లో సుందరయ్యగారు,లావు బాలగంగాధర్ రావు (ఎల్.బి.జి), జైపాల్‌సింగ్ ఆ ప్రాంతానికి వచ్చి మూడు రోజులపాటు కృష్ణమూర్తిగారి దళంతో కలిసి ఉన్నారు.రాచకొండ ప్రాంతంలో జరుగుతున్న పోరాటాల గురించి తెలుసుకున్నారు.కృష్ణమూర్తిగారి దళం వ్యవహరించే పద్ధతి,ప్రజలతో సంబంధాలు,భౌతికంగా నెలకొన్న పరిస్థితులు,పనివిభజన,కార్యక్రమాల అమలు,ప్రతిఘటన రూపం కృష్ణమూర్తి గారి కార్యాచరణ వారిని సంతృప్తి పర్చింది.ఆ రాత్రి ఈ ముగ్గురు  నాయకులు అడవుల్లో నడుచుకుంటూ అమరాబాద్‌కు చేరుకున్నారు.

అజ్ఞాతవాసంలో కార్యకలాపాలు, సిద్ధాంతంపై నిబద్ధత :`

పోరాట విరమణ తరువాత నాయకత్వం అంతా అరెస్టు కాబడింది. పోరాటయోధులు అజ్ఞాతంలోకి వెళ్ళి పోయారు.మితవాదులు జైళ్ళ నుంచి విడుదలైనారు.తమ కార్యకలాపాలు విస్తృతంగా కొనసాగించారు.క్యాడర్‌ను మితవాదులు తప్పుదారి పట్టిస్తున్నారు.కృష్ణమూర్తిగారి లాంటి వారిని మితవాదుల వైపు లాగేందుకు ప్రయత్నించారు.

మితవాదులతో తీవ్రమైన చర్చలు జరిపి వారి సిద్ధాంతం తప్పని సుందరయ్యగారి డాక్యుమెంట్‌లో ఉన్న అంశాలను మితవాదులకు వివరించారు.వారి దివాళాకోరు విధానాన్ని,ఊహాజనితమైన అవాస్తవాలను,లోపించిన అంశాలను ఎత్తిచూపారు.మితవాదుల వాదనలను వ్యతిరేకించారు.అజ్ఞాతంలో కార్యకలాపాలు మరింత విస్తృతంగా సాగించడానికి పూనుకున్నారు.హైద్రాబాద్ పరిసర ప్రాంతాల్లో కార్యకలాపాలు నిర్వహిస్తూ మాకినేని బసవపున్నయ్య గారితో సంబంధాలు పెట్టుకొని ఈ పరిణామాలపై నిరంతరం చర్చించేవారు.కేసుల విచారణ సమయంలో 15 రోజుల పాటు కస్టడీలో పెట్టి రాష్ట్రవ్యాప్తంగా వారి కేసుల గురించి విచారణ జరిపి ఆ సందర్భంగా ఒక్క కేసు కూడా ముందుకు రాకపోవడంతో 1955 ఆగష్టు 16న కృష్ణమూర్తి గారు అజ్ఞాతం నుంచి బయటకు వచ్చారు.

ఈ సందర్భంగా కృష్ణమూర్తి గారి భార్య శారదమ్మను ఇబ్రహీంపట్నం పార్టీ కార్యాలయంలో అరెస్టు చేసి ఆమెపై మర్డర్ కేసు నమోదు చేశారు.ఆరు నెలలపాటు సికింద్రాబాద్ జైలులో శిక్షను అనుభవించి విడుదలైనారు.నాడు చైనా బోర్డర్ సమస్య వచ్చినప్పుడు 16 మాసాల పాటు జైలులో నిర్బంధించబడ్డారు.

అజ్ఞాతం అనంతరం ప్రజాఉద్యమాల్లో:

ప్రజా సమస్యలపై నిరంతరం కార్యాచరణతో ముందుకు సాగేవారు. 1962లో ఆరుట్ల భూపోరాటం,పాలేర్లు వేతన పోరాటం సాగించారు.చిన్నతూళ్ల గ్రామంలో పాలేరుల సమ్మె పెద్ద ఎత్తున జరిగింది.ఆ సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి భూస్వాములు తీవ్ర ప్రయత్నం చేసినా పాలేర్లు తమ కోరికలను సాధించారు.ఆ గ్రామంలో 400 ఎకరాల భూమిని ఆక్రమణ చేసి ప్రజలకు స్వాధీనం చేశారు.ముఖ్యంగా ఆరుట్ల,చిన్న తూళ్ళ,లోయపల్లి పోరాటాలు చారిత్రాత్మకమైనవి.1964 నుంచి ఇబ్రహీంపట్నం తాలూకా బాధ్యతలను నిర్వహించారు.1967-68 తరువాత ఆయన నల్లగొండ జిల్లాలోని రామన్నపేట ప్రాంతంలో పనిచేశారు.

1971లో వరంగల్ మహాసభలో రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎన్నికై నల్లగొండ జిల్లాలో మార్క్సిస్టు ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు అనేక పోరాటాల్లో ముఖ్యమైన పాత్ర పోషించారు.సుదీర్ఘ కాలంపాటు వ్యవసాయ కార్మిక సంఘంలో పనిచేసి రాష్ట్ర అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించారు.విప్లవోద్యమంలో ఆయన నిర్మాణ దక్షత,పట్టుదల ఎన్ని కష్టనష్టాలు వచ్చినా

ప్రజల వెన్నంటే ఉండి ప్రజాఉద్యమాలను జీవితంలో అంతర్భాగం చేసుకున్న గొప్ప పోరాటయోధుడు కాచం కృష్ణమూర్తి.

రాష్ట్రంలో పాలక వర్గలు ప్రభుత్వ. బంజరాయి.అటవీ భూములను కారుచౌకగా అమ్మేస్తున్నారు.భూ సంస్కరణల చట్టం.అసైన్మెంట్ చట్టం. 1/70 చట్టం.కోనేరు రంగారావు కమిటీ సిఫారసులను తుంగలో తొక్కి కార్పొరేట్ సంస్థలకు రియల్ ఎస్టేట్ బ్రోకర్లకు వేల ఎకరాలు కట్టబెడుతున్నారు.ఇంటిస్థలం కోసం,సాగు భూమి కోసం,ప్రజలు భూమ్మీదికి వెళితే పోలీసుల అక్రమ కేసులు పెట్టి జైల్లోకి పంపుతున్నారు.నేడు వరంగల్ పట్టణంలో జరుగుతున్న గుడిసెల పోరాటం చారిత్రాత్మకం

ఈ పోరాట స్ఫూర్తితో రాష్ట్ర వ్యాప్తంగా సాగుభూమి,ఇళ్లస్థలాల పోరాటాలను విస్తృతపరచడమే కృష్ణమూర్తి గారికి నిజమైన నివాళి.ఈ నేపథ్యంలో నేడు 16వ వర్ధంతి ఆగష్టు 1న జరుపుకొని అయన ఆశయ సాధన కోసం మన అందరం పునరంకితం కావాలని వారికి విప్లవ జేజేలు తెలియజేద్దాం.భూ పోరాట స్ఫూర్తిని కొనసాగిద్దాం.....

## ప్రజా బంధువు బిరుదు రాజమల్లు

పూర్వ కరీంనగర్ జిల్లా పెద్దపెల్లి మాజీ ఎమ్మెల్యే బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బిరుదు రాజమల్లు ఫిబ్రవరి 5వ తేదీ సోమవారం ఉదయం తన నివాసంలో గుండెపోటు రావడంతో కన్నుమూశారు. ఆయనకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాం.

## రాజకీయ జీవితం

బిరుదు రాజమల్లు తెలుగుదేశం పార్టీ ద్వారా రాజకీయాల్లోకి ప్రవేశించి పార్టీలో వివిధ హోదాల్లో పనిచేశాడు. ఆయన సుల్తానాబాద్ పీఏసీఎస్ చైర్మన్‌గా పనిచేసి 1989లో పెద్దపల్లి నియోజకవర్గం నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి గీట్ల ముకుందారెడ్డి చేతిలో ఓడిపోయాడు. ఆయన 1994లో అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి కాంగ్రెస్ అభ్యర్థి గీట్ల ముకుందారెడ్డి పై 39677 వేల ఓట్ల మెజార్టీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యాడు. ఆయన ఆ తరువాత కరీంనగర్ ఉమ్మడి జిల్లా టిడిపి జిల్లా అధ్యక్షుడిగా పని చేసి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత 2018లో టీడీపీని వీడి తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరాడు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు టిఆర్ఎస్ లో చేరి బీసీలకు టిఆర్ఎస్కి మళ్లించేందుకు చేశారని పేరు ఉంది బిరుదు రాజమల్లు 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు బిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరాడు.

విలక్షణ నాయకుడు బిరుదు రాజమల్లు

రాష్ట్రంలో టిడిపి ప్రభంజనం 1994 లో మళ్ళీ మొదలైంది. పెద్దపెల్లి ప్రజల నోట అన్నయ్య అని పిలుచుకునే బిరుదు రాజమల్లు టిడిపి నుంచి పోటీ చేసి 43 వేల మెజార్టీతో విజయం సాధించారు. రాష్ట్రంలో భారీ మెజార్టీ సాధించిన పదిమందిలో రాజమల్లు ఒకరు. ప్రజలే కాకుండా అధికారులు సైతం రాజమల్లన్న అంటూ సంబోధించేవారు. ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో రాజమల్లు కు రెండు క్వార్టర్స్ ప్రభుత్వం కేటాయించింది. ఆ రెండు క్వార్టర్సు పెద్దపల్లి ప్రజలకు సత్రాలుగా మారాయి. పెద్దపెల్లి ప్రాంతానికి చెందిన ఎవరైనా హైదరాబాదులో లాడ్జి తీసుకోవాల్సిన అవసరం లేదు. రోజుకు 50 మందికి తక్కువ కాకుండా పెద్దపెల్లి ఏరియా వాళ్ళందరూ అక్కడే ఉంటూ, భోజనం చేస్తూ నిద్రించేవారు. విద్యార్థులు సైతం ఈ క్వాటర్స్ ను వాడుకున్నారు. మంచి మనసున్న మనిషి బిరుదు రాజమల్లు రెండుసార్లు పోటీ చేసిన ప్రజలు చందాలు వేసుకొని గెలిపించారు. అందుకే ఓటర్ల ఆత్మగౌరానికి భంగం కలిగే విధంగా ఏనాడు ప్రవర్తించలేదు. రెండుసార్లు పోటీ చేసే ఎన్టి రామారావు రెండు లక్షల రూపాయలు ఎన్నికల ఖర్చు కోసం ఇచ్చారు.బిరుదు రాజమల్లు 1930 సంవత్సరంలో సుల్తానాబాద్ లో జన్మిచారు. 94 సంవత్సరాల వృద్ధాప్య సంబంధిత సమస్యలతో కొంతకాలంగా బాధపడుతూ హైదరాబాద్‌లోని ఓ ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ ఆరోగ్య పరిస్థితి విషమించడంతో 2024 ఫిబ్రవరి 5న మరణించాడు.

భారత సామాజిక ప్రజాస్వామ్య మూలస్థంభం "ఛత్రపతి సాహు మహారాజ్" మున్నూరుకాపు బందువులకు మన చరిత్ర నిర్మాతలను తెలుసుకోవాలిసిన అవసరామ్ ఉంది. చరిత్ర ను సృష్టించాలంటే మనకు 500 సవత్సరాల చరిత్ర తెలుసుకోవాలి అందులో భాగంగా మన కుల ఆత్మీయ బంధువు తహిసీల్దార్ ఇట్యాల వెంకట కిషన్ రాసిన మన కాపు కులానికి చెందిన సాహు మహారాజ్ చరిత్ర ను తెలుసుకుందాం.

భారత రిజర్వేషన్ల పితామహుడు.,బ్రాహ్మణ వ్యతిరేక ఉద్యమ నిర్మాత ఛత్రపతి సాహు మహారాజ్,భారత సామాజిక ప్రజాస్వామ్య మూలస్థంభం, భారతదేశ చరిత్రలో బహుజనులను బ్రాహ్మణుల పెత్తనం నుండి విముక్తి చేయటానికి సైద్ధాంతికంగా, పాలనపరంగా మహాత్మ జ్యోతిబా పూలే, ఛత్రపతి శివాజీల వారసుడిగా కృషి చేసి భవిష్యత్ భారతానికి సామాజిక న్యాయ-ప్రజాస్వామిక తాత్విక పునాదిని ఏర్పరచి ప్రజల రాజుగా మిగిలిపోయిన మహానీయుడు రాజర్షి "ఛత్రపతి సాహుమహారాజ్" 1874 జూన్ మహారాష్ట్రలో వెనుకబడిన తరగతుల (ఒబీసీ)కి చెంది, వ్యవసాయం చేసుకొని జీవించే "కున్బీ" కాపు కులం లో జన్మించారు. ఛత్రపతి శివాజీ స్థాపించిన మరాఠ సామ్రాజ్యంలోని కొల్హాపూర్ రాజ్యంలో వారసులు లేకుంటే నాల్గవ శివాజీ భార్య రాణి ఆనందబాయి తన బంధువుల అబ్బాయిని దత్తపుత్రుడిగా స్వీకరించి యశ్వంత్రావు ఘాట్గేకి ముద్దుగా 'సాహు' అని పేరు పెట్టుకుంటది. మూడేండ్లకే తల్లిని కోల్పోయిన సాహు, చిన్నతనమంతా ఆంగ్లేయ అధ్యాపకుల పర్యవేక్షణలో జరిగినందున ఆధునిక భావాలు పుణికి పుచ్చుకున్నాడు.
ఒక బ్రాహ్మణుడు సాహు కు వ్యతిరేకంగా పుట్టుకతోనే మనిషి కులం నిర్ణయించబడుతుందనీ రాజైనంత మాత్రాన, దత్తత వచ్చినంత మాత్రాన క్షత్రియుడిగా మారిపోడని వాదనకు దిగుతాడు. ఈ సంఘటన తో రాజు సాహు మహారాజ్, మహాత్మ జ్యోతిబాపూలే సత్యశోధక సమాజ్ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లే వారసత్వాన్ని ఎన్నుకోవడానికి కారణమైంది. మున్నూరు కాపు కులానికి చెందిన బాస్కర్రావు జాదవ్ అనే ఉద్యోగి సత్యశోధక్ సమాజ్' నడిపే బాధ్యతలు తీసుకొని 'మరాఠ దీనబంధు' పేరుతో పత్రికని నడిపించి సత్యశోధక సమాజ తాత్విక దక్పథాన్ని ప్రచారం చేయించిండు. ముస్లింలకు వాళ్ల మాతృ భాషలోనే పాఠశాలలు ప్రారంభమ య్యాయి.

ఆ తర్వాత కాలంలో కొంత మార్పు రాగానే కులపరమైన విద్యాసంస్థల ని రద్దు చేస్తూ అన్ని కులాలు, మతాల వారు కలిసిమెలిసి ఏ పాఠశాలలోనైనా, విద్యా సంస్థలోనైనా చదువొచ్చని ప్రకటన ఇచ్చింది సాహు ప్రభుత్వం. వ్యవసా యం ఇతర వత్తులు చేసే వయోజనుల కోసం రాత్రి పాఠశాలలు ఏర్పడ్డాయి. జులై 26, 1902 భారతదేశ చరిత్రలో ఒక చరిత్రాత్మక దినం. ఆ రోజు ఛత్రపతి సాహు మహారాజ్ ప్రభుత్వం, ప్రభుత్వోద్యోగాలన్నింటిలో వెనుకబడినవర్గాల వారికి 50శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ సంచలనాత్మక ఉత్తర్వులని జారీ చేసింది. వెనుకబడిన వర్గాలు అనగా బ్రాహ్మణ, ప్రభు, షెన్వీ, పార్శీ ఇతర అభివద్ధి చెందిన కులాలు మినహా మిగిలిన అన్ని కులాల వారు అంటరానివారి నుండి అన్ని మతాలలో వెనుకబడినవారు కూడా రిజర్వేషన్ కిందికే వస్తారు.
గ్రామ పరిపాలన రంగంలో వంశపారంపర్యంగా వచ్చే ముఖ్యులైన పటేల్ (పాటిల్), పట్వారీ (కులకర్ణి) వ్యవస్థని 1918లో రద్దు చేసిండు. ఉపాధ్యాయులు గా కూడా వారసత్వంగా పని చేయడాన్ని రద్దు చేసిండు. టీచర్ ట్రైనింగ్, పాటిల్ ట్రైనింగ్ స్కూల్స్ పెట్టించిండు. విద్యారంగంలో సాహు కషి కేవలం అక్షరాస్యతకే కాకుండా సంగీత, సాహిత్య, నాటక ప్రక్రియలన్నింటిని ప్రోత్సహించిండు. సాహు కాలంలో నాటక రంగం అభి వృద్ధి చెందింది. కొల్హాపూర్ జ్ఞాన సమాజ్, కిర్లోస్కర్ కం పెనీ, స్వదేశ్ - హితా చింతక్ వంటి నాటక సమాజాల కు ఉదారంగా విరాళాలిచ్చేవాడు. 1919, సెప్టెంబర్ 6న అంటరానితనం పాటించడం నేరమని ప్రభుత్వం ప్రకటన ఇచ్చింది. 1920 మే 3వ తేదిన వెట్టిచాకిరి వ్యవస్థని రద్దు చేస్తూ చట్టం చేశాడు. గ్రామీణ పరిపాలనలో కింది స్థాయి ముఖ్య ఉద్యోగాలైన 'తలాతీ' ( సుంకరి, గ్రామ రెవెన్యూ సహాయకులు) లు గా అస్పృశ్యులే ఉంటారు కాబట్టి వాళ్లందరికీ ఉద్యోగ నిర్వహణకు అవసరమైన శిక్షణనిచ్చేందుకు ట్రైనింగ్ స్కూల్స్ ప్రారంభించిండు. అంబేద్కర్ ఆస్పృశ్యుల హక్కుల సాధన కోసం ఆ పత్రికకి ఆర్థిక వనరులు సమకూర్చే బాధ్యతను తీసుకొని మొదట రూ.2500 ఇవ్వడంతో 'మూక్ నాయక్' పత్రిక ప్రారంభమైంది.1920 ఏప్రిల్ 15న నాసిక్లో అంబేద్కర్ ఆయన మిత్రులు అంటరాని వారి కోసం ఒక హాస్టల్ కట్టాలనుకుంటే ఆ కార్యక్రమ ప్రారంభోత్సవానికి హాజరై ఐదు వేల రూపాయలు ఇచ్చాడు సాహు. 1920లో అంబేద్కర్ ఇంగ్లాండ్ వెళ్లి చదువుకునేందుకు ఆర్థిక సహాయం చేశాడు. అంబేద్కర్ విదేశాల్లో ఉన్నంత కాలం 'మూక్ నాయక్' పత్రిక నిర్వహణకి ఆర్థిక సహాయం చేసిండు. పితస్వామ్య, కుల, మత వ్యవస్థల వల్ల స్త్రీల మీద జరుగుతున్న అమానుషాలని గ్రహించిన సాహు మొదట తన భార్య లక్ష్మీబాయికి యూరోపియన్ టీచర్ల ద్వారా ఆధునిక విద్యను చెప్పించిండు. కొల్హాపూర్ రాజారాం కాలేజీలో బాలికలకు ప్రత్యేక విభాగం ఏర్పరిచిండ్రు. వెనుకబడిన ఆడపిల్లలకు ఉచిత భోజన, వసతి సదుపాయాలు కల్పించిండ్రు. 1919 జూన్లో బాల్య వివాహాల రద్దు చట్టం వచ్చింది. పరిపాలనలో ప్రజలకు అర్థం కాని, ప్రజలకు ఇబ్బంది కల్గించే బ్రాహ్మణ గుమస్తాలు, పట్వారీలు వాడే మోడీ లిపిని పరిపాలన వ్యవహారాల్లో రద్దు చేస్తూ 1917 మార్చిలో నిర్ణయం తీసుకున్నాడు. కరువు వచ్చినపుడు రైతులకు అన్ని రకాల పన్నులను, రుణాలని మాఫీ చేసిండు. అప్పుల కింద రైతుల ఆస్తులని, పనిముట్లనీ, పశువులని బలవంతంగా జప్తు చేసే చర్యలను నిషేధిస్తూ 1894లోనే చట్టం చేసిండు. 1918లో తన రాజ్యంలో వడ్డీ వ్యాపారాన్ని పూర్తిగా నిషేధిస్తూ సహకార సంఘాలని ఏర్పాటు చేసిండు. రాధానగరి, పనాలా, కరవీర్, శిరోల్ వంటి ప్రాజెక్టుని నిర్మించిండు. 'కింగ్ ఎడ్వర్డ్ అగ్రికల్చరల్ ఇనిస్టిట్యూట్' ద్వారా రైతులకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేసిండు.

సాహు మహా రాజ్ ముంబాయిలో కార్మికుల ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ 'రష్యా, జర్మనీ, ఇంగ్లాండ్లలో వలే యుక్త వయసు వచ్చిన ప్రతి వ్యక్తికి ఓటు హక్కు ఉండాలి ' అన్నాడు. 1917 లో మరాఠ ఎడ్యుకేషన్ కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ ' నేనిక్కడికి ఒక మహారాజ్ గా రాలేదు ఒక సామాన్యుడిగా వచ్చాను. మీరు నన్ను మీలోని ఒక శ్రామికుడిగా , రైతుగా భావించవచ్చు. నా పూర్వీకులు ఇదే పని చేశారు ' అనడం సాహు మహారాజ్ ఎంతటి నిగర్వి , సామాన్య ప్రజలకు ఎంత దగ్గరగా చేరువయ్యాడో అర్థం చేసుకోవచ్చు. అందుకే ఒక అమెరికన్ చరిత్రకారుడు ఇలా అంటాడు ' సాదారణ రైతు కుటుంబానికి , వెనుకబడిన కులానికి చెందిన జ్యోతిబాపూలే సామాజిక ఉద్యమ కారుడు కావడంలో ఆశ్చర్యం లేదు. కానీ ఒక రాజు అయిన సాహు మహారాజ్ ఇంత నిబద్ధతతో సామాజిక ఉద్యమాలను నిర్వహించడం నిజంగా అరుదైన విషయం '. కేవలం మహారాష్ట్ర కే కాకుండా దక్షిణ భారతంలో జస్టీస్ పార్టీ ఉద్యమంతో పాటు భారతదేశం మొత్తం మీద ప్రభావం చూపిన సాహు మహారాజ్ మే 6 , 1922 న మరణించిండు . అతని మరణాంతరం అంత్యక్రియలు సైతం బ్రాహ్మణేతర పురోహితుల చేత జరిగాయి

సామాజిక సంస్కరణవాదులు - మున్నూరు కాపులు

నమ్మితే ప్రాణాలు ఇచ్చే వాడే మున్నూరు కాపు

నిజాయితీ కి మారు పేరు మున్నూరు కాపు

తెగిస్తే ప్రాణాలు తీసేవాడు మున్నూరు కాపు

మన రక్తం మారదు, ఆవేశం మారదు, పౌరుషం మారదు, మనల్ని నమ్మే వాడికి ప్రాణాలు ఫనంగ పెట్టి కాపాడే గుణం పోదు.ఈ లక్షణాలు ఉన్నవాడే మున్నూరు కాపు.

పౌరుషం, పరువు, ఆత్మగౌరవం అంటే బాంబే మున్నూరుకాపులను (మున్నురువార్ )చూసి మనం నేర్చుకోవాలిసిన అవసరం ఉంది తెలంగాణలో ప్రజా పోరాటం భూమి కోసం, భుక్తి కోసం,విముక్తి కోసం జరిగాయి నిజాం కాలంలో దుర్భరమైన కరువులు వ్యవసాయం కృంగదీయడం,మరోవైపు ఉద్యమం అణచివేత,యువతను లక్ష్యం గా చేసుకొవడం వల్ల, బాంబే కి వలస వెళ్లారు.

**'తల దించుకొని బ్రతుకుతే ధనవంతుడవుతావు,**

**పౌరుషం తో తలెత్తుకొని బ్రతికితే గొప్పవాడివవుతావు'**

కాబట్టి మున్నూరుకాపులు ఆత్మ గౌరవం పోగొట్టుకొని ఉండడం కన్నా వలస పోవడమే మంచిదని, బాంబే లోని కొలాబాకు 1800 సవంత్సరంలో వెళుతారు ఆతర్వాత బ్రిటిష్ ప్రభుత్వం ఉప్పు పొలాలు గా ఉన్న కామాఠిపుర ప్రాంతం లో కాలనీ నిర్మించుకోవడానికి అనుమతి ఇచ్చింది. మున్నూరుకాపుల కు చెమట విలువ తెలుసు కనుక కష్టపడి పెద్ద సివిల్ కంట్రాక్టర్ లుగా ఎదిగి సంక్షేమ కార్య క్రమాల కోసం సమాంతర ప్రభుత్వాన్ని నెలకొల్పి సంస్కరణ వాదులుగా పేరు సంపాదించారు. అంతేకాకుండా మరాఠీలతో మున్నూరుకాపులు

మమేకమైపోయారు. ముంబైతోపాటు మహారాష్ట్రలోని పలు రంగాల్లో తమదైన ముద్రను వేయగలిగారు. భవన నిర్మాణం, రాజకీయాలతోపాటు పలు రంగాల్లో రాణించారు. రాష్ట్ర రాజకీయాల్లో అనేక మంది మున్నూరుకాపులు క్రియాశీలక పాత్ర పోషించారు. రాష్ట్ర చరిత్రలో మున్నూరుకాపు వారికి ఓ ప్రత్యేకత ఉంది. ముఖ్యమంత్రి, స్పీకర్, ఎంపీ, ఎమ్మెల్యే, కార్పొరేటర్లతోపాటు మేయర్ల వరకు అనేక పదవులను అధిష్ఠించారు. ప్రజలకు ఆర్థిక తోడ్పాటు అందించారు దీనిఫలితంగా బ్రిటిష్ ప్రభుత్వం చే అనేక పురస్కారాలు పొందారు మున్నూరు కాపులు తమ జన్మ స్థలాన్ని వదిలినా తమ భాషా సంస్కృతి ని కాపాడుకున్నారు

హైద్రాబాద్ సంస్థానము లో నిజాం పాలనకు వ్యతిరేకంగా జరిగిన ఆంధ్రోద్యమం, గ్రందాలలోద్యమం నకు సారథ్యం వహించిన మాడపాటి హనుమంత రావు కు నైతిక మద్దతు గ తెలుగు సమాచార పత్రిక ఎడిటర్ శంకర్ రావు పర్శ అనేక అర్టికల్స్ ప్రచురించి ఉద్యమానికి మద్ధతును ఇచ్చారు ఈ పత్రిక ను అమెరికా ఆస్ట్రేలియా ఇండొనేషయా మరియు బర్మా దేశాలకు పంపించేవారు ఆయా ప్రాంతాలల్లో మంచి ఆదరణ లభించింది, హైదరాబాద్ విమోచన ఉద్యమానికి మున్నూరుకాపులు భావజాల వ్యాప్తి చేయడమే కాకుండా ఆర్థికంగా ఉద్యమానికి 1500 రూపాయలు ఆర్థిక సహకారం అందించారు పర్షా పిలుపు మేరకు ఆస్ట్రేలియా బర్మా నుంచి ఆర్థిక సహాయం అందించారని మాడపాటి హనుమంత రావు,కొండా వెంకట రంగారెడ్డి తమ స్వీయ చరిత్రలో తెలిపారు డాక్టర్ బి ఆర్ అంబెడ్కర్ జరిపే పోరాటానికి శంకర్ రావు పర్శ ,నాగుసాయాజి లక్ష్మణ్ జయకారడి లింగు మొదలైన నేతలు ఆర్థిక సహాయం అందించడమే కాకుండ అంబెడ్కర్ తో కలిసి గాంధీ ని అనేక సార్లు కలిసి ఉద్యమంలో పాల్గొన్నారు

బ్రిటిష్ ప్రభుత్వం నకు వ్యతిరేకంగా మహారాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి సాంబశివ కన్నం వార్ శాసనసభ తొలిస్పీకర్ సయాజీ శీలం,పరుశ రాం పుప్పాల క్విట్ ఇండియా ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు గాంధీ తో కలిసి ఉద్యమం చేసి 1941 నుంచి 1945 వరకు జైలు జీవితం గడిపారు దాద్రా విముక్తి పోరాటం,గోవా విముక్తి పోరాటం లో కూడా చురుకుగా పాలుగోన్నారు కన్నం వార్ 1938 లో మహారాష్ట్ర కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైనారు మున్నూరుకాపు ముద్దుబిడ్డ కన్నం వార్ 1952 లోనే పార్లమెంట్ సభ్యునిగా 1963 లో మహారాష్ట్ర రెండవ ముఖ్యమంత్రి సాంబశివ కన్నం వార్ ఎన్నికై ఒక సంవంత్సరం తర్వాత అనారోగ్య కారణాల వల్ల మరణించారు

తొలిస్పీకర్గా సయాజీ శీలం దేశంలోనే అత్యంత ప్రాముఖ్యతగల రాష్ట్రాల్లో ఒకౖైెన మహారాష్ట్ర శాసనసభ కు పనిచేశారు.మున్నూరుకాపు కీర్తి పతాకాన్ని మరాఠ గడ్డపై ఆవిష్కరించారు విద్యా సంస్థల నిర్వాహణలో, వైద్య శిబిరాల ఏర్పాటులో సయాజీ చురుకైన పాత్ర పోషించారు. తెలుగు మిత్ర అనే అనే పత్రిక ను మరాఠి భాషలో నిర్వహించి వెనుకబడిన వర్గాల కోసం కృషి చేశారు. సయాజీ శీలం బాంబే స్టేట్ స్పీకర్గా 21 నవబంర్ 1956 నుంచి 1960వరకు పనిచేశారు. తర్వాత పాండిచ్చేరికి లెఫ్టినెంట్ గవర్నర్గా పదవీ భాద్యతలను చేపట్టారు. నేటితరం మన

నాయకులకు ఆదర్శంగా తీసుకోని రాజ్యాధికారం వైపు తమ ఉద్యమాలను నిర్వహించాలి

**మహాత్మ జ్యోతిభాపూలే**

మూడు వందల ఏండ్ల కింద బొంబాయి నిర్మాణం కోసం వలస వెల్లిన తెలంగాణ మున్నూరు కాపులు వారి కష్టపడే తత్వం , విశ్వసనీయత , నిజాయితీ , నైపుణ్యమైన పని విధానంతో కూలీల నుండి , సూపర్వైజర్లుగా , కాంట్రాక్టర్ లుగా నవ భారత ఆర్థిక రాజధాని ముంబాయి ని నిర్మించింన్రు. ఆ ఎదిగే క్రమంలో తెలంగాణాలోని తమ మూలాలని కాపాడుకుంటూనే మహారాష్ట్ర నేటివిటీ , భాష , సంస్కృతిలో కలిసిపోయి మహారాష్ట్ర ని స్వంతం చేసుకున్నరు. అక్కడి సంస్కృతి ప్రకారం పేరు పెట్టుకున్నరు. తండ్రి పేరు ముందు పెట్టుకున్నరు. తమ ఇంటి పేరు చివరలో మరాఠి భాషలోని "వార్ " ని కలుపుకున్నరు. ప్రగతిశీలమైన , హేతుబద్ధమైన ప్రతి ఆలోచననీ స్వీకరించింన్రు. ఆచరించింన్రు. ఆ క్రమంలో... మహాత్మా జ్యోతీబాపూలే 24 సెప్టెంబర్ ,1873 రోజున పూణే లో "సత్యా శోధక్ సమాజ్ " ని స్థాపించిండు. ఈ సభకి ముంబాయి నుండి రామయ్య వెంకయ్య అయ్యావారు (శ్రీ వైష్ణవ), వొడ్నాల నర్సింగారావు , జాయ ఎల్లప్పలింగు (మున్నూరుకాపు ), వ్యంకు బాలాజీ కాలేవర్ (వంజరి ) తో పాటు తెలుగు కాంట్రాక్టరులు హాజరైనరు. ఈ సమాజములో 1/3 వంతు మంది మున్నూరుకాపులే. మాలి వ్యవసాయ కుటుంబానికి చెందిన మహాత్మ జ్యోతి బాపూలేని మున్నూరు కాపులు రక్తసంబంధం లో కలిసిపోయారు. తోట బలిజ అనగా మాలి-ఫూల్ మాలీలు మున్నూరుకాపుల కులవృత్తి పేరుని తోట బలిజ గా భావించేడివారు. పూర్వం అనేక కుటుంబాలు ఇదే ఇంటి పేరుని తగిలించుకునే వారు. అందుకే మున్నూరుకాపులలో తోట ,ఆకుల ,పద్మం , బీరం అనే ఇంటి పేరు కలవారే అత్యధికులు. మున్నూరు కాపు మహానీయుడు, తెలంగాణ పూలే బొజ్జం నర్సింహులు మొదటి జాతీయ బీసీ కమీషన్ , కాకా కాలేల్కర్ కమీషన్ కి రాష్ట్ర కమిటీ సభ్యునిగా ఎన్నికై ,కమిటీకి రిప్రజెంట్ చేస్తూ కేవలం వ్యవసాయం మాత్రమే వృత్తిగా గల వ్యవసాయ కులాలైన కర్ణాటకలోని వక్కలిగలు , మహారాష్ట్రలోని కున్బీలు , మాలీలు తెలంగాణాలోని మున్నూరు కాపులు వెనుకబడిన కులాలని నివేధించిండు. ముంబాయిలోని మున్నూరుకాపు నాయకుడు ఆత్మారామ్ అంధ్యాల్ వారి ఇండ్లలోని పాత సామాగ్రిపైన ఫూల్ మాలి పేర్లు చెక్కి ఉన్నట్లు పేర్కొన్నాడు. సహసిద్ధంగానే మున్నూరుకాపులకు కులాభిమానం మెండుగా ఉండేది. మున్నూరుకాపు కులములోని మొదటి తరం నాయకులైన జగిత్యాల్ దగ్గరి పొలాస రాజన్న లింగూ మహాత్మా జ్యోతి బాపులే కి అత్యంత సహచరుడు. సత్యశోధక్ సమాజ్ లీగల్ అడ్వైసర్ గా ఎన్నికయిండు. మహాత్మా జ్యోతి బాపులే కి వ్యతిరేకంగా ఇబ్బందిపెట్టే కేసులు ,తగాధాలని పరిష్కరించేవాడు. ఈ విధంగా ఆర్థికంగా,నైతికంగా , సంఖ్యాపరంగా ,సమావేశాలపరంగా ఆచరణ పరంగా మహాత్మా జ్యోతీబాపులే కి వెన్నుదన్నుగా మున్నూరుకాపు సమాజం నిలిచింది. అడ్వకేట్ కృష్ణారావు అర్జున్ కేలూస్కర్ మాటల్లో " నాకు మహాత్మా జ్యోతీ బాపులే దర్శనభాగ్యం 1873 లో మొదటిసారి లభించింది. అది ఎక్కడ చోటు చేసుకున్నదో తెలుసా ? స్వయం సుప్రసిద్ధ తెలుగు కాంట్రాక్టుదారుడైన నాగు సాయాజీ (మున్నూరుకాపు ) నివశించే తాడుదేవ్ లోని పెద్ద భవంతిలో . అక్కడికి ఫూలే స్వామి రామయ్యా వారి పరిచయం ద్వారా రావడం జరిగింది. అక్కడ ఎంతో అతి ముఖ్యమైన మండలి సభ్యుల సభ ఏర్పాటు చేసుకున్నరు. అధ్యక్ష స్థానములో రావు బహద్దూరు నారాయణ్ మేఘాజి లోఖాండే ( పూలే

శిష్యుడు, తొలి తరం భారత కార్మికోద్యమ నాయకుడు , ఆదివారం సెలవు కి కారకుడు) కూర్చున్నడు. మహాత్మాఫూలే ఆ సభలో తన “రైతుల కన్నీరు “ పేరుతోనున్న లేఖను చదివాడు.అందులోని పూర్తి సారాంశం నాకు ఇప్పుడు జ్ఞాపకం రావడం లేదు. కానీ గ్రామ గ్రామాన బ్రాహ్మణ కులకర్ణీలు, వకీళ్ళు, ఉపాధ్యాయ జోషీలు రైతులను నానారకాలుగా ఎలా పీడించే వారో వర్ణించే మాటలు మాత్రం అతి ఎక్కువగా జ్ఞాపకం ఉన్నవి. మహాత్ముడి వాణి మధురమైనది . గొంతు గంభీరమైనది. ఆవేశపూరితముగా ఉండేది. ఆయన ఆ వ్యాసాన్ని ఎంతో ఉత్తమ రీతిలో చదివిండు. అది నేరుగా రైతుల కన్నీటికి కారకులైన ప్రతి ఒక్క దోపిడిని నిలదీసింది. అలాంటి భావనలనే శ్రోతలు వ్యక్తపరిచారు.ఆ వ్యాసాన్ని ముద్రించడానికి నాగు సాయాజీ గారు వెంటనే డబ్బు అందచేసిండు . ( ఈ వ్యాసమే తర్వాతి కాలములో విస్తృతమై , మరిన్ని వ్యాసాలు కలిసి “ సేద్యగాడి చెర్నాకోల “గా వచ్చింది. సత్య శోధక్ సమాజ్ స్థాపనకి ముందు నుండే మహాత్మా జ్యోతి బాపులేకి తన సామాజిక సంస్కరణోద్యమ మొదలుపెట్టినప్పటి నుండే ముంబాయిలో మున్నూరుకాపులతో కుటుంబ సంబంధాలే ఉన్నాయి.“ జ్యోతీ బాపులే బొంబాయిలో సత్య శోధక్ సమాజ్ శాఖ స్థాపన కోసం లేఖ రాసిండు.వెంటనే ముంబాయిలో రామయ్య వెంకయ్య అయ్యవారు (శ్రీవైష్ణవ), వొడ్నాల నర్సింగా రావు , జాయ ఎల్లప్పలింగు (మున్నూరుకాపు ), వ్యంకు బాలాజీ కాలేవర్ (వంజరి ) సభ్యులుగా శాఖ ప్రారంభమై ఎన్నో సాంఘీక సంస్కరణ కార్యక్రమాలు తీసుకున్నారు. 24 సెప్టెంబర్ ,1876 న సంఘానికి ఆర్థిక సహాయం చేసిన వారి ,సంఘాన్ని నడిపిస్తున్న వారి లిస్ట్ ని విడుదల చేసింద్రు. ఆ విడుదల చేసిన లిస్టు లో 19 మందికి 8 మంది మున్నూరుకాపులే. సభ్యులలో వెంకయ్య అయ్యవారు(శ్రీ వైష్ణవ ) 17 రూపాయలు ఇస్తే , మున్నూరుకాపులైన జాయ కారాడి లింగు 11 , జాయా నాగు పర్బాజీ 10 , వొడ్నాల నర్సింగారావు 05, కొర్ప బాపూజీ వీరప్ప 05, పత్తి వీరప్ప 05, రావు సాహెబ్ నాగు సాయాజీ - 10 , రాజన్న సాహేబ్ - 05, జీలకర్ర రాజన్న - 02 రూపాయలు ఇచ్చింద్రు. మహాత్మా జ్యోతిబాపులే సామాజిక న్యాయ కార్యరంగములో సహ భాగస్వామి గా పని చేసిండు. మున్నూరు కాపు అయిన జాయా ఎల్లప్ప లింగు సత్యశోధక్ సమాజ్ లో పని చేయక ముందు ప్రతి దీపావళి పండుగకి బ్రాహ్మణులకి భోజనాలు , దక్షిణ విరాళాలు ఇస్తుండేవాడు. సత్యశోధక్ సమాజ్ లో పని చేయడం మొదలు పెట్టినంక ఆ పద్ధతిని మానేసి సమాజ్ సభ్యులలోని పిల్లలలో ఎవరైన మెట్రిక్యులేషన్ పాసైతే బంగారు పతకాలు ఇవ్వడం మొదలు పెట్టిండు. కేవలం బ్రాహ్మణులకు భోజనాలు పెడితేనే దక్షిణలు సమర్పించుకుంటేనే సామాజిక కార్యంగా , పరోపకారంగా , గొప్ప ధానధర్మాలుగా భావిస్తున్న సమాజానికి సత్య శోధక్ సమాజాన్ని నడిపిస్తున్న మున్నూరుకాపులు కొత్త తొవ్వ జూపింద్రు. బడుగులకు విద్యనందించడం , అనాధలకు నిరాధరులకు ఆశ్రయం కల్పించడం లాంటి సంఘ సంస్కరణ పనులు మొదలు పెట్టింద్రు. మరో మున్నూరు కాపు జాయా కారాడి లింగు ప్రతి ఏట 25 రూపాయలు చదువుకునే శూద్ర అనాధ పిల్లలకు స్కాలర్ షిప్ గా ఇవ్వడం మొదలు పెట్టిండు. దాని కోసం శాశ్వత ఫండ్ ఏర్పాటు చేసిండు. ఆ ఫండ్ నుండే సత్య శోధక్ సమాజ్ సభ్యుడైన సత్వాజీ భోంగ్లే కుటుంబానికి ఆర్థిక సహాయం చేసింద్రు. సత్వాజీకి అంధురాలైన భార్య ఇద్దరు పిల్లలు ఉండేవారు. కడు పేదవాడైన ఆయన మరణానంతరం ఆయన పిల్లల దుస్థితిని గమనించి ఆయన పిల్లలకు విద్యాబ్యాసం చేయించాలని నిర్ణయించింద్రు. ఎంత వరకు ఆ పిల్లలు విద్యాబ్యాసం చేయగలరో అంతవరకు నెలకి రెండు రూపాయల చొప్పున మార్చి 1,1876 నుండి సత్యశోధక్ సమాజం బాధ్యత తీసుకొని అందించడం జరుగుతుందని నిర్ణయించింద్రు. సత్య శోధక సమాజ్ స్థాపించిన తర్వాత పూలే

మహాత్ముడు  సమాజ్ ప్రచారం కోసం అనేక ప్రాంతాలలో పర్యటించిండు. 1874 లో బొంబాయి నివాస మండలి వారు ఆహ్వానించిండ్రు. ఆ సంధర్భంగా జాయా కారాడి లింగూ మరియు వొడ్నాల నర్సింగారావులు సన్మానార్ధం , సమాజ్  పోషణార్ధం పుష్కలంగా ధన సహాయం చేసిండ్రు. తమ వంతు పాత్ర నిర్వహించిండ్రు. మహాత్మ జ్యో తిబాపూలే ఎపుడు ముంబాయికి వచ్చిన జాయా కారాడీ లింగూ ఇంటిలో ఉండేవాడు. జాయా కారాడి లింగూ మరియు తన బంధువులైన ఎల్లప్ప , వెంకయ్య బంధువుల పిల్లలను మరియు  తన పిల్లలని మహాత్మ జ్యోతి బాపూలే పూణే లో తన ఇంటిలో నడిపిస్తున్న హాస్టల్ లోనే ఉంచి చదివించిండు. ఆ తర్వాత అటువంటి హాస్టల్ లను ముంబాయిలో మున్నూరు కాపు సత్తు లక్ష్మణ్ మల్కు సహాయంతో జనవరి 1916న  మరో మున్నూరు కాపు మల్డొడ్డి శివయ్య భూమయ్య ఇంట్లో ప్రారంభించడం జరిగింది.

జాయా ఎల్లప్ప లింగూ తన బంధువైన జాయా కరాడి లింగూ మరియు వొడ్నాల నర్సింగారావు ల సాయంతో "సెకండరీ గ్రేడ్ ఆంగ్లో వర్నర్ స్కూల్స్ " ని " తెలుగు మరాఠీ " స్కూల్స్ ని స్థాపించిండ్రు. గ్రంధాలయాలని ప్రారంభించిండ్రు. ఈ దేశంలో తొలిసారిగా తమ ప్రాంతంలో ఉన్న తమ కుల ఏడు దేవాలయాలలో 1930 నాటికే అస్పృశ్యులకు దేవాలయ ప్రవేశ తీర్మానం చేసి , 1932 అక్టోబర్ 2 నాటికే చారిత్రాత్మకంగా ప్రవేశం కల్పించిండ్రు. మద్యపాన నిషేధం , బాల్య వివాహాల నిషేధం లాంటి దురలవాట్ల నిర్మూలనతో పాటు అనేక ఆధునిక ఆలోచనలు చేసిండ్రు. ఆచరించిండ్రు.

మున్నూరుకాపు మహాసభ -బొజ్జం నర్సిములు

మహారాష్ట్రలో సత్య శోధక్ సమాజంలో పని చేస్తూ సాంఘీక సంస్కరణోద్యమంలో ముఖ్య భాగస్వామ్యులైన మున్నూరు కాపుల పని విధానం  మరియు ఆ మహాత్మ జ్యోతి బాపూలే ప్రభావం తెలంగాణా (నిజాం హైదరాబాద్ లోని ) మున్నూరు కాపులపై పడింది. తుంగా బాలకిష్టయ్య ,పోస్ట్ ఆఫీసు వెంకటస్వామి , టీ.ఆగయ్య మరియు  బొజ్జమ్ నర్సింహులు  వీధి వీధి తిరిగి మున్నూరుకాపు పురోభివృద్ధికై కారణములు అన్వేషించి ,కులానికి సరియైన పేరు కోసం అభిప్రాయములు సేకరించిండ్రు.  అందరి ఏకీభావముతో 11-08-1931 నా ఫీల్ఖానాలో సురవరం ప్రతాపరెడ్డి ( గెస్ట్ ) గారి అధ్యక్షతన ఒక బ్రహ్మండమైన సభ జరిగింది. బొంబాయిలోని మన  మున్నూరుకాపు వారు వారితో సంబంధ బాంధవ్యముల నెలకొల్పుకును ఉద్దేశ్యముతో , ఈ సభలలో పాల్గొని ,తమ అమూల్య అభిప్రాయములు  వెలిబుచ్చిండ్రు. దీనికి ముందు పరిస్థితి " మున్నూరుకాపులు తాగుడుకు విపరీతంగా అలవాటుపడిపోయిండ్రు.బాల్యవివాహాల వల్ల జాతి మొత్తం చైతన్యరాహిత్యమై నిర్వీర్యమైపోయింది.విద్యా ఆమడ దూరం పారిపోయింది.పండుగలకు పబ్బాలకు అర్ధములేని ఖర్చులు విపరీతంగా పెరిగిపోయినవి. " ఈ పరిస్థితిని గుర్తించి కొందరు నవయువకులు కులం పేరిట సంఘటితమైతే తప్ప ,ఒక సంఘమేర్పర్చుకొని కొన్ని నియమాలకనుగుణంగా పోతే తప్ప జాతిని కాపాడుకోలేమని తమ వృత్తి ఐన తోట బలిజ వృత్తి పేరుతో "తోటబలిజ సంఘం " ని నెలకొల్పుకున్నరు.ఈ తోట బలిజ ( ఫూల్ - మాలీ ) పేరు వెనుకాల తమ కుల వృత్తితో పాటు సత్య శోధక్ సమాజ్ ప్రభావం ఉండి ఉంటది.  గాదే బుద్ధన్న ,పెద్ధి లక్ష్మయ్య, అమిదాల వెంకన్న గార్లు ఈ సంఘం పేరుతో సాంఘీక సంస్కరణలను అమలు చేసి విశేషంగా కృషి చేసిండ్రు.  వీరి మరణానంతరం సంఘ బాధ్యత పద్మం ముకుందయ్య గారు తమ భుజ స్కంధాల మీదేసుకొని చక్కగా నిర్వహించిండ్రు. బాల్య వివాహాలని తొలగించాలని ఈ సంఘం బాలికల వివాహ వయసుని హెచ్చించింది. వివాహాలలో

దుబారా ఖర్చుని తొలగించడానికి వివాహక్రతువునంతా ఒకే రోజులో జరిపించాలని ప్రకటించింది. కులములోని శైవ (విభూధీదారులు ), వైష్ణవ (తిరుమనధారులు ) పద్ధతుల పాటించే వారి మధ్య వివాహ సంబంధాలని ఏర్పాటు చేసింది. అంటే కాక పండుగలు పబ్బాలప్పుడు అథితులకు మధ్యమాంసాలని ఇచ్చే సంధర్బములో వాటిని ముట్టుకోబోమని సంఘ సభ్యులు వెయ్యి మంది అలా రాసి ఇచ్చింర్రు. హైదరాబాద్ ,సికింద్రాబాద్ లలో నివశిస్తున్న మున్నూరుకాపు యువకులు అనేక మంది ఈ సంఘములో పని చేసి తమ కులం యొక్క అభివృద్ధికి విశేషంగా కృషి చేసింర్రు. గిరి పెంటయ్య , గిరి విశ్వనాధం , పూజారి శ్రీనివాసారావు. బర్మ నారాయణస్వామి, రామగిరి వరధారాజులు , పుప్పాల పాపయ్య, కామిశెట్టి నర్సింహులు, మిట్ట లక్ష్మినర్సయ్య...., తమ కులాన్ని సంస్కరించడములో విశేషంగా పాటుపడ్డరు. వీరిలో చాలా మంది శాఖాహారులు.

వీరు మూసి నది దగ్గరలోని జియారుగూడెములోని కంసాలుల ఆధీనములోనున్న ధూపదీప నైవేధ్యములకు నోచుకోకుండా ఉన్న దేవాలయ నిర్వహణ భారాన్ని తమ భుజాల మీదేసుకున్నరు. తమ కులం వారి వద్ధనుండి చందాలు విరాళాలు సేకరించి నిత్య పూజా పురస్కారాలని అమలుపరిచారు. ఈ విషయములో శ్రీపతి రంగయ్య ,గుమ్మళ్ళ నారాయణస్వామి ,కీసరి సత్తయ్య ,సింగంశెట్టి వెంకటస్వామి గార్లు ఎంతగానో కృషి చేసింర్రు. విశాలమైన ఈ దేవాలయ ఆవరణలో వేల మందితో సమావేశాలు జరిగేవి. కుల విధ్యార్థుల కోసం ఒక పాఠశాలని ప్రారంభించే ప్రయత్నం జరిగింది. ఐతే ఆ ప్రయత్నం విజయవంతం కాలేదు. మొత్తానికి ఈ దేవాలయం మున్నూరుకాపుల ఉద్యమ కేంద్రమయింది. ఐతే సంఘ కార్యకర్తలు వ్యవసాయ మధ్య తరగతి కుటుంబీకులు ఆర్థికంగా లేకపోవడం, విద్యాభ్యాసం అంతా మాత్రమే ఉండడం వల్ల కార్యకర్తలు పెరగలేదు. అందువల్ల విద్యవ్యాప్తి కోసం స్కాలర్షిప్స్ ఇవ్వాల్సి వచ్చింది.ప్రతి జిల్లా తాలుకాలలో తోటబలిజ సంఘాల్ని ఏర్పాటు చేయాల్సి వచ్చింది. పొన్నాల అంతయ్య, బీరం రాందాస్, వేముల కిష్టాన్న, అన్నం రత్నయ్య, అమరం రాజయ్య, చుక్క రాజన్న , మూల గౌరయ్య లాంటివారు ఆర్థిక సహాయం చేసింర్రు. బాదే రామన్న 10000 రూపాయలతో 108 మంది బీదవారికి వివాహాలు జరిపించిండు. తొలి ద్వితీయ సమ్మేళనాలకు నిజాం రాష్ట్రములోని అనేక మంది హాజరయింర్రు.మహారాష్ట్రలో ఆర్థికంగా స్థిరపడిన రెండు వందల ఏండ్ల కింద వలస పోయిన కానీ మధ్య మధ్య వస్తూ పోతున్న బొంబాయి రాష్ట్ర మున్నూరుకాపులతో సత్సంబంధాలు పెట్టుకోవాలి వారిని ఇటువంటి సమావేశాలకి ఆహ్వానించాలని నిర్ణయించుకున్నారు. 1922 లో పద్మం ముకుందయ్య ,కీసరి సత్తయ్య గార్లు ఆలోచించి కులానికి పేరుని అందరి ఆమోదయోగ్యం అయ్యే విధంగా " తోటబలిజ నామకరణ మహోత్సవం" పేరిట కార్యక్రమం చేయ నిర్ణయించింర్రు. ఈ కార్యక్రమములో మొదట మహారాష్ట్ర మున్నూరుకాపు మహానీయులు మహాత్మా జ్యోతిబాపులే కి కుడి భుజంగా ఉండి సంఘ సంస్కరణలో పాలు పంచుకున్న సాయాజీ నాగోజీరావు గారికి నివాళులర్పించే క్రమములో జరిగిన చర్చలో నరహరి పటేల్ గారి అధ్భుతమైన ప్రసంగానికి అందరూ ముగ్దులైపోయింర్రు. తెలంగాణ నుండి మహారాష్ట్ర , గుజరాత్ , మధ్య ప్రదేశ్ , కరాచీ (ప్రస్తుత పాకిస్తాన్ )వరకు మున్నూరుకాపులుగా పిలవబడుతున్న మనము అదే పేరుతో కొనసాగాలి. తోటబలిజలుగా కేవలం వృత్తి పేరిటనే కొనసాగడం సమంజసం కాదని చేసిన వాదనతో తోటబలిజ అనే పేరు క్రమ క్రమంగా అంతర్థానమయింది. ఈ సందేహాలని , సంఘర్షణని తొలగించేందుకు బొజ్జమ్ నర్సింహులు గారి నేతృత్వములో 1.08. 1931 లో పీల్ఖానలోని ఆంజనేయస్వామి దేవాలయములో సురవరం

ప్రతాపరెడ్డి గారిని అధ్యక్షులుగా పిలిచి 600 మందిని సమావేశపరచి అప్పటికే ప్రచారములోనున్న "మున్నీరుకాపు " పేరునే నిర్ణయించింద్రు. ఈ సమావేశానికి మహారాష్ట్ర ప్రముఖులు ఉత్సాహంగా హాజరయింద్రు. ఐతే ఈ మున్నీరుకాపు అప్పటికే నిజాం ప్రభుత్వము చేత ప్రకటితమై , మహారాష్ట్రలో మున్నూరు గా పిలవబడడముతో అదే వాడుకమయింది. ఆ తర్వాత కాలంలో మున్నూరు కాపులు తెలంగాణాలో విద్య కొరకు హాస్టల్సు మొదలు రెగ్యులర్ గా జిల్లా , రాష్ట్ర , జాతీయ మున్నూరు కాపు మహా సభలని నిర్వహిస్తూ పేరుకే కుల సంఘం కానీ ఆలోచనలలో తీర్మానాలలో, పని విధానంలో ఒక జాతీయ సంఘంగా పని చేసుకుంటూ ముందుకు పోయింది. కుల సంఘమే అయి ఉండి కులాంతర వివాహాలు చేసుకోవాలని తీర్మానించింది. అస్పృశ్యత కొనసాగినట్లైతే బాబా సాహెబ్ అంబేడ్కర్ నాయకత్వంలో దళితులందరు వేరే మతంలోకి పోయే అవకాశం ఉంటుందని సవర్ణులని దళితుల పట్ల మానవీయ కోణంతో మెలగాలని కోరింది. విద్యను ప్రోత్సహించింది. మూఢ నమ్మకాలని , దురాచారాలని వ్యతిరేకించింది. కానీ బొజ్జం నర్సింహులు గారు చనిపోయిన తర్వాత సంఘంలో నిశ్శబ్దం ఏర్పడింది. 200 ఏండ్లు వెనక్కు వెల్లింది.
మహారాష్ట్రలో మాత్రం మహాత్మ జ్యోతి బాపూలే సంఘ సంస్కరణోద్యమాన్ని, సామాజిక పరివర్తనని అందిపుచ్చుకున్న ముందుకు నడిపించిన మున్నూరు కాపులు తెలంగాణ గౌ. ముఖ్యమంత్రి , శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు ఉద్యమ కాలంలో చెప్పినట్లు " తెలంగాణ నుండి వలస పోయిన మారుతీరావు కన్నం వార్ (కరీంనగర్ జిల్లా ) మహారాష్ట్రలో రెండో సీఎమ్ అయిండు. కానీ ఆంధ్రలో కలిసిన ఇరవై ఏండ్లకు కూడా తెలంగాణ వాడు ముఖ్యమంత్రి కాలేదు " కన్నం వార్ మున్నూరు కాపు బిడ్డ. అలాగే ముంబాయి ఫస్ట్ స్పీకర్ సయాజీరావు శీలం మున్నూరు కాపు. స్వాతంత్రనంతర కాలంలోనే ముంబాయి మేయర్ , నిజామాబాద్ పూర్వీకుడు పుప్పాల నర్సింగారావు మున్నూరు కాపు. మహారాష్ట్ర మాత్రమే కాదు నవ భారత నిర్మాణంలో మున్నూరు కాపుల పాత్ర , చరిత్ర చాలా చారిత్రాత్మకమైనది. సామాజిక పరివర్తన ద్వారా రాజ్యాధికారం సాధించునని ఈ దేశంలో పూలేయిజం అంటూ ఒకటుందని , సమాజాన్ని సంస్కరణల భాటలో నడిపిస్తే ఫలితముంటదనీ చరిత్రలో మహారాష్ట్ర మున్నూరు కాపులు నిరూపించింద్రు.

బీసీ రేజర్వేషన్లు: 1956 - 1972 మధ్య పుంజాల శివశంకర్ గారి కృషి

శివశంకర్ గారి మాటల్లో:
1952 లో నేను ఇంకో ఇద్దరినీ తీసుకుని అప్పటి ముఖ్య మంత్రి బూరుగుల రామకృష్ణయ్య గారి దగ్గరికి పోయి, బాక్వార్డ్ క్లాస్(బీసీ) లిస్ట్ తయారు చేపించమని రిక్వెస్ట్ చేసినాము. కానీ ఆయన దానిని పట్టించుకోలేదు.
1955 కాకా కళేల్కర్ కమిషన్ వచ్చిన తరువాత దాని అంశములతో లిస్ట్ ప్రిపేర్ చెయ్యడానికి మమ్ముల్ని పిలిచి మమ్ములని అధికారులతో కూర్చొని లిస్ట్ తయారు చెయ్యమన్నడు. దాని ప్రకారము బాక్క్వర్డ్ క్లాస్ లిస్ట్ చెయ్యడము జరిగింది.
కానీ ఆ లిస్ట్ ని 1956 లో హై కోర్ట్ కొట్టేసింది. దీనికి కారణమూ అప్పటి ముఖ్య మంత్రి నీలం సంజీవ్ రెడ్డి రిజర్వేషన్స్ కి కిలాఫ్(వ్యతిరేకి) కాబట్టి, కోర్ట్ లో అప్పీల్ సక్కగ చెయ్యక పోవడము.
మేము మల్ల 1960 లో దామోదరం సంజీవయ్య గారు ముఖ్య మంత్రి అయినప్పుడు ఆయనను కలిసి తిరిగి బీసీ లిస్ట్ ఆర్డర్స్ ఇష్యూ చేపించుకున్నాము.

1962 లో నీలం సంజీవ్ రెడ్డి ముఖ్య మంత్రి అయ్యి 20 ఫిబ్రవరి 1964 లో పదవి వదిలే ముందు మొత్తము బీసీ లిస్ట్ ని G.O. MS.No.301, Education, dated 3rd February 1964 ద్వారా మల్ల తీసేసినడు.
ఈ మధ్యలో హై కోర్ట్ బీసీ లకి మెడికల్ కాలెజిలల్లో రేజర్వేషన్ ఇవ్వరాదు అని దాని సంబంధిత G.O.Ms.No.1886, Health dated 21st June 1963 ని కొట్టేసింది.

అతని ప్లేస్ లో 1964 లో బ్రహ్మానంద రెడ్డి ముఖ్య మంత్రి అయ్యినప్పుడు మేము ఆయనను కలిసినము. ఆయన కాబినెట్ లో మంత్రి గ ఉన్న జేపీ నర్సింగ్ రావు గారుమాకు సహాయము చెయ్యడముతో మల్ల బీసీ లిస్ట్ కొత్త ఆర్డర్స్ రిలీజ్ అయ్యినయి. ఈ ఆర్డర్స్ ని మళ్లీ 1966లో హైకోర్టు కొట్టివేసింది.

నేను చాలా సార్లు ఇండివిడ్యువల్ గా మరియు జేపీ నర్సింగ్ రావు గారి తో బ్రహ్మానంద రెడ్డి గారిని కలిసి రిక్వెస్ట్ చెయ్యగా ఆయన బీసీ లిస్ట్ తయారు చెయ్యమని కొన్ని నియమావళులు ఇస్తూ ఒక కాబినెట్ సబ్ కమిటీ ని వేసింద్రు. దానికి నన్ను లీగల్ ఇంకా టెక్నికల్ అడ్వైసర్ గా స్పెషల్ ఇన్వైటి గా పేర్కొన్నారు.
తర్జన భర్జన తరువాత ఆంధ్ర బీసీ లిస్ట్ లో ఉన్న 86, తెలంగాణ లో ఉన్న 60, మొత్తము 146, లిస్ట్ ని 112, కి కుదించి 4, జులై 1966, న గవర్నమెంట్ కి అందిస్తే G.O.Ms.No.1880, Education, dated 29th July 1966, ద్వారా గవర్నమెంట్ మేము తయారు చేసిన లిస్ట్ ని రిలీజ్ చేసింది.
ఈ లిస్ట్ కి విరుద్ధముగా హై కోర్ట్ లో రిట్ పెటిషన్స్ వెయ్యడముతో కోర్ట్ ఈ G.O. ని కొట్టివేస్తూ ప్రొఫెషనల్ కాలేజీలల్లో రిజర్వేషన్స్ ఇవ్వడానికి వీలు లేదు అని హై కోర్ట్ ఆర్డర్ పాస్ చేయగా సుప్రీమ్ కోర్ట్ ఆ ఆర్డర్ ని అప్హెల్డ్ చేసింది(సమర్థించింది). (judgement dated 27th March, 1968 in the State of Andhra Pradesh and another vs P. Sagar in C.A.No. 1336 of 1967)
మల్లా కథ మొదటికి వచ్చింది. మల్ల బ్రహ్మానంద రెడ్డి గారి చుట్టూ తిరగడము తో ఆయన G.O.Ms.No.870. Education. Dated 12th April 1968 ద్వారా అనంత రామన్ కమిషన్ వేస్తూ ఇంకా ఇది ఆఖరి సారిగా నీ రిక్వెస్ట్ వింటున్నాము అని నీ బీసీ ల కోసము రిజర్వేషన్స్ పట్టుదలను నువ్వే కోర్టులో సాదించుకో, కోర్టులో జడ్జీలని నువ్వు కన్విన్స్ చెయ్యలేకపోతే ఇంకా మేము ఏమీ చేయలేమని నన్ను గవర్నమెంట్ ప్లీడర్ ని చేసి అట్లనే నన్ను అనంత్ రామన్ కమిషన్ కి లీగల్ గా ఇతరత్రా అసిస్ట్ చెయ్యమని ఇంస్ట్రక్షన్స్ ఇచ్చినారు.
ఫైనల్లీ, 20 జూన్, 1970 న 92 కులాలతో అనంత్ రామన్ కమిషన్ గవర్నమెంట్ కి రిపోర్ట్ సబ్మిట్ చేసింది. దీనికి విరుద్ధంగా కూడా హైకోర్టులో కేసులు వేసిండ్లు. నేను ఎంత వాదించినా, బలరాం వర్సెస్ స్టేట్ అఫ్ ఆంధ్ర ప్రదేశ్ కేసులో మెడికల్ మరియు ఇతర ప్రొఫెషనల్ ఇంజనీరింగ్ లాంటి కోర్సెస్ లో ఈ లిస్ట్ చెల్లదు అని అనంత్ రామన్ కమిషన్ రికమెండేషన్స్ ని హై కోర్ట్ కొట్టివేసింది. నేను స్టేట్ గవర్నమెంట్ ని రిక్వెస్ట్ చేసుకొని కన్విన్స్ చేసి సుప్రీమ్ కోర్ట్ లో అప్పీలు వేసి 1972(1) SCC 660, (State, of, Andhra, Pradesh, and, others, vs. USV. Balram.), సుప్రీమ్ కోర్ట్ నుంచి 28 January, 1972, లో కేసు గెలిచి పాజిటివ్ జడ్జిమెంట్ తో బ్యాక్ వార్డ్ క్లాసెస్ కి రిజర్వేషన్స్ కన్ఫర్మ్ చేయించ గలగడమే కాకుండా వీరికి మెడికల్ ఇంకా అన్ని ప్రొఫెషనల్ కాలేజీ లలో కూడా ఈ రిజర్వేషన్స్ వర్తిస్తాయి అని ఆర్డర్ తీసుక రాగలిగిన.

భారత దేశం లో గౌరవం అనేది సంపదతో వచ్చేది కాదు....
ఇక్కడ గౌరవం కులం తో ముడిపడి ఉంది.... కులానికి అధికారం తోడైతే ఆ గౌరవం మరింత పెరుగుతుంది..
ఇలాంటి పద్ధతి ఇప్పటి వ్యవస్థలో ఉన్న పెద్ద లోపం...
సామాజికంగా, విద్యా పరంగా వేలాది సంవత్సరాలుగా వెనక్కు నెట్టివేయబడిన వారిని...
సామాజికంగా విద్యా పరంగా అభివృద్ధి చెందిన వారితో....
సమాన స్థాయిలో పోటీ పడాలని చెప్పడం పెద్ద అత్యంత అన్యాయం...
ఈ అన్యాయాన్ని సరిదిద్దడం చాలా అవసరం.అందుకే మున్నూరు కాపులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే కలిసి పనిచేయడం ఎంతో అవసరం.

మున్నూరుకాపులు తెలివైన వారు. మానవత్వం ఉన్నవారు. నిజాయితీ కలవారు. గొప్పవారు. నైతిక విలువలతో బతికేవారు. యాటిట్యూడ్ (పాజిటివ్) ఉన్నవారు. కొత్తగా ఆలోచించేవారు. విశాలంగా ఆలోచించేవారు. సృజనాత్మకంగా ఆలోచించేవారు. కష్టపడే గుణం ఉన్నవారు..."
ఆర్థికంగా వెనుకబడ్డ మున్నూరుకాపులకు సహాయం చేయడం కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనీ డిమాండ్ పెరిగింది
మనం తీసుకున్న లోన్ లో సబ్సిడీ 80 % శాతం ఉంటుంది. 20% శాతం మాత్రమే మనం చెల్లించవలసి ఉంటుంది. ఈ సబ్సిడీ మనం పే చెయ్యవలసిన అవసరం లేదు.

ఉదాహరణకు : 1,00,000 రూపాయలు లోన్ తీసుకుంటే మనం కేవలం 20,000 రూపాయలు మాత్రమే తిరిగి చెల్లించాలి అన్న మాట.

ప్రస్తుతం ఎస్సి వారికి మాత్రమే ఇవ్వటం జరుగుతుంది. తరువాత ఎస్టి, బిసి వారికి కూడ ఇవ్వటం జరుగుతుంది. ఇక్కడ రెండు సెక్టార్ లలో లోన్ మంజూరు చెయ్యటం జరుగుతుంది.

## ప్రజాస్వామిక తెలంగాణ స్వాప్నికుడు, దార్శనికుడు – ఆకుల భూమన్న

ప్రజాస్వామిక తెలంగాణ అనే పదానికి పర్యాయపదమైన , సమసమాజ పోరాట ప్రతిరూపమైన ఆకుల భూమన్న కరీంనగర్ ( ప్రస్తుత పెద్దపల్లి ) జిల్లాలోని జూలపల్లి మండల కాచాపూర్ గ్రామములో ఏప్రిల్ 8 ,1950 వ సంవత్సరములో ఆకుల రత్నమ్మ –వెంకటయ్య అనే మట్టిని నమ్ముకొని బ్రతికే మున్నూరుకాపు వ్యవసాయ దంపతులకు రెండో సంతానంగా జన్మించిండు. మొదటి కొడుకు చనిపోవడముతో దున్నుకునే నేలని , భూదేవిని మొక్కి ఈ కొడుకు బ్రతికిన చచ్చిన నీ పేరేనని అని భూదేవర (భూమిని ) మొక్కి భూమన్న అని పేరు పెట్టింద్రు. ఒకటి నుండి మూడో తరగతి వరకు కాచాపూర్ లోనే చదివిన భూమన్నని హుషారు ఉండడముతో ఐదవ తరగతికి ప్రమోట్ చేసింద్రు. ఆరు నుండి 10 వరకు పెద్దపల్లి లో చదువుకున్నాడు. భూమన్న మంచి స్పోర్ట్స్ మాన్ . ఈత పోటీల్లో , కబడ్డీ , క్యారమ్స్ లో నంబర్ వన్ .ఎన్ సీ సీ లో కూడా ఉత్తమ విద్యార్థి. వ్యవసాయం పనుల్లో నాగలి పట్టి దున్నడం మొదలు నారేసుడు , ఒడ్లు చెక్కుడు , కోతలు, బంతికొట్టుడు , దులుపుడు భూమన్నకి రాని పని లేదు. చేయని పని లేదు. పొద్దున పూట పనికి వంగిందంటే పొద్దుగూకేదాక మొస్స అనకుండ పని చేసేవాడు. బంధువుల పెండ్లిలకు ఎడ్ల బండ్ల మీద పోయేటపుడు సవారి వేసి భూమన్న బండే ముందు నిలిపేవాడు. నక్సల్బరి వసంత మేఘ గర్జన తెలంగాణ విద్యార్థి లోకం మీద ప్రభావం వేస్తున్న సమయములోనే 1969 లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ప్రారంభమైంది. ఈ 1969 లో కరీంనగర్ లో పీయూసీ (ఇంటర్మీడియట్ ) చదువుతున్న భూమన్న కరీంనగర్ అదిలాబాద్ జిల్లాల ప్రత్యేక తెలంగాణ పోరాట ఉద్యమ విద్యార్థి నాయకుడిగా పనిచేసిండు. తెలంగాణ పోరాటములో పాల్గొని జైలుకెళ్లిండు.అప్పటి నుండి చట్టబద్ధ ప్రజాస్వామిక ఉద్యమాల్లో 40 ఏండ్లు పాల్గొన్నాడు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తాత్కాలికంగా ఆగిపోయినపుడు నిరుత్సాహపడకుండా తన అవగాహనను మరింత విస్తృతపరచుకొని జగిత్యాల జైత్రయాత్రలో పాల్గొన్నాడు. జగిత్యాల సిరిసిల్లా పోరాటాలతోపాటు కాచాపూర్ పెద్దపల్లి ప్రాంతాలలో భూస్వాములకి వ్యతిరేకంగా రైతుకూలీలని పాలేరులని ఏకం చేసి పోరాడిండు. ఈ సంధర్భములోనే కాచాపూరు లో అనుమానాస్పదంగా హత్యకు గురైన భూస్వామి కేసులో భూమయ్యకి జీవితకాలం జైలు శిక్ష పడింది. ఈ కేసులో వెనుకడుగేయకుండా భయపడకుండా సుప్రీం కోర్టుకెళ్లి తాను నిర్దోషినని నిరూపించుకున్నడు. 70 వ దశకములో కరీంనగర్ , అదిలాబాద్ జిల్లాల్లో జరిగిన భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లో పాల్గొన్నాడు. జమ్మికుంటలోని ఆదర్శ కాలేజీలో డిగ్రీ పూర్తి చేసిన భూమన్న ఆ తర్వాత ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చినప్పటి నుండి 80 వ దశకములో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యంగా కామన్ స్కూల్ , శాస్త్రీయ విద్యా విధానం అమలు కావాలని అనేక ఉద్యమాలు నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులను ఏపీటీఎఫ్ ఆ తర్వాత డీటీఎఫ్ వైపు నిలబెట్టడములో ప్రముఖ పాత్ర పోషించిండు. ( ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయుల జీతాల పెంపుపై , అన్ ఎయిడెడ్

ఉపాధ్యాయుల సమస్యలపై , నిత్యవసర ధరల తగ్గింపుకై పోరాడిండు.1972 లో పాలమూర్ లో కార్మికులకు 2 గంటల సమయాన్ని పట్టపగలు విశ్రాంతి ఇప్పించటానికి శివారెడ్డి అనే కాంట్రాక్టర్ తో పోరాడడానికి ఊరిలో ఉన్న యువకులని వెంట బెట్టుకొని పోరాడి కార్మికులకు విశ్రాంతి కల్పించిండు. 1973 లో పాలేర్ల జీతాలు పెంచడానికి పాలేర్లపని బంద్ చేయించి వాళ్ళతో సమ్మె చేయించిండు. ఆ సంధర్భములో భూస్వాములతో వారి ఏజెంటులతో గొడవలు పడి ఇబ్బందులనెదుర్కొన్నడు. ఉపాధ్యాయ వృత్తి చేపట్టినంక ఉపాధ్యాయుల హక్కుల కొరకు చేసిన పోరాటాలు మరువలేనివి. ఉపాధ్యాయ సంఘాలు కేవలం తమ సమస్యలకే పరిమితం కాకుండా సమాజం ఇచ్చిన బాధ్యతతో ప్రజల కోసం పని చేసే సంస్థలుగా ఎదగాలని ఆయన నిరంతరం తపనపడి ఆ మార్గములో వాటిని కొంతవరకైనా నడిపించడములో విజయవంతం అయిండు. ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చినప్పటి నుండి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యంగా కామన్ స్కూల్ , శాస్త్రీయ విద్యావిధానం అమలు కావాలని అనేక ఉద్యమాలు నిర్వహించి మొదట పీఆర్టీయూ లో చేరి ఉపాధ్యాయుల హక్కుల పోరాటాలకు నాయకత్వం వహించి తర్వాత ఏపీటీఎఫ్ ని తెలంగాణలో బలోపేతం చేసిండు.ఆ తదనంతరం డెమొక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్ ) ని స్థాపించిండు. విద్యా విధానములో కామన్ స్కూల్స్ విద్య కోసం పోరాటం చేసిండు. ఉపాధ్యాయులకు సైద్ధాంతికంగా అవగాహన కల్పిస్తే సమాజానికి ఉద్యమానికి శక్తిగా మారుతారని వారికి సదస్సులు అధ్యయన వేదికలు నిర్వహించుకుంటూ స్వయంగా తత్వశాస్త్రం రాజకీయ అర్థ శాస్త్రం బోధించేవాడు. దీనివల్ల చాలామంది ఉపాధ్యాయులు ఇతర ప్రజా సంఘాలకు నాయకత్వంవహించేవారిగా ఎదిగారు. శాస్త్రీయ విద్య అనే పుస్తకాన్ని 2013 లో ప్రచురించిండు. ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇప్పించటానికి గోదావరిఖనిలో జరిపిన చర్చలు , ప్రభుత్వముతో జరిపిన సంప్రదింపులు చెప్పుకోదగినవి. 1993 లో గోదావరిఖనిలో జరిగిన ప్రైవేటు స్కూల్స్ యజమానులతో మాట్లాడే సంధర్భములో ఒక నాయకుడు మీ ఆరుగురు తమ్ముల్లకు సింగరేణి ఉద్యోగాలు ఇప్పిస్తాను , టీచర్ల విషయములో మా జోలికి రావద్దని కోరగా జవాబుగా నా ఆరుగురు తమ్ముళ్ళు కాదు 6 వేల మంది తమ్ముల్ల కొరకు మాట్లాడుతున్నాను అన్నడు. 1969 తెలంగాణ ఉద్యమం పాలకుల కుట్రలకు బలైన నేపథ్యములో తెలంగాణ సాధన ఉద్యమాన్ని నిలబెట్టడడానికై చేసిన కృషిలో కొనసాగింపుగానే మహబూబ్ నగర్ , భువనగిరి, సిద్దిపేట తో సహా అనేక సభలు 1997 వరంగల్ డిక్లరేషన్ సభకి ప్రాతిపధికగా మారినయి.1975 లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడి పదహారు రోజులు జైలు జీవితం గడిపిండు. 1996 లో ఏఐపీఆర్ఎఫ్ నిర్వహించిన “ జాతుల సమస్య “ సదస్సుతో ప్రేరణ పొందిన భూమన్న మలిదశ తెలంగాణ ఉద్యమములో ప్రత్యేక ప్రజాస్వామిక తెలంగాణ ద్వారానే తెలంగాణ ప్రజల సమస్యకు పరిష్కారం లభిస్తుందని విశ్వసించిండు. 1997 లో వరంగల్ లో జరిగిన ఏఐపీఆర్ఎఫ్ సభలో తన భావాలను స్పష్టంగా ప్రకటించిండు. అదే స్ఫూర్తితో ప్రజాస్వామిక తెలంగాణ సాధన లక్ష్యముతో ఏర్పడిన జనసభకి 1998 లో వ్యవస్థాపక కన్వీనర్ బాధ్యతలు నిర్వహించిండు.” తెలంగాణ జనసభ” ని స్థాపించి వేలాది గ్రామాల్లో ప్రజాస్వామిక ప్రత్యేక తెలంగాణ కార్యక్రమాన్ని తీసుకెళ్లిండు. తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషను (టీఎస్ఎఫ్) ని స్థాపించి విద్యార్థులు గ్రామాలకు వెళ్ళినపుడు వారితో వందలాది గ్రామాలకు భూమన్న వెళ్ళి ప్రజలను చైతన్యం చేసిండు. ఇది తెలంగాణ గురించి ఏర్పడిన తొలి విద్యార్థి సంఘం . ఆ కాలములో తెలంగాణ రాష్ట్ర డిమాండ్ ఎందుకోసం తలెత్తుతున్నది , దానికి గల ఆర్థిక ,రాజకీయ ,సాంస్కృతిక కారణాలను విశ్లేశించిండు , విస్తారంగా రాసిండు. అదే సమయములో ఇన్ని సంవత్సరాలుగా కోస్తాంధ్ర ,రాయలసీమ పెట్టుబడిదారులు తెలంగాణని ఎలా వివక్షకి , దోపిడీకి గురి చేస్తున్నారో బహిర్గతపరుస్తూ 610 జీ.ఓ. సమస్యని మొట్టమొదటిసారిగా వెలుగులోకి తెచ్చిండు. 1970-80 అదిలాబాద్ , కరీంనగర్ వరంగల్ జిల్లాల్లో ఉరకలేస్తున్న విప్లవోద్యమ కార్యకర్తలకు పాఠాలు బోధించిన ప్రజా ఉద్యమాల గురువు ఆకుల భూమన్న. మూడు తరాలకు తత్వశాస్త్రం , రాజకీయ అర్థశాస్త్రం బోధించిండు. కుల అణచివేతకు వ్యతిరేకంగా జరుగుతున్నా పోరాటాలకు మద్దతునిస్తూ ప్రచారం చేసిండు. 1996 లో అసెంబ్లీలో హన్మకొండ ఎమ్మెల్యే దాస్యం ప్రణయ్ బాస్కర్ “ తెలంగాణ “ అనే మాట అన్నందుకు ఆ పదాన్ని వాడడానికి వీలు లేదని స్పీకర్ యనమాల రామకృష్ణుడు రూలింగ్ ఇచ్చి సభ నుండి సస్పెండ్ చేయాల్సి వస్తదన్నందుకు నిరసనగా ప్రణయ్ బాస్కర్ రాజీనామా చేసినటువంటి నిర్బంధ సంధర్భములో

, తన ఉద్యమ సహచరులు తెలంగాణ జనసభ సాంస్కృతిక కళా సమితి బెల్లి లలిత , కనకాచారీలు హత్యకి గురై , గద్దర్ పై కాల్పులు జరిగి హత్యా ప్రయత్నం జరిగినపుడు భూమన్న తన గలాన్ని విన్పించడము ఆపలేదు. ఉద్యమాన్ని నడపడములో తొణకలేదు. ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యములో తెలంగాణ జనసభ ఏర్పడడము తెలంగాణ ఉద్యమ చరిత్రలో మరో చారిత్రక మలుపు. 2004 ఎన్నికల తర్వాత కాంగ్రెస్ మంత్రివర్గములో టీఆర్ఎస్ చేరడం , కొందరు టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరడం , ముఖ్యమంత్రి రాజశేఖర్ రెడ్డి తెలంగాణ వాదాన్ని బలహీనపరచే వ్యూహంతో తెలంగాణ ఉద్యమం పట్టు తప్పింది. ఈ సంధర్భములో ఉద్యమ తీవ్రత అవసరాన్ని గుర్తించి పలు పోరాట శక్తులని ఐక్యం చేయడానికి భూమన్న అందరితో చర్చించడం ఫలితంగా జులై 2006 లో " తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీ " ఏర్పడింది. దాని ఆధ్వర్యములో సింగరేణి ఓపెన్ కాస్ట్ , సెజులు , పులిచింతల ,పోలవరం వ్యతిరేక ఉద్యమాలు నడిచినవి. 2010 లో కేంద్రం శ్రీకృష్ణ కమిటీ ని ఏర్పాటు చేయడాన్ని భూమన్న వ్యతిరేకించిండు. అది కేవలం కాలయాపన కమిటీ అని విమర్శించిండు. ఆ కమిటీ రాష్ట్ర పర్యటనకి వచ్చినప్పుడు " శ్రీకృష్ణ కమిటీ గో బ్యాక్ " అని నినదించిండు. ఆ క్రమములోనే ప్రజలలో ఒక విశ్వాసము కల్పించేందుకు, తెలంగాణ ఉద్యమ అవసరం దృష్ట్యా మరోసారి విశాల ఐక్య సంఘటన ఏర్పాటుకి పలు ప్రజా సంఘాలతో చర్చించడం జరిగింది. దాని ఫలితమే 2010 అక్టోబర్ 9 న "ప్రజా ఫ్రంట్ " ఆవిర్భవించింది. ప్రజాఫ్రంట్ విధివిధానాలు ఏర్పరచడములో భూమన్నది కీలక పాత్ర. గద్దర్ అధ్యక్షుడిగా , భూమన్న ఉపాధ్యక్షుడిగా ప్రజాఫ్రంట్ ఏర్పడింది. ఆ తర్వాత గద్దర్ తప్పుకొనగా 2012 నుండి చనిపోయేవరకు భూమన్న ప్రజాఫ్రంట్ అధ్యక్షుడిగా కొనసాగిండు. ఏర్పడబోయే తెలంగాణలో ఆర్థిక రాజకీయ కార్యాచరణ ఎలా ఉండబోతుంది ? ఇప్పటికున్న సమస్యలని ఎలా పరిష్కరించబోతున్నరు ? దళితులు, బీసీలు, ఆదివాసీలు , మైనార్టీలు ,మహిళలు అదనంగా పొందబోయే అవకాశాలు ఎలా ఉంటాయి ? అనే విషయాల్లో అప్పటికి కేవలం భౌగోళిక తెలంగాణ కోరేవారిలో స్పష్టత లేదు. ప్రజాజీవితాలను ఛిద్రం చేస్తున్న సెజులు , ఓపెన్ కాస్టులు , పోలవరం నిర్మాణం , అక్రమ భూఆక్రమణలు , ప్రజల జీవనాధారాలను కొల్లగొడుతున్న విధ్వంశకర ప్రపంచీకరణ అభివృద్ధి నమూనా , పేదరికం , నిరుధ్యోగము, ఆవిద్య , భూసమస్యల పట్ల రాబోయే పాలకవర్గాలు ఎలా స్పందిస్తాయనే సంశయాలు అందరిలో ఉన్న సంధర్భములో ప్రజాస్వామిక తెలంగాణలో మాత్రమే ప్రజాతంత్ర హక్కులకు , ప్రజల జీవన భద్రతకు హామీ ఉంటుందని అందుకు విశాల ప్రజా ఉద్యమ నిర్మాణమే ప్రజాఫ్రంట్ లక్ష్యమని బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో జరిగిన " తెలంగాణ ఉద్యమం చారిత్రక పత్రాలు " పుస్తకావిష్కరణ రోజు స్పష్టంగా ప్రకటించిన రోజే , డిసెంబర్ 24, 2013 న మరో ఆరు నెలల్లో తెలంగాణ రాష్ట్ర స్వపరిపాలన మొదలవ్వబోయే సంధర్భములో సమావేశం ముగించుకొని రాత్రి 10 గంటలకి ఇంటికి స్కూటర్ మీద వెళ్తుంటే జీహెచ్ఎమ్సీ ట్రక్కు గుద్ది చనిపోయిండు.

ఆకుల భూమన్న ప్రవర్తనలో , వైఖరిలో ఒక రైతు ,ఒక రైతు బిడ్డ కనిపిస్తాడు.అతని మాటల్లో తెచ్చిపెట్టుకున్న కృత్రిమత్వం, పడికట్టు పదాల ప్రయోగ నాటకీయత ఉండేది కాదు. అతని జ్ఞానం రైతు జీవన విధానములో నుండి వచ్చిన జ్ఞానం. .అందుకే వరవరరావు అంటాడు " భూమయ్య తన జ్ఞానాన్ని భూమి నుండి పొందే జ్ఞానముతో పరీక్షించుకొని విద్యార్థులకు శాస్త్రీయ బోధన చేసేవాడు " . దాదాపు 20 సంవత్సరాలు సైకిలుపై వెళ్ళి విధులు నిర్వహించిన నిరాడంబరుడు. తన పిల్లలను ప్రభుత్వ సంస్థలల్లో చదివించిండు. వాళ్ళకి నచ్చిన సామాజిక శాస్త్రాలనే చదుకునేలా ప్రోత్సహించిండు.నర్రా పురుషోత్తం గారి మాటల్లో " రైతు కుటుంబ నేపథ్యం కాబట్టి సహజంగానే రైతు క్యారెక్టర్ అతని బాడీ లాంగ్వేజి లో , వ్యక్తం చేసే మాటలో కొట్టొచ్చినట్టుగా కనిపించేది. ప్రకృతిలో వచ్చే సంక్షోభాలకు రైతు ఎంత గుండె దిటువుతో నిలబడుతాడో ఉద్యమములో ఎన్ని సంక్షోభాలు వచ్చిన అతనిలో రాజకీయ విశ్వాసాలు సడలలేదు . తెలివి ఉన్నవాడినని చూపెట్టుకోలేని తత్వమో ,లేక మేధావిగా వ్యవహరించే లౌక్యం లేకపోవడమో కారణం ఏదైనా కావచ్చు కానీ సారుకు మార్క్సిస్ట్ మేధావిగా రావాల్సినంత గుర్తింపు రాలేదనేది వాస్తవం ". అర్పపల్లి విద్యాసాగర్ గారి మాటల్లో "ఆకుల భూమయ్య అంటే ఆదర్శం , ఆచరణ కలగలిపిన పరిపూర్ణ వ్యక్తిత్వం. తను ఏ ప్రయోజనాలను ఆశించకుండా ,

ఎందరినో ఉన్నతంగా ఎదిగేలా మార్చిన ఉత్తమ ప్రజాస్వామిక వాది భూమయ్య “. అందుకే మరో రైతాంగ కుటుంబ నేపథ్యం నుండి వచ్చిన ప్రఖ్యాత రచయిత అల్లం రాజయ్య “ భూమన్న గురించి మాట్లాడడమంటే నా సంస్మరణ గురించి నేను మాట్లాడుకోవడమే “ అంటాడు.

1969 ప్రత్యేక తెలంగాణ పోరాటం, భూస్వామ్య వ్యతిరేక పోరాటాల నుండి తెలంగాణ జనసభ, తెలంగాణ ఐక్య కార్యాచరణ సంస్థ , తెలంగాణ ప్రజా ఫ్రంట్ వరకు ఉద్యమాన్ని నిర్మిస్తూ జీవితాంతం ప్రజాస్వామిక తెలంగాణ కోసం పాఠాలు చెప్పిన , గొంతెత్తిన, కొట్లాడిన , పోరాడిన, ముందుండి నడిపించిన , వెనకుండి నిర్మించిన ఆకుల భూమన్నని ప్రజాస్వామిక తెలంగాణ స్వాప్నికుడిగా , ధార్శనికుడిగా చెప్పవచ్చు. ఆకుల భూమన్న ఒక ఉద్యమకారుడు, ఒక చరిత్రకారుడు. ఒక తత్వవేత్త. ఒక ప్రజాస్వామిక ఉద్యమాల ఉపాధ్యాయుడు. ఒక ఆర్థికవేత్త . ఒక విప్లవకారుడు. ఒక శాస్త్రీయ విద్యా విధానానికి మార్గదర్శి. ప్రజాస్వామిక తెలంగాణ అనే పదానికి పర్యాయపదం ఆకుల భూమన్న. జయశంకర్ లాంటి వ్యక్తులు తెలంగాణ ఏ విధంగా అన్యాయానికి గురైందో సమర్థవంతంగా చెప్పిండ్రు. భూమన్న తెలంగాణ ఉద్యమం ఏ విధంగా న్యాయమైనదో , అది వర్గ పోరాటానికి ఏ విధంగా దోహదపడగలదో సాధికారికంగా వివరించిండు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనే న్యాయమైన డిమాండ్ వెనుక అంతర్లీనంగా ఉన్న ప్రజల యొక్క ప్రజాస్వామిక ఆకాంక్షలను ఉద్యమం తీసుకోకపోతే అది విజయవంతం కాదని , ఒకవేళ తెలంగాణ రాష్ట్రం సిద్ధించిన ప్రజలకు మేలు జరగదని వాదించిండు. అదే ప్రజాస్వామిక తెలంగాణ. తెలంగాణ ఉద్యమాన్ని , భారతదేశములో ముందుకు వస్తున్న ప్రజాస్వామిక ఉద్యమాలలోఒక పాయగా చూసిండు భూమన్న. ప్రస్తుతం భూమన్న బతికుంటే తెలంగాణ లోని ప్రస్తుత సమస్యలకి ఒక ప్రజాస్వామిక పోరాట రూపాన్ని ఇచ్చేవాడు. భూమన్న లాంటి వాళ్ళ కృషిని లెక్క కట్టలేము. రాయలేము.వారు వేలాది భూమన్నలుగా జీవిస్తుంటారు. ఆయనతో ప్రత్యక్ష సంబంధమున్నవాళ్లు ,ప్రభావితమైన వారు , సమసమాజాన్ని శ్వాపించేవారు ,కాంక్షించేవారు ఆ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తూ ముందు తరాలకి అందచేస్తూ ప్రజాస్వామిక తెలంగాణ సాధన  మార్గములో నడవటమే ఆకుల భూమన్నకి  నిజమైన నివాళి.

మానసిక వికాసం కోసం ఆధ్యాత్మిక అవసరం కోసం "గుడి",
నూతన పరిజ్ఞానం కోసం, ప్రపంచాన్ని దర్శించడం కోసం బుద్ధి వికాసం కోసం "బడి",
మానసిక పరిపూర్ణత, బుద్ధివికాసించాలంటే మనం జీవించి ఉండాలి అంటే ఆహారధాన్యాలు కావాలి దానికోసం
"మడి"
ఈ మూడు ఉన్న గ్రామాల అభివృద్ధి చెందుతాయి.
మానవ జీవిత సంపూర్ణ వికాసం కోసం గుడి బడి మడి అత్యావశ్యకం.

వ్యవసాయ భూమి మన తల్లిదండ్రులు మనకిచ్చే ఆస్తి లాంటిది కాదు. అది తిరిగి మన వారసులకు వడ్డీతో సహా కలిపి చెల్లించాల్సిన అప్పు లాంటిది. కాబట్టి ఏ మున్నూరు కాపు మన వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూమిని సాధ్యమైనంతవరకు అమ్మకుండా దానిని అభివృద్ధి చేసి, మరింత పెంచి మన పిల్లలకు వారసత్వంగా ఇవ్వడానికి కృషి చేయాలి. భూమితోనే మన మున్నూరు కాపు రీతి , సంస్కృతి మన పిల్లలకు అందజేసినట్లు అవుతుంది.
- ఛత్రపతి శివాజీ అగ్రికల్చర్ వింగ్
నాగళ్ళ నుండే నాగరీకత వచ్చింది.
Culture emerged from agriculture
నిజాన్ని చెప్పడమే విప్లవం"
"ప్రచారం చేసేవారు విప్లవకారులు".
- సోక్రటీస్.

శాక్య వంశం-బుద్ధుడు

గౌతమ బుద్ధుడు తండ్రి "శుద్ధోదనుడు". ఇతను 'శాక్య' తెగకు చెందినవాడు. ఈ శాక్య తెగ 'రోహిణీ నది' ఒడ్డున ఉండేది. నదికి అవతలివైపున 'కొలియ' తెగ రాజ్యం ఉండేది. షోడస మహా జనపదాలైన 16 రాజ్యాలే కాక అప్పట్లో చిన్న జనపదాలు, గణాలు చాలానే ఉన్నాయి. ఒక్కో రాజ్యం ఒక్కో గణ నాయకుడు లేదా రాజు పాలనలో ఉండేవి. అలాంటివే ఈ రెండు తెగల రాజ్యాలైన శాక్య మరియూ కొలియ.రోహిణీ నదీ జలాల విషయమై శాక్యులకూ, కొలియులకూ మధ్య జరగబోయే యుద్ధాలను వ్యతిరేకించినందుకు గాను 'సంఘ' నిర్ణయానుసారం గౌతముడు దేశాన్ని వదిలిపోతాడు. బుద్ధుడు దేశాన్ని వదిలిపెట్టడానికి కారణం ఆనాటి తెగల మధ్య ఘర్షణేనని 'కోశాంబి, అంబేడ్కర్ లు' ఇద్దరూ అభిప్రాయపడ్డారు.ఇక బుద్ధుడు క్షత్రియుడో కాదో నాకు తెలీదు. అతను శాక్య తెగకు చెందినవాడనేది స్పష్టం. తెగలకీ, రాజ్యాలకీ రాజులైనంత మాత్రాన వారు క్షత్రియులవ్వాల్సిన అవసరం లేదు. మ...

మున్నూరు కాపు కులానికి పెద్ద బాపు - బొమ్మ వెంకటేశ్వర్ .

( నేడు డిసెంబర్ 11న జయంతి సందర్భంగా కరీంనగర్ మున్నూరు కాపు హాస్టల్ లో కాంస్య విగ్రహావిష్కరణ )

బొమ్మ వెంకటేశ్వర్.... ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో పరిచయం అక్కర్లేని పేరు..... అన్నా అంటే నేనున్నా.....అంటూ బడుగు, బలహీన వర్గాలకు ఆపన్న హస్తం అందిస్తూ దశాబ్దాలుగా పేద ప్రజలకు సేవలు అందించారు.పదవుల కంటే సామాజిక సేవ గొప్పదని లక్ష్యంతో మొదటినుండి తన తుది శ్వాస విడిచే వరకు అన్ని వర్గాలకు తనవంతుగా చేయూత అందిస్తూ జిల్లాపై బొమ్మ వెంకటేశ్వర్ చెరగని ముద్ర వేశారు. మాజీ మంత్రి పీవీ నరసింహారావు మొదలుకొని పలువురు మాజీ ముఖ్యమంత్రులు అందరితో సత్సంబంధాలు నెరుపుతూ రాజకీయాల్లోనూ తమ క్రియాశీల పాత్రను చాటుకో గలిగారు. ఒకానొక దశలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో 50కి పైగా సంఘాలకు బొమ్మ వెంకటేశ్వర్ గౌరవ అధ్యక్షులుగా ఉన్నారంటే ఆయన పట్ల శ్రామిక,కార్మిక కర్షకులకు ఎంత అభిమానం ఉందో చాటి చెబుతుంది. న్యాయవాదిగా ఒకవైపు న్యాయసలహాలు అందిస్తూనే మరోవైపు రాజకీయపరంగా, సామాజిక పరంగా ఆధ్యాత్మికంగా కూడా తన వంతుగా సేవలు అందిస్తూ వచ్చారు. కేవలం ఒక పర్యాయం మాత్రమే శాసన సభ్యునిగా ఉన్న నాలుగు దశాబ్దాలకు పైగా జిల్లా రాజకీయాలపై బొమ్మ వెంకటేశ్వర్ చిరస్మరణీయమైన ముద్ర వేయగలిగారు. డిసెంబర్ 11న బొమ్మ వెంకటేశ్వర్ జన్మదినాన్ని పురస్కరించుకొని మున్నూరు కాపు విద్యార్థి వసతి గృహంలో ఆయన కాంస్య విగ్రహాన్ని జిల్లా మంత్రి గంగుల కమలాకర్ ఆవిష్కరించనున్నారు.

## కాపుధనపు కుటుంబం నుంచి -

బొమ్మ వెంకటేశ్వర్ కరీంనగర్ జిల్లా కోహిడ మండలం రామచంద్రాపురం గ్రామంలో మున్నూరు కాపు కుటుంబంలో కిష్టయ్య - భూమవ్వ దంపతులకు జన్మించారు.రైతు కుటుంబం నుండి వచ్చిన బొమ్మ వెంకటేశ్వర్ పట్టుదలతో న్యాయవాద విద్యను అభ్యసించారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు బిడ్డగా ప్రత్యక్ష రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. అరంగ్రేటం లోని మున్సిపల్ కౌన్సిలర్ గా ఏకగ్రీవంగా ఎన్నికై రికార్డు సాధించారు. రాజకీయ పునాదులపై సామాజిక సేవకు కొనసాగిస్తూ న్యాయవాద వృత్తిలో విశేషంగా రాణించారు. న్యాయవాదిగా, రాజకీయవేత్తగా, కార్మిక నాయకుడిగా సమాజ సేవకునిగా, వెనుకబడిన తరగతుల ప్రతినిధిగా, మున్నూరు కాపు కుల బాంధవుడిగా, కళాభిమానిగా, ఆధ్యాత్మికవేత్తగా, బొమ్మ వెంకటేశ్వర్ నిర్వహించిన పాత్ర అసమాన్యంగా చెప్పుకోవచ్చు.

## కాంగ్రెస్ లో విడదీయరాని బంధం......

కాంగ్రెస్ పార్టీలో బొమ్మ వెంకటేశ్వర బంధం విడదీయరానిది సుదీర్ఘ రాజకీయ ప్రస్థానం ఆ పార్టీతోనే ముడిపడింది ఉస్మానియా విశ్వవిద్యాలయంలో లా చదువుతూ ఎన్ఎస్యుఐ లో క్రియాశీల పాత్ర పోషించిన బొమ్మ వెంకటేశ్వర్ ఆ తర్వాత ఐదు దశాబ్దాల పాటు కాంగ్రెస్ పార్టీలో అనేక పదవులు చేపట్టి వాటికి వన్నె తెచ్చారు. అజాతశత్రువు గా నిలిచారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లీగల్ సెల్ కన్వీనర్ గా , పిసిసి ప్రధాన కార్యదర్శిగా మూడుసార్లు

పనిచేశారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ స్క్రీనింగ్, క్రమశిక్షణ కమిటీ సభ్యులుగా,కరీంనగర్ కాంగ్రెస్ జిల్లా ఎన్నికల నిర్వహణ కమిటీ అధ్యక్షులుగా పనిచేశారు. ప్రతికూల పరిస్థితులను అధిగమించడంలో బొమ్మ వెంకటేశ్వర్ కు పెట్టింది పేరు...,ముక్కుసూటిగా మాట్లాడుతూ తన వాగ్ధాటితో ప్రత్యర్థులను సైతం మెప్పించి ఒప్పించగలడం లో దిట్టగా ముద్రపడ్డారు.

### వైయస్ రాజశేఖర్ రెడ్డి కి బొమ్మ వెంకటేశ్వర్ సన్నిహితునిగా గుర్తింపు పొందారు.

1999 అసెంబ్లీ ఎన్నికల్లో ఇందుర్తి నుంచి గెలుపొందిన బొమ్మ వెంకటేశ్వర్ అప్పటి ప్రతిపక్ష నేత వైఎస్ కు సన్నిహితంగా నిలిచి అప్పటి టిడిపి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను దునుమాడడంలో కీలక పాత్ర పోషించారు. వైయస్ పాదయాత్ర సమయంలోనూ జిల్లావ్యాప్తంగా ఆయనకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూసుకోగలిగారు. కెసిఆర్ ఎంపీ పదవికి రాజీనామా చేసిన సమయంలో 2008లో వచ్చిన ఉప ఎన్నిక సమయంలో కరీంనగర్ కాంగ్రెస్ కు ఇన్చార్జిగా బొమ్మ వెంకటేశ్వర్ సమర్థవంతంగా పనిచేశారు. ఆ సమయంలో ప్రచారానికి కరీంనగర్ కు వచ్చిన వైయస్ రాజశేఖర్రెడ్డి బొమ్మ వెంకటేశ్వర్ నివాసంలో రాత్రి బస చేయడం ద్వారా వైఎస్ కు ఎంతో సన్నిహితుడో మరోమారు తేటతెల్లమైంది.చొక్కా రపు శిష్యునిగా రాజకీయాల్లో అంతే నిజాయితీ చాటుకున్నారు. చొక్కారపు,వైయస్సార్ రత్నాకర్ రావు, జీవన్ రెడ్డి, పార్టీ రాజం, శ్రీపాదరావు, సాయి రెడ్డి వంటి నేతలతో కలిసి పని చేశారు నాటివి అల్లుడు పోటీపడిన ఎదిరించి 1999లో ఇందుర్తి నుంచి టికెట్ దక్కించుకొని బొమ్మ వెంకటేశ్వర్ కమ్యూనిస్టు కోటాలో కాంగ్రెస్ జెండా ఎగురవేశారు.

## బాధితులకు ఆపన్నహస్తం......

1969లో న్యాయవాద వృత్తిలో అడుగుపెట్టిన బొమ్మ వెంకటేశ్వర 32 సంవత్సరాల పాటు సివిల్ క్రిమినల్ లేబర్ తదితర వందలాది కేసులను వాదించి చేధించి బాధితులకు న్యాయం జరిగేలా చూడటం లో విజయవంతమయ్యారు. టిడిపి హయాంలో అప్పటి పోలీసులు యువకులను ఎక్కువగా టార్గెట్ చేసి నక్సలైట్ల అనే నెపంతో రోజుల తరబడి పోలీస్స్టేషన్లో చిత్రహింసలకు గురిచేసేవారు.ఆ సందర్భంలో బొమ్మ వెంకటేశ్వర్ బాధితులకు అండగా నిలిచి పోలీసులతో గొడవకు దిగి బాధితులను విడిపించేవారు.సాధారణంగా పోలీస్ అధికారులతో సత్సంబంధాలు నెరపుతూనే అవసరమైన బాధితుల కోసం వారి పైన ఒత్తిడి తేవడానికి బొమ్మ వెంకటేశ్వర్ వెనకాడే వారు కాదు.....తాను రాజకీయ ప్రాతినిధ్యం వహించిన ఇందుర్తి నియోజకవర్గం పూర్తిగా కమ్యూనిస్టు పీపుల్స్ వారు కదలికలు కూడా విపరీతంగా ఉండటంతో నిత్యం నియోజకవర్గం నుంచి పోలీస్ బాధితుల సంఖ్య అధికంగా ఉండేది జిల్లా లీగల్ ఎయిడ్అడ్వైజర్ కమిటీ సభ్యులుగా 10 సంవత్సరాల పాటు సేవలందించారు. కరీంనగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా మూడుసార్లు పనిచేసిన బొమ్మ వెంకటేశ్వర్ ఆయన సమయంలో అనేక సంఘాలు, సంస్థలు స్వచ్ఛంద సేవా సంస్థలకు సలహాదారునిగా వ్యవహరించారు.ఎన్ టి పి సి, ఎఫ్ సి ఐ,కేశోరాం సిమెంట్ ఎంపీ విద్యుత్ బోర్డ్ ఎస్బిఐ సిండికేట్ బ్యాంక్,ఐ o బి కెనరా బ్యాంక్ ఆఫ్ బరోడా బ్యాంక్ సహా అనేక సంస్థలకు బొమ్మ వెంకటేశ్వర్ లీగల్ అడ్వైజరిగా గా పనిచేశారు.

## కులానికి ఎనలేని సేవ.....

మొదటి నుంచి తన బిజీలో ఉన్న కొంత సమయాన్ని తన మున్నూరు కాపు కులానికి కేటాయిస్తూ వచ్చారు అగ్రవర్ణాల ఆధిపత్యం అధికంగా ఉన్న కాలంలో బొమ్మ వెంకటేశ్వర్ రాజకీయాల్లో అడుగు పెట్టిన నేపథ్యంలో వెనుకబడిన వర్గాలను బీసీలను ప్రోత్సహించాలని తపనతో తన కులం నుంచి శ్రీకారం చుట్టారని భావిస్తున్నారు. బీసీలను ఏమాత్రం పరిగణనలోకి తీసుకోని కరీంనగర్లో బొమ్మ వెంకటేశ్వర్ కులం పటిష్టత చైతన్యం కోసం పడిన తపన తాపత్రయం ఎనలేనిది. తన కులంలో అక్షరాస్యతను లేకపోవడమే అసలు సమస్య గా గుర్తించిన బొమ్మ వెంకటేశ్వర్ ముందుగా మున్నూరుకాపు విద్యార్థుల కోసం హాస్టల్ ఏర్పాటు చేయాలనే ఆలోచన చేశారు. ఆయన ఒకసారి నిర్ణయం తీసుకున్నారంటే ఎన్ని అడ్డంకులు ఎదురైనా వెనుకడుగు వేయరు. అదే దృఢచిత్తంతో తన సన్నిహితుల అందరినీ సమీకరించి హాస్టల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని నిర్ణయించారు. శాసన సభ్యునిగా కొనసాగుతుండటంతో అధికారులను కూడా మెప్పించగలిగారు. కరీంనగర్ శివారులోని బొమ్మకల్ వద్ద హాస్టల్ నిర్మాణానికి అవసరమైన

స్థలాన్ని సేకరించి ఆ స్థలం స్వాధీనం అయ్యేవరకు శ్రమించారు. హాస్టల్ నిర్మాణానికి కూడా అనేకమంది దాతలను స్వయంగా సంప్రదించి నిర్మాణం చేపట్టడానికి ముందడుగు వేశారు. ఎంపీ, ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ ఎవరు కలిసినా హాస్టల్ నిర్మాణానికి నిధులు గురించి తప్ప మరో మాట ఉండేది కాదు. తాను కాంగ్రెస్ ఎమ్మెల్యేగాఉన్నా కూడా తన కుల పెద్దలు అందరినీ అప్పటి సీఎం చంద్రబాబు నాయుడు వద్దకు దగ్గరుండి పంపించారు. ఆ తర్వాత 2008లో లోక్ సభ ఉపఎన్నిక సమయంలో అప్పటి మంత్రులు జీవన్ రెడ్డి,రత్నాకర్ రావు హాస్పిటల్ కోసం స్థలాన్ని అధికారికంగా కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఈ మధ్యకాలంలో స్థలం కబ్జా చేశారు అంటూ ఒక బొమ్మ వెంకటేశ్వర్ మాత్రమే అనేక ఆరోపణలు పత్రికల్లో విమర్శలు వచ్చినా ఆయన వాటిని పట్టించుకోలేదు. హాస్టల్లో చదువుకునేది తన పిల్లలు కాదు....., పేద పిల్లలే.... వారి కుటుంబాల్లో ఆనందం కోసం ఎన్నో ఆరోపణలు విమర్శలు వచ్చినా పట్టించుకోనట్టు అందర్నీ ముందుకు ప్రోత్సహిస్తూ నడిపించారు. నేడు 50 మంది విద్యార్థులు హాస్టల్లో విద్యను అభ్యసిస్తున్నారు అంటే కేవలం బొమ్మ వెంకటేశ్వర్ చలువ వల్లేనని జిల్లాలో ఎవరిని అడిగినా చెబుతారు.

## లయన్ గా జిల్లా పై తనదైన ముద్ర.......

ఒకవైపు క్రియాశీల రాజకీయాలు మరోవైపు క్షణం తీరికలేని న్యాయవాద వృత్తిలో కొనసాగుతూ మరోవైపు స్వచ్ఛంద సేవా కార్యక్రమాలను బొమ్మ వెంకటేశ్వర్ కొనసాగిస్తూ వచ్చారు. సామాజిక సేవలో భాగంగా లైన్స్ క్లబ్ లో చేరి అంచెలంచెలుగా ఎదిగారు. 1980లో కరీంనగర్ అధ్యక్షునిగా, 1981లో జోనల్ చైర్మన్ గా, 1982 జిల్లా చైర్మన్ గా 1983లో రూరల్ డెవలప్ మెంట్ జిల్లా చైర్మన్ గా, 1988లో రేకుర్తి కంటి ఆసుపత్రి సభ్యులుగా మొదలుకొని ఇటీవలి వరకు చైర్మన్గా సేవలందిస్తూ అనేక రూపాల్లో సేవలందించారు. జిల్లాలో లైన్స్ క్లబ్ విస్తరణకు ఎంతో పాటుపడ్డారు, వివిధ రంగాల్లో సమర్థులైన వారందరినీ లైన్స్ క్లబ్ లో చేర్పించి బలమైన పునాది వేయగలిగారు.

## ఆధ్యాత్మికంలోనూ ధార్మికతను చాటిన బొమ్మ వెంకటేశ్వర్

ఆధ్యాత్మికంగానూ బొమ్మ వెంకటేశ్వర్ తన వంతు సేవలు అందించి ఎందరికో ఆదర్శంగా నిలిచారు అనడంలో అతిశయోక్తి లేదు, కరీంనగర్ లోని శ్రీ వీరాంజనేయ స్వామి ట్రస్టు చైర్మన్గా ఎల్ఎండి వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా సేవలందించారు, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ కమిటీ చైర్మన్ గా, ఆలయ అభివృద్ధి కోసం ఇతోధికంగా పాటుపడ్డారు. కరీంనగర్ బొమ్మకల్ రోడ్డులోని శ్రీ యజ్ఞవరాహస్వామి ఆలయ నిర్మాణం కోసం కోటి 25 లక్షల రూపాయల విలువ చేసే స్థలాన్ని రెండు దశాబ్దాల క్రితం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. వేములవాడ రాజన్న దర్శనం కోసం వచ్చే మున్నూరు కాపు కులస్తులకు భోజనవసతి కోసం కులబంధువుల ఆర్థిక సహకారంతో నిత్యాన్నదాన సత్రం నిర్మాణం చేపట్టడంలో బొమ్మ వెంకటేశ్వర క్రియాశీల పాత్ర పోషించారు.

నింగికేగిసిన నేల తార మా బాపూ బొమ్మ వెంకన్న

(నేడు డిసెంబర్ 11 జయంతి సంధర్భంగా , కరీంనగర్ మున్నూరు కాపు హాస్టల్ లో కాంస్య విగ్రహా ఆవిష్కరణ )

పోరాటాల పురిటిగడ్డ కరీంనగర్ నల్ల రేగళ్ళల్లో మొలిసిన సామాజిక న్యాయ(వాద) పుష్పం,బహుజన రాజకీయ కెరటం బొమ్మ వెంకన్న!!

తెలంగాణా రాష్ట్రం, కరీంనగర్ జిల్లా, కోహెడ మండలం రామచంద్రాపురం అనే గ్రామంలో కిష్టయ్య,బూధమ్మ దంపతులకు డిసెంబర్ 11, 1945 వ సంవత్సరంలో జన్మించారు. స్వభావ సిద్ధంగా భూమితో, పాడి పశువులతో,పంటలతో యెనలేని బంధాన్ని పెనవేసుకుని మానవాళికి అన్నం పెట్టే మున్నూరు కాపు రైతు కుటుంబ నేపథ్యం అనువంశీకంగా ఉండటం అనేది తన వ్యక్తిత్వ మూర్తిమత్వ వికాసానికి చిహ్నంగా భావించవచ్చు.

ప్రగతిశీల సామాజిక ఉద్యమాలకు, నవ్య నూతన ఆలోచనలకు కేంద్రంగా పరిడవిల్లే ఉస్మానియా యూనివర్సిటీ నీడన న్యాయవాద విద్య అభ్యసించే నాటికి RSU/PDSU ,ABVP, సంస్థల హవా నడుస్తున్న రోజుల్లోనే రెంటికీ సమాన దూరంగా ఉంటూ NSUI కాంగ్రెస్ పార్టీ అనుబంధ విద్యార్థి సంఘంలో క్రియాశీల పాత్ర పోషించారు. నేటి తెలంగాణా కాంగ్రెస్ పార్టీ కురు వృద్ధులుగా కొనోయాడబడే పెద్దలు జైపాల్ రెడ్డి గారికి సమకాలికులు ఇతను!! తాను చదువుతున్న లా జ్ఞానం భారత రాజ్యాంగ విశిష్టత ,పార్లమెంటరీ రాజకీయాల వలన పీడిత ప్రజానీక ఉద్ధారణకి ఎలా ఉపయోగపడ గలదో దూరదృష్టి తో చూడగలిగిన విజ్ఞుడు అతను.

కరీంనగర్ జిల్లా మున్సిపల్ ఎన్నికల్లో తొలి సారిగా రాజకీయ అడుగు వేసీ జిల్లా చరిత్రలో ఒక వెనుకబడిన కులానికి చెందిన వ్యక్తి తొలి సారిగా ఏకగ్రీవంగా ఎన్నికై సంచలనం సృష్టించారు. తాను నమ్మిన న్యాయ వాద వృత్తి వలన ప్రజలందరికీ పూర్తి స్థాయిలో సేవ చేసే అవకాశం కలగడం లేదు అనీ భావించిన వెంకన్న అందుకు రాజకీయ రంగాన్ని వేదికగా మలుచుకున్నారు. అప్పటి నుండి అంకిత భావంతో సేవలు అందిస్తూ,ప్రజల మన్ననలు పొందుతూ అంచెలంచెలుగా ఎదిగి తన సేవా కార్యక్రమాలు కూడా విస్తరింప చేశారు.

ఇందుర్తి నియోజక వర్గం నుండి ఎమ్మెల్యే గా గెలుపొందిన తర్వాత రాష్ట్ర అసెంబ్లీలో పీడిత ప్రజానీకానికి గొంతుకై నిలిచారు. విభిన్న సంఘాల్లో,సంస్థల్లో అనేక కీలక పదవులు నిర్వహిస్తూ నిర్యాణం వరకూ నిర్విరామ సేవలు అందించారు. వాటిని మొత్తం పేర్చి కూర్చి రాయాలి అంటే అదొక పరిశోధనా గ్రంథం అవుతుంది!!

చాలా మంది నాయకులకి తమ రాజకీయ ఎదుగుదలకు కులం ఒక ఆయుధంగా పనిచేస్తుంది కానీ ఇందుకు పూర్తి భిన్నంగా స్వయం ప్రతిభ తో కృషితో ఎదిగిన పెద్దలు బొమ్మ వెంకన్న గారు తాను ఎదిగినాక సామాజిక కులాలకు పెద్ద దిక్కుగా అవతరించారు. అనేక మంది చురుకైన దళిత, బీసీ కార్యకర్తలను తమ పరిధిలో ఎదిగేందుకు ఇతోధికంగా సహకరించారు, ప్రోత్సహించారు. కరీంనగర్ జిల్లాలో నేటి అనేక పార్టీల్లోని అనేక మంది లీడర్లకు బొమ్మ వెంకన్న గారు రాజకీయ గురువు అని చెప్పడంలో సందేహమే లేదు.

మాజీ ఎమ్మెల్యే దివంగత పుంజాల సుధీర్ కుమార్

మాజీ మలక్ పెట్ ఎమ్మెల్యే దివంగత పుంజల సుధీర్ కుమార్ ఈ రోజు పుట్టిన రోజు సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు . కేంద్ర మాజీ మంత్రి పి. శివశంకర్ చిన్న కుమారుడు, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు, మాజీ శాసనసభ్యుడు పి.సుధీర్ కుమార్ (43) మే 26 2002న హైదరాబాద్‌లో అనారోగ్యంతో మరణించాడు. ఆయనకు భార్య గీత, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

1988లో ఏపీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులైన కుమార్.. 1989లో కార్యకర్తలతో కలిసి అసెంబ్లీలోకి దూసుకెళ్లి వార్తల్లో నిలిచారు.ఆయన 1989లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మలక్‌పేట్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ తరపున పోటీ చేసి బీజేపీ అభ్యర్థి నల్లు ఇంద్రసేనారెడ్డి పై 10988 ఓట్ల మెజారిటీతో గెలిచి తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికయ్యాడు. శాసన సభ్యునిగా, పీపుల్స్ వార్ గ్రూప్ చేత అపహరించబడ్డాడు మరియు తరువాత మే 1991లో ఎన్ జనార్దన్ రెడ్డి

నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రముఖ PWG నాయకుడు నిమ్మలూరి భాస్కర్ రావును విడుదల చేయడంతో విడుదల చేయబడ్డాడు. .ఆయన 1994 మరియు 1999 అసెంబ్లీ ఎన్నికలలో పోటీ చేసి విఫలమయ్యారు.  తెలంగాణ రాష్ట్రానికి చెందిన రాజకీయ నాయకుడు. ఆయన మలక్‌పేట్ నియోజకవర్గం నుండి 1989 నుండి 1994 వరకు ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించాడు.పి. సుధీర్ కుమార్  పి. శివశంకర్, లక్ష్మీబాయి దంపతులకు జన్మించాడు. ఆయన డిగ్రీ వరకు చదువుకున్నాడు.పి. సుధీర్ కుమార్ తన తండ్రి మాజీ కేంద్ర మాజీ మంత్రి పి. శివశంకర్ వారసత్వంగా రాజకీయాల్లోకి వచ్చాడు. ఆయన యూత్ కాంగ్రెస్ లో వివిధ హోదాల్లో పని చేసి 1988 నుండి 1993 వరకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షు

మన బీసీ వర్గంలో ఎందరో మునులు, ఎందరో పండితులు వున్నారు మచ్చుకకు ఒక ఉదాహరణ మన తెలుగు రాష్టం లో పుట్టిన వీరబ్రాహ్మంద్రస్వామి, మనలో వున్నా లోపం ఏంటో గ్రహించారా మన వర్గం ముందు పడడానికి మనం ఎలాటి సహాయసహకారాలు అందించం.

నేడు జెరిగే ప్రతి పూజలో మన వర్గానికి చెందిన విశ్వబ్రాహ్మనులను మనం ఎందుకు ఆహ్వానించం? వారితో పూజ విధానం ఎందుకు చేయించుకోము?

మనం బ్రాహ్మనులకు మర్యాద ఇచ్చి నెత్తిన పెట్టుకున్నాము కాబటే వారు మనను కాలిగోటితో సమానంగా చుస్తునారు. నేటికైనా మరుదం

మనం బ్రాహ్మణులకు మర్యాద ఇచ్చి నెత్తిన పెట్టుకున్నాం. కాబట్టే వారు మనన్ని కాలిగొటితో సమానంగా చూస్తున్నారు.ఛత్రపతి శివాజీ కీ జరిగిన అవమానాన్ని,నేటికైనా జరుగకుండా మారుద్దాం. మనం ఇప్పటికైనా బ్రాహ్మణుడుగా బీసీ లను ప్రోచహీద్దాం.వారికీ ట్రేనింగ్ ఇప్పిద్దాం. మన బాగు కోసం కొంతమంది త్యాగం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఇది అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఎన్‌టి రామారావు దృష్టికి వచ్చింది, అతను విశ్వవిద్యాలయాల పనితీరుపై తీవ్రమైన చర్చల మిశ్రమంగా జరిగిన సుదీర్ఘ సమావేశం తరువాత చర్చకు ఆహ్వానించారు.

స్వయంప్రతిపత్తి రిక్రూట్‌మెంట్ మరియు ఫండింగ్ అతను సాదాసీదాగా మాట్లాడటం మరియు సూచనల కారణంగా సన్నిహిత సంబంధాన్ని అభివృద్ధి చేశాడు.

కొన్ని వారాల తర్వాత ఆయన ఆంధ్ర ప్రదేశ్ కాలేజీ సర్వీస్ కమిషన్ మొదటి చైర్మన్‌గా నియమితులయ్యారు.

వృత్తి పట్ల చిత్తశుద్ధి, నిజాయితీ మరియు అంకితభావంతో ఆకట్టుకున్న శ్రీ ఎన్‌టి రామారావు ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ చైర్మన్ పదవిని స్వీకరించడానికి మళ్లీ ఆహ్వానించారు మరియు 1986-1992 వరకు తన 6 సంవత్సరాల పదవీకాలాన్ని పూర్తి చేశారు, ఈ సమయంలో చాలా మంది అధికారులను నియమించారు. ఇప్పుడు పెరిగిందివారి కెరీర్‌లో అత్యున్నత స్థానాలు మరియు చాలా మంచి అధికారులుగా నిరూపించబడ్డారు ఎందుకంటే రిక్రూట్‌మెంట్ ప్రక్రియ ఛార్జీలు, పారదర్శకంగా మరియు అన్నింటికంటే మించి ఎవరి జోక్యం లేకుండా ఉంది. అతను పోలీసు, న్యాయ మరియు వైద్య అధికారులతో సహా అనేక రిక్రూట్‌మెంట్‌లను చేపట్టడంలో ప్రత్యేకత కలిగి ఉన్నాడుప్రస్తుతం తెలంగాణ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాలు రెండింటిలోనూ ఉన్నత పదవులను కలిగి ఉన్నారు.

**10 సంవత్సరాల వయస్సులో అతను** తన తల్లి మరియు 15 సంవత్సరాల తండ్రిని కోల్పోయాడు మరియు మీరు ఉన్నత విద్యను అభ్యసించాలని గ్రహించిన దశలో, అతను నగరానికి వెళ్లాలని నిర్ణయించుకున్నాడు మరియు ఉర్దూ మాధ్యమంగా ఏప్రిల్ 1952 లో చండీఘాట్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ కోర్సులో చేరాడు. బోధన.

తరువాత అతను Bcom కోర్సులో చేరాడు మరియు ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అత్యధిక మార్కులు సాధించాడు మరియు అతని సామర్థ్యాన్ని చూసి అతని ఉపాధ్యాయులు అతనికి m com కోర్సు చదవమని సలహా ఇచ్చారు. మొదట్లో లా డిగ్రీని అభ్యసించాలనే ఆసక్తి ఉన్నప్పటికీ అతను టాపర్‌గా ఉన్న m.comలో చేరాడు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ తర్వాత, అతను భాగంగా చేరాడుసాయంత్రం కాలేజీలో ప్రైమ్ లెక్చరర్ మరియు ఏకకాలంలో ఎల్‌ఎల్‌బి కోర్సును అభ్యసించారు.

1958లో, అతను ఉస్మాన్ విశ్వవిద్యాలయంలో వాణిజ్య విభాగంలో ఉపన్యాసకులుగా చేరాడు, అక్కడ అతను 1969 వరకు కొనసాగాడు. అతను ఉస్మాన్ విశ్వవిద్యాలయంలో MA ఆర్థిక శాస్త్రాన్ని కూడా అభ్యసించాడు మరియు అకౌంటెన్సీ, స్టాటిస్టిక్స్, వ్యాపారం, ప్రభుత్వం మరియు ప్రభుత్వ రంగ మరియు బ్యాంకింగ్ రంగాలలో బాగా ప్రావీణ్యం పొందాడు.

అతని సీనియర్ సహోద్యోగి మరియు డాక్టరల్ సూపర్‌వైజర్ ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణ్ కొత్తగా ప్రారంభించిన బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగానికి వెళ్లాలని సూచించారు, అక్కడ అతను 1992 వరకు డిపార్ట్‌మెంట్ మరియు ప్రిన్సిపల్‌కు ప్రొఫెసర్ హెడ్‌గా పనిచేశాడు

1958లో, అతను ఉస్మాన్ విశ్వవిద్యాలయంలో వాణిజ్య విభాగంలో ఉపన్యాసకులుగా చేరాడు, అక్కడ అతను 1969 వరకు కొనసాగాడు. అతను ఉస్మాన్ విశ్వవిద్యాలయంలో MA ఆర్థిక శాస్త్రాన్ని కూడా అభ్యసించాడు మరియు అకౌంటెన్సీ, స్టాటిస్టిక్స్, వ్యాపారం, ప్రభుత్వం మరియు ప్రభుత్వ రంగ మరియు బ్యాంకింగ్ రంగాలలో బాగా ప్రావీణ్యం పొందాడు.

అతని సీనియర్ సహోద్యోగి మరియు డాక్టరల్ సూపర్‌వైజర్ ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణ్ కొత్తగా ప్రారంభించిన బిజినెస్ మేనేజ్‌మెంట్ విభాగానికి వెళ్లాలని సూచించారు, అక్కడ అతను 1982 వరకు డిపార్ట్‌మెంట్ మరియు ప్రిన్సిపల్‌కు ప్రొఫెసర్ హెడ్‌గా పనిచేశాడు.

అతను అకడమిక్ ఆడిట్ సెల్ డైరెక్టర్‌గా నియమించబడ్డాడు మరియు తరువాత. కాలేజీ డెవలప్‌మెంట్ సెల్‌లో అతను ఉస్మాన్ విశ్వవిద్యాలయం పరిధిలోని కళాశాలల పరిపాలన మరియు నిర్వహణను క్రమబద్ధీకరించాడు.

1984లో అప్పటి ఉస్మాన్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ హష్మీ అలీ అక్తర్, ICS (రిటైర్డ్) రిజిస్ట్రార్‌గా పనిచేయమని ఆయనను ఆహ్వానించారు. ఈ సమయంలో అతను ప్రొఫెసర్ టి.నవనీత్ రావు చేత మద్దతు పొందగలిగాడు, అతను తరువాత ఉస్మాన్ విశ్వవిద్యాలయానికి వైస్ ఛాన్స్ అయ్యాడు. పరిపాలన పూర్తిగా పారదర్శకంగా జరిగిందివ్యవస్థలు మరియు విధానాలు స్థాపించబడ్డాయి మరియు విశ్వవిద్యాలయం చాలా ఖ్యాతిని పొందింది. 1986లో, ప్రభుత్వ స్థాయిలో జరిగిన కొన్ని పరిణామాల కారణంగా ప్రొఫెసర్ వి రామకిష్టయ్య కొంత జోక్యం చేసుకున్నారని భావించారు, అతను సీనియర్ మరియు చాలా మంది సహచరుల సలహాకు వ్యతిరేకంగా రిజిస్టర్ పదవికి రాజీనామా చేశాడుకార్యాలయంలో చెప్పడానికి తన మనస్సాక్షి అనుమతించలేదని పేర్కొంది.

ఛైర్మన్ పదవి నుండి వైదొలిగిన తర్వాత, అతను ఉస్మాన్ విశ్వవిద్యాలయంలో వ్యాపార నిర్వహణ విభాగంలో చేరాడు మరియు జూన్ 1992లో సూపర్‌న్యూట్ అయ్యాడు.

1996లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు ఆయన్ను యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్‌గా నియమించారు, అంతకుముందు అసైన్‌మెంట్‌లలో ప్రభుత్వ పనితీరు గురించి పొందిన గొప్ప అనుభవాన్ని మరియు బహిర్గతం ఉపయోగించి తన సామర్థ్యాలను ఉత్తమంగా ప్రదర్శించారు.

OU యొక్క వాణిజ్య మరియు వ్యాపార నిర్వహణ విభాగం1972-76 సమయంలో నేను హైదరాబాద్‌లో ఆంధ్రప్రదేశ్ మరియు మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు ప్రాంతీయ ఇనుము మరియు ఉక్కు కంట్రోలర్‌గా నియమించబడ్డాను, ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణ్ మరియు శ్రీరామకిష్టయ్య నన్ను ఉస్మానియా విశ్వవిద్యాలయంలో MBA కోర్సులో ప్రవేశానికి ఎంపిక కమిటీలో సభ్యునిగా ఉండమని ఆహ్వానించారు. .APలో సివిల్ సర్వీసెస్, జిల్లా పరిపాలన, ఆర్థికాభివృద్ధి మరియు ఉక్కు పరిశ్రమ అభివృద్ధిపై చర్చలు జరపడానికి ప్రొఫెసర్ రామకిష్టయ్య నన్ను తరచుగా ఆహ్వానిస్తుండేవారు. మరియు అతని సలహాపై ఎంపీ. నేను ఉక్కు పరిశ్రమ మరియు AP మరియు MP రాష్ట్రాలలో అనుబంధ పరిశ్రమల అభివృద్ధి కోసం ఒక మోనోగ్రామ్‌ను కూడా సిద్ధం చేసాను

ప్రొఫెసర్ రామకిష్టయ్య వాణిజ్య ఆర్థిక మరియు ప్రజా వ్యవహారాలలో నేపథ్యం ఉన్నందున వ్యాపార నిర్వహణ కోర్సు యొక్క మూలస్తంభాలలో ఒకరు. అతను మంచి స్నేహితుడు అయ్యాడు మరియు సహోద్యోగులైన డాక్టర్ పరమేశ్వరన్, హృదయపూర్వక మానసిక శాస్త్రవేత్త మరియు మేనేజ్‌మెంట్ బోధించే డాక్టర్ బ్రిజ్ కిషోర్‌లను నాకు పరిచయం చేశాడు

ప్రొఫెసర్ రామకిష్టయ్య MBA సిలబస్‌ను విస్తృతంగా ఆధారం చేయడం మరియు తరగతి గది ఉపన్యాసాలు మాత్రమే కాకుండా, స్థానిక పర్యటన మరియు మాక్ అసెంబ్లీ మరియు పార్లమెంటు నిర్వహణతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల అతిథి ఉపన్యాసాలకు విద్యార్థులను బహిర్గతం చేయడంలో చాలా ఆసక్తిని కనబరిచారువిద్యార్థులలో ఆలోచన మరియు ప్రశ్నలను ప్రోత్సహించడం ద్వారా బోధించడం.రవాణా మరియు గ్రామీణాభివృద్ధిపై జరిగిన సెమినార్‌లో అప్పటి APSRTC మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ విజయ రామారావు IPS కూడా పాల్గొన్న విషయం నాకు గుర్తుంది

నేను AP సెక్రటేరియట్‌లోని పరిశ్రమల శాఖలో నియమించబడ్డాను మరియు AP రాష్ట్రంలో రాష్ట్ర స్థాయి పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్ మరియు ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్

ఇనిషియేటివ్‌లకు ఇన్‌చార్జ్‌గా ఉన్నాను. నేను అకడమిక్ ఆడిట్ సెల్ మరియు కాలేజీ డెవలప్‌మెంట్ డైరెక్టర్‌గా పని చేస్తున్న ప్రొఫెసర్ రామకిష్టయ్యతో తరచుగా సంభాషించాను. సెల్ నేను ఒక విద్యార్థి అయితే ఉస్మాన్ విశ్వవిద్యాలయంలో టాస్క్ అటాక్ కాలేజీని ఇవ్వడానికి మరియు ముఖ్యంగా పారిశ్రామిక గ్రామీణ మరియు ఆర్థిక అభివృద్ధిపై మరియు పరిశ్రమ ప్రభుత్వం మరియు విద్యా సంస్థల మధ్య పరస్పర చర్య కోసం. విద్యావేత్తలు ఆర్థికాభివృద్ధికి సంబంధించిన వారి దృష్టిని విస్తృతం చేయాలని, సిద్ధాంతాన్ని అభ్యాసానికి అనుసంధానించాలని మరియు స్థానిక మరియు రాష్ట్ర ఆర్థికాభివృద్ధిపై ఆసక్తి చూపాలని ఆయన కోరుకుంటున్నారని నేను అంచనా వేయగలను

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు. వీర తెలంగాణ విప్లవయోధ తన 17వ ఏట ఆరు నెలల పిల్లవాడిని తన ఆడబిడ్డకు అప్పగించి అజ్ఞాతంలోకి వెళ్ళి నిజాం నిరంకుశత్వం నిరసిస్తూ పోరాడిన చెన్నబోయిన కమలమ్మ గారి స్మృతి దినం.

తెలంగాణ ప్రభుత్వం చెన్నబోయిన కమలమ్మ గారి చరిత్రను 8, 9 వ తరగతి సాంఘికశాస్త్రం పుస్తకాల్లో పాఠ్యాంశంగా చేర్చారు. అలాగే గతంలో ఈమెను నోబెల్ బహుమతికి అర్హురాలుగా పేర్కొంటూ జాతీయ మహిళా సమాఖ్య ప్రతిపాదించింది. కాని అనివార్య కారణాలతో యిది నిలిచిపోయింది. ఆమె ఉద్యమ జీవితాన్ని రష్యా, జర్మనీ దేశాలు పుస్తకాలలో పొందుపరిచాయి.మహిళా దినోత్సవం సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం 2016 లో తెలంగాణ విశిష్ఠ మహిళ పురస్కారంతో సత్కరించింది.

ఆమెకు ఊహ తెలిసే నాటికే ఆమె అన్నలు మందాటి వెంకటయ్య, నారాయణ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు. వరంగల్ జిల్లా నెల్లికుదురు మండలం రంగాపూర్ గ్రామానికి చెందిన అప్పన్నతో ఆమె వివాహం ఎనిమిదో ఏట జరిగింది. వాళ్ళిద్దరికి పదేళ్ళు తేడా. పెళ్లయ్యే నాటికి ఆమె నాలుగవ తరగతి వరకు చదివింది. అప్పన్న కూడా తెలంగాణా సాయుధ పోరాటం వైపు ఆసక్తి చూపాడు. తెలంగాణా గ్రామాల్లో రజాకార్ల ఆగడాలు పెరిగి కమలమ్మ కూడా అడవి బాట పట్టింది. అప్పటికి ఆమె వయసు పదహారు. పుట్టిన బిడ్డను వదినకు అప్పగించింది. గోసి పెట్టుకొని అంగీ తొడుక్కొని తుపాకి పట్టుకొనింది. విప్లవ ప్రచారంలో విస్తృతంగా పాల్గొన్నది. దళ సభ్యురాలిగా తుపాకీపట్టడం, గుర్రపుస్వారీ చేయడం వంటి వాటిలో చాలా చురుగ్గా ఉండేది. ‘‘నేనొక్కదాన్నే కాదు చాలామంది మహిళలు ఈ పోరాటంలో పాల్గొన్నారు. నా ఆచూకి చెప్పమని పద్నాలుగేళ్ల మా చెల్లి (మోహినమ్మ)ని జైల్లో పెట్టారు. వయసుతో పనిలేకుండా ప్రతి మహిళా ఉద్యమం కోసం ముందుకొచ్చి నిలబడేది. నేను రెండోసారి నెలతప్పాక ఇంటికి వెళదామనుకున్నాను. కాని అప్పటికి ఉద్యమం చాలా వేడిగా ఉంది. ఎక్కడ కనిపిస్తే అక్కడ చంపేయడానికి రజాకార్లు కోటి కన్నులతో వెతుకుతున్నారు. దాంతో చేసేది లేక దళంలోనే కొనసాగాను’’ ఉద్యమంలో మహిళ పోరాటానికి కమలమ్మలాంటివారెందరో ఉన్నా ఆమె చేసిన త్యాగానికి ప్రతి ఒక్క మహిళా సలామ్ చెప్పకమానదు.

అది వందేళ్ళ క్రితం తెలంగాణ సమాజం. ఒక దిక్కు నిజాం రాజు నిరంకుశ పాలనతో నిజాం ప్రైవేట్ సైన్యమైన రజాకార్ల అరాచకాలు తెలంగాణ గ్రామాల్లో దోపిడీ దౌర్జన్యాలు కొనసాగిస్తుండగా, గ్రామ దేవతలైన దొరల ఆగడాలూ, వారి గడీల్లో జరిగే అత్యాచారాలకు అంతులేకుండా ఉన్న

కాలం.దొరల గడీల్లో నిమ్న కులాలు, పేద కుటుంబాల ఆడపిల్లల్ని ఎత్తుకొచ్చి వాళ్ళను లైంగిక బానిసలుగా (ఆడబాపలుగా)ఉపయోగించుకునేవారుఆ గడీలోని మగవాళ్ళు, ఆ ఇంటికి వచ్చిపోయే మగవాళ్ళు చెరబట్టిన ఆ స్త్రీల పట్ల లైంగిక దోపిడీ, దౌర్జన్యాలు చేసేవాళ్ళు. ఆ నిరుపేద చదువులు లేని స్త్రీలకు వేరే గత్యంతరం లేదు. తప్పించుకునే అవకాశం లేదు. ఎక్కడికి పోవాలో, ఎక్కడ రక్షణ పొందాలో తెలియదు. నిర్బంధంగా ఆ హింసలను భరించేవారు. యువకులను వ్యవసాయం, తమలాంటి పేదలపై దౌర్జన్యం చేసే గుండాగిరి లాంటి దుష్టమైన పనులకు బానిసలుగా వాడుకునేవాళ్ళు. అంతా వెట్టి చాకిరీ, శ్రమ దోపిడీ.నోరులేని మూగ గొడ్లలా ప్రజలు మనిషితనపు అస్తిత్వాన్ని కోల్పోయి, మానవ గౌరవం లేని, మానవ హక్కులు తెలియని దుర్భరమైన దారిద్ర్యంలో శవ ప్రాయమైన బతుకులు వెళ్ళదీసేవాళ్ళు. ఆనాటి సమాజాన్ని యథాతథంగా చిత్రించిన దాశరథి రంగాచార్య యదార్ధ నవల 'చిల్లర దేవుళ్ళు'.

కరణం దొరల దగ్గర ఉన్న ఆడబాపకు పుట్టిన రంగమ్మతో దొరల దగ్గర గుమాస్తాగా పనిచేస్తున్న చెరుకు రంగారావు అనే వ్యక్తి పెళ్ళి తంతు లేకుండా సహజీవనం చేశాడు. వారికి ఐదుగురు సంతానం. నాలుగవ సంతానంగా కమలమ్మ జన్మించారు. ఆనాటి వ్యవస్థలో అగ్రకులాలైన రెడ్డి, వెలమ, బ్రాహ్మణ, కరణం, కోమట్లు, చిన్న కులాల్లోని ఆడపిల్లల్ని కొనుక్కొని వారితో పెళ్ళి తంతు లేకుండానే లైంగిక సహజీవనం చేసేవాళ్ళు. వారికి కలిగిన పిల్లలకు తండ్రి వైపు ఇంటి పేరు పెట్టుకోవడానికి కూడా దొరలకు భయపడేవాళ్ళు.ఇలాంటి క్రూరమైన సమాజం గురించి వాస్తవాలు తెలుసుకుంటే మనకు స్పార్టకస్, రూట్స్, టామ్‌మామ ఇల్లు, ఇంకా రష్యన్ విప్లవానికి ముందున్న సమాజాన్ని చిత్రించిన ప్రపంచ ప్రఖ్యాత మాక్సిమ్ గోర్కి 'అమ్మ' నవలలోని ఎన్నో సంఘటనలూ, దృశ్యాలూ స్ఫురిస్తాయి.

1946వ సంవత్సరంలో కమ్యూనిస్టు పార్టీ వీర తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటం ప్రకటించింది. నీచమైన, నికృష్టమైన బతుకులీడుస్తున్న పేద యువతీ యువకులు ఆ పోరాటంలోకి వెళ్ళారు.వారికి చదువులు తెలియదు. ప్రాపంచిక పరిణామాల జ్ఞానమే లేదు. వెనకా ముందూ ఏ అండా, ఏ బలమూ లేదు. కేవలం కమ్యూనిస్టు పార్టీ పిలుపు మేరకు వేలాది మంది యువతీ యువకులు ఆ పోరాటంలో అజ్ఞాత దళ సభ్యులుగా చేరారు.వరంగల్ జిల్లా నెల్లికుదురు మండలంలోని  నేనాల గ్రామానికి చెందిన కమలమ్మకు మరిపెడ మండలంలోని కిర్లంచర్ల గ్రామానికి చెందిన చెన్నబోయిన ముకుందంతో తన 9వ ఏట పెళ్ళి జరిగింది. ఆమె ఇద్దరు అన్నలూ సాయుధ పోరాటంలోకి వెళ్ళిపోయారు. తన 17వ ఏట ఆరు నెలల పిల్లవాడిని తన ఆడబిడ్డకు అప్పగించి ఆమె కూడా అజ్ఞాతంలోకి వెళ్ళింది.

దళ సభ్యులతో కలిసి గంజీ జావ కాచుకుని తాగుతూ పార్టీ నిర్దేశించిన పనులు చేసింది కమలమ్మ. క్యాంపులు మారుతూ మైళ్ళకొద్దీ అడవుల్లో నడుస్తూ ఖమ్మం, మానుకోట, గార్ల జాగీర్లు తిరిగింది. ఆ సమయంలోనే ఉద్యమంలో ఉన్న మల్లు స్వరాజ్యం, అచ్చమాంబలను కలుసుకుంది.ఆమె పాటలు పాడుతూ ప్రజా కళాకారిణిగా రూపుదిద్దుకుంది. అజ్ఞాత దళ సభ్యురాలిగా వైజ్ఞానిక దళంలో పనిచేసింది. శిక్షణ తీసుకొని గాయపడిన కామ్రేడ్లకు ఇంజక్షన్లు ఇవ్వడం, ప్రాథమిక చికిత్సలు, సేవలూ చేయడం చేసేది. పార్టీ సర్క్యులర్లనూ రాసేది. ఆ రోజుల్లో గ్రామ రక్షణ, ఆత్మ రక్షణ దళాలు చేతికి ఏది దొరికితే అది ఆయుధంగా చేసుకొని కారప్పొడి జాడీలు, వడిసెలరాళ్ళు చేతబట్టి రజాకార్లనూ, పోలీసులనూ ఎదుర్కొనేవి. దళ సభ్యులు అన్ని రకాల శిక్షణలూ పొందాల్సి వచ్చేది.

కమలమ్మ అజ్ఞాత జీవితంలో మరో మగ శిశువుకు జన్మనిచ్చింది. పిల్లవాడు ఆరు నెలల ప్రాయంలో ఉన్నప్పుడు దళ సభ్యుల ప్రాణాలకు ప్రమాదమని ఎక్కడైనా వదిలిపెట్టి రమ్మని నాయకులు ఆదేశించారు. మరో కామ్రేడ్ సాయంతో రెండు రోజులు నడిచిపోయి ఇల్లందు (బొగ్గుట్ట) ప్రాంతంలో ఒక కోయ కార్మికునికి పసివాడ్ని ఇచ్చేసి ఏడ్చుకుంటూ తిరిగొచ్చి దళాల్లో కలిసింది ఆ తల్లి.

అణగారిన జాతి జనుల విముక్తి కోసం నాటి పోరాటంలో ప్రజలు చేసిన త్యాగాలు అంతులేనివి. కన్న పసిపిల్లలను సైతం వారు త్యాగం చేశారు. 90 ఏళ్ళు దాటిన వయస్సులో ఆమెను నాటి దళ జీవితం గురించి ఎవరు, ఎప్పుడు మాట్లాడించినా తాను ఒదిలేసి తిరిగి చూడకుండా వచ్చేసిన తన కన్నబిడ్డను తల్చుకొని భోరున విలపించడం హృదయ విదారకంగా ఉండేది.

1951లో సాయుధ పోరాట విరమణ అనంతరం హైదరాబాద్ స్టేట్‌ను స్వాధీనం చేసుకున్న యూనియన్ సైన్యాలు విప్లవకారులను కనిపిస్తే కాల్చేస్తున్న దశలో అజ్ఞాత విప్లవ దళాలు బయటి ప్రపంచంలోకి రాకుండా అజ్ఞాతంగానే ఉండిపోయారు.1952 తర్వాత బయటి ప్రపంచంలోకి వచ్చి బతుకుపోరులో క్రొత్తగా తమ ప్రయాణం కొనసాగించారు కమలమ్మ, అప్పన్న (ముకుందం)లు. విప్లవ జీవిత పంథా కొనసాగిస్తూనే తమ ఐదుగురు పిల్లలను ప్రజా కళాకారులుగా తయారుచేశారు. మహిళా సంఘాలకు, అనేక కార్మిక సంఘాలకు నాయకులుగా పనిచేశారు.పీడిత ప్రజల విముక్తి కోసం సాగిన ఆ మహత్తరమైన రైతాంగ సాయుధ పోరాటంలో స్త్రీలెందరో తమ కౌమార్య, యవ్వనాల్ని ధారపోసి పనిచేశారు. అత్యంత కష్టతరమైన అజ్ఞాత జీవితాన్ని గడిపి తమ యోధత్వాన్ని నిరూపించుకున్నారు.

తమకు ఉద్యమం త్యాగశీలతనూ, క్రమశిక్షణనూ నేర్పిందనీ, పార్టీలో స్త్రీల పట్ల గౌరవంగా ఉండేవారనీ, తప్పులు చేసిన వారికి కఠిన శిక్షలు ఉండేవనీ కమలమ్మ చెప్పారు. చేసిన పని చాలా కష్టమైనదీ, కఠినమైనదీ అయినా ఎప్పుడూ వృధా పోదనీ, పనిలో మజా ఉన్నదంటారు.

……

హీనాతిహీనమైన వ్యవస్థ కోరల్లోంచి సాహసోపేతమైన ప్రజా పోరాట ఉద్యమకారిణిగా ఎదిగిన ఆ అసమాన్య ధీరోదాత్తమైన మహిళ వీరోచిత చరిత్ర చిరస్థాయిని పొందుతుంది. వర్తమాన సమాజంలోని ఉద్యమకారులకూ, మహిళా ఉద్యమాలకూ దిక్సూచిగా ఉంటుంది కమలమ్మ 90 ఏళ్ళ సంపూర్ణ జీవిత గమనం.

స్త్రీలపరంగా చరిత్ర నిర్మాణానికి సందేశాత్మక స్ఫూర్తినిస్తుంది ఆమె బతుకు పయనం. "స్త్రీ శక్తి సంఘటన" బృందం వారి అన్వేషణ, పరిశోధనలో వెలికివచ్చిన 'మనకు తెలియని మన చరిత్ర'లో సి.హెచ్. కమలమ్మ, సుగుణమ్మ, చిట్యాల అయిలమ్మ, ప్రియంవద, ఆరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం, ప్రమీలాతాయి, ఎరుకల గండెమ్మ, సూర్యావతి, పెసర సత్తెమ్మ, సాలమ్మ, లలితమ్మ, వజ్రమ్మ, రజియాబేగంలు ఆ సమూహంలోని కొందరు పోరు వనితలు మాత్రమే.

ఆధునిక భారతదేశంలో ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలిగా, మానవ హక్కుల కార్యకర్తగా, సంస్కరణ ఉద్యమాలతో నవలోకపు ద్వారాలు తెరిచిన వీరాంగన సావిత్రీబాయి ఫూలే అస్తమించిన మార్చి 10న ఆమెను సంస్మరించుకున్న కొన్ని గంటల వ్యవధిలోనే 11 మార్చి 2018న కమలమ్మ చివరి శ్వాసను వదిలారు. ఆమె కంచుకంఠంతో పాడిన పాటలు ఇంకా వినిపిస్తూనే ఉన్నాయి. ఆమెలాంటి వీరవనితలు ఆశించిన సామ్యవాద సమాజం ఏర్పడేంత వరకు ఆ పాటలు ప్రవచిస్తూ ఈ వ్యవస్థకు చైతన్య స్పృహ కలిగిస్తూనే ఉంటాయి. ఎత్తిన శ్రామిక వర్గపు ఆశయాల జెండాను కడవరకూ ఎత్తిపట్టిన నిబద్ధత ఆమెది. ఓరుగల్లు గడ్డమీద ఆమె తొలితరం విప్లవాల పురిటి బిడ్డ. కాకతి రుద్రమ ధీరత్వం, అడవి బిడ్డలు సమ్మక్క-సారక్కల జాతి పౌరుషం, వీరత్వం కలబోసిన వీరనారీ శిరోమణి, త్యాగాలు చాలు పోస్తూ కష్టాల కడలినీదిన 'ఒక తల్లి' చెన్నబోయిన కమలమ్మ సాహసం, త్యాగం చిరస్మరణీయం! ఆమెకు మన నీరాజనాలు!

వరంగల్ జిల్లా నెల్లికుదురు మండలంలోని నేనాల గ్రామానికి

చెందిన కమలమ్మకు మరిపెడ మండలంలోని కిర్లంచర్ల గ్రామానికి చెందిన చెన్నబోయిన ముకుందంతో తన 9వ ఏట పెళ్ళి జరిగింది. ఆమె ఇద్దరు అన్నలూ సాయుధ పోరాటంలోకి వెళ్ళిపోయారు. తన 17వ ఏట ఆరు నెలల పిల్లవాడిని తన ఆడబిడ్డకు అప్పగించి ఆమె కూడా అజ్ఞాతంలోకి వెళ్ళింది.దళ సభ్యులతో కలిసి గంజీ జావ కాచుకుని తాగుతూ పార్టీ నిర్దేశించిన పనులు చేసింది కమలమ్మ. క్యాంపులు మారుతూ మైళ్ళకొద్దీ అడవుల్లో నడుస్తూ ఖమ్మం, మానుకోట, గార్ల జాగీర్లు తిరిగింది. ఆ సమయంలోనే ఉద్యమంలో ఉన్న మల్లు స్వరాజ్యం, అచ్చమాంబలను కలుసుకుంది.

ఆమె పాటలు పాడుతూ ప్రజా కళాకారిణిగా రూపుదిద్దుకుంది. అజ్ఞాత దళ సభ్యురాలిగా వైజ్ఞానిక దళంలో పనిచేసింది. శిక్షణ తీసుకొని గాయపడిన కామ్రేడ్లకు ఇంజక్షన్లు ఇవ్వడం, ప్రాథమిక

చికిత్సలు, సేవలూ చేయడం చేసేది. పార్టీ సర్క్యులర్లనూ రాసేది. ఆ రోజుల్లో గ్రామ రక్షణ, ఆత్మ రక్షణ దళాలు చేతికి ఏది దొరికితే అది ఆయుధంగా చేసుకొని కారప్పొడి జాడీలు, వడిసెల రాళ్ళు చేతబట్టి రజాకార్లనూ, పోలీసులనూ ఎదుర్కొనేవి. దళ సభ్యులు అన్ని రకాల శిక్షణలూ పొందాల్సి వచ్చేది.

కమలమ్మ అజ్ఞాత జీవితంలో మరో మగ శిశువుకు జన్మనిచ్చింది. పిల్లవాడు ఆరు నెలల ప్రాయంలో ఉన్నప్పుడు దళ సభ్యుల ప్రాణాలకు ప్రమాదమని ఎక్కడైనా వదిలిపెట్టి రమ్మని నాయకులు ఆదేశించారు. మరో కామ్రేడ్ సాయంతో రెండు రోజులు నడిచిపోయి ఇల్లందు (బొగ్గుట్ట) ప్రాంతంలో ఒక కోయ కార్మికునికి పసివాడ్ని ఇచ్చేసి ఏడ్చుకుంటూ తిరిగొచ్చి దళాల్లో కలిసింది ఆ తల్లి.అణగారిన జాతి జనుల విముక్తి కోసం నాటి పోరాటంలో ప్రజలు చేసిన త్యాగాలు అంతులేనివి. కన్న పసిపిల్లలను సైతం వారు త్యాగం చేశారు. 90 ఏళ్ళు దాటిన వయస్సులో ఆమెను నాటి దళ జీవితం గురించి ఎవరు, ఎప్పుడు మాట్లాడించినా తాను ఒదిలేసి తిరిగి చూడకుండా వచ్చేసిన తన కన్నబిడ్డను తల్చుకొని భోరున విలపించడం హృదయ విదారకంగా ఉండేది.1951లో సాయుధ పోరాట విరమణ అనంతరం హైదరాబాద్ స్టేట్‌ను స్వాధీనం చేసుకున్న యూనియన్ సైన్యాలు విప్లవకారులను కనిపిస్తే కాల్చేస్తున్న దశలో అజ్ఞాత విప్లవ దళాలు బయటి ప్రపంచంలోకి రాకుండా అజ్ఞాతంగానే ఉండిపోయారు.1952 తర్వాత బయటి ప్రపంచంలోకి వచ్చి బతుకుపోరులో క్రొత్తగా తమ ప్రయాణం కొనసాగించారు కమలమ్మ, అప్పన్న (ముకుందం)లు. విప్లవ జీవిత పంథా కొనసాగిస్తూనే తమ ఐదుగురు పిల్లలను ప్రజా కళాకారులుగా తయారుచేశారు. మహిళా సంఘాలకు, అనేక కార్మిక సంఘాలకు నాయకులుగా పనిచేశారు.

పీడిత ప్రజల విముక్తి కోసం సాగిన ఆ మహత్తరమైన రైతాంగ సాయుధ పోరాటంలో స్త్రీలెందరో తమ కౌమార్య, యవ్వనాల్ని ధారపోసి పనిచేశారు. అత్యంత కష్టతరమైన అజ్ఞాత జీవితాన్ని గడిపి తమ యోధత్వాన్ని నిరూపించుకున్నారు.తమకు ఉద్యమం త్యాగశీలతనూ, క్రమశిక్షణనూ నేర్పిందనీ, పార్టీలో స్త్రీల పట్ల గౌరవంగా ఉండేవారనీ, తప్పులు చేసిన వారికి కఠిన శిక్షలు ఉండేవనీ కమలమ్మ చెప్పారు. చేసిన పని చాలా కష్టమైనదీ, కఠినమైనదీ అయినా ఎప్పుడూ వృధా పోదనీ, పనిలో మజా ఉన్నదంటారు.హీనాతిహీనమైన వ్యవస్థ కోరల్లోంచి సాహసోపేతమైన ప్రజా పోరాట ఉద్యమకారిణిగా ఎదిగిన ఆ అసమాన్య ధీరోదాత్తమైన మహిళ వీరోచిత చరిత్ర చిరస్థాయిని పొందుతుంది. వర్తమాన సమాజంలోని ఉద్యమకారులకూ, మహిళా ఉద్యమాలకూ దిక్సూచిగా ఉంటుంది కమలమ్మ 90 ఏళ్ళ సంపూర్ణ జీవిత గమనం.స్త్రీలపరంగా చరిత్ర నిర్మాణానికి సందేశాత్మక స్ఫూర్తినిస్తుంది ఆమె బతుకు పయనం. ”స్త్రీ శక్తి సంఘటన” బృందం

వారి అన్వేషణ, పరిశోధనలో వెలికివచ్చిన 'మనకు తెలియని మన చరిత్ర'లో సి.హెచ్. కమలమ్మ, సుగుణమ్మ, చిట్యాల అయిలమ్మ, ప్రియంవద, ఆరుట్ల కమలాదేవి, మల్లు స్వరాజ్యం, ప్రమీలాతాయి, ఎరుకల గండెమ్మ, సూర్యావతి, పెసర సత్తమ్మ, సాలమ్మ, లలితమ్మ, వజ్రమ్మ, రజియాబేగంలు ఆ సమూహంలోని కొందరు పోరు వనితలు మాత్రమే.

ఆధునిక భారతదేశంలో ప్రథమ మహిళా ఉపాధ్యాయురాలిగా, మానవ హక్కుల కార్యకర్తగా, సంస్కరణ ఉద్యమాలతో నవలోకపు ద్వారాలు తెరిచిన వీరాంగన సావిత్రీబాయి ఫూలే అస్తమించిన మార్చి 10న ఆమెను సంస్మరించుకున్న కొన్ని గంటల వ్యవధిలోనే 11 మార్చి 2018న కమలమ్మ చివరి శ్వాసను వదిలారు. ఆమె కంచుకంఠంతో పాడిన పాటలు ఇంకా వినిపిస్తూనే ఉన్నాయి. ఆమెలాంటి వీరవనితలు ఆశించిన సామ్యవాద సమాజం ఏర్పడేంత వరకు ఆ పాటలు ప్రవచిస్తూ ఈ వ్యవస్థకు చైతన్య స్పృహ కలిగిస్తూనే ఉంటాయి. ఎత్తిన శ్రామిక వర్గపు ఆశయాల జెండాను కడవరకూ ఎత్తిపట్టిన నిబద్ధత ఆమెది. ఓరుగల్లు గడ్డమీద ఆమె తొలితరం విప్లవాల పురిటి బిడ్డ. కాకతి రుద్రమ ధీరత్వం, అడవి బిడ్డలు సమ్మక్క-సారక్కల జాతి పౌరుషం, వీరత్వం కలబోసిన వీరనారీ శిరోమణి, త్యాగాలు చాలు పోస్తూ కష్టాల కడలినీదిన 'ఒక తల్లి' చెన్నబోయిన కమలమ్మ సాహసం, త్యాగం చిరస్మరణీయం! ఆమెకు మన నీరాజనాలు!

అల్లాడి రాజ్ కుమార్

కె.ఆశన్న

ఎల్కోటి ఎల్లారెడ్డి

దాస్యం ప్రణయ్ భాస్కర్

బిరుదు రాజమల్లు

అప్కారి కిషన్ దాస్

హరినారాయణ

కందుల అనంత రామారావు

కొమిరెడ్డి రాములు

కావేటి సమ్మయ్య

గడ్డం సుశీల బాయ్

ప్రజాస్వామిక తెలంగాణ స్వాప్నికుడు, దార్శనికుడు – ఆకుల భూమన్న ( నేడు డిసెంబర్ 24, 2017 నాల్గవ వర్ధంతి )

## తెలంగాణ ఉద్యమ శక్తి ఆకుల భూమయ్య ( నేడు ఏప్రిల్ 8 జయంతి)

ప్రజాస్వామిక తెలంగాణ అనే పదానికి పర్యాయపదమైన , సమసమాజ పోరాట ప్రతిరూపమైన ఆకుల భూమన్న కరీంనగర్ ( ప్రస్తుత పెద్దపల్లి ) జిల్లాలోని జూలపల్లి మండల కాచాపూర్ గ్రామములో ఏప్రిల్ 8 ,1950 వ సంవత్సరములో ఆకుల రత్నమ్మ –వెంకటయ్య అనే మట్టిని నమ్ముకొని బ్రతికే మున్నూరుకాపు వ్యవసాయ దంపతులకు రెండో సంతానంగా జన్మించిండు. మొదటి కొడుకు చనిపోవడముతో దున్నుకునే నేలని , భూదేవిని మొక్కి ఈ కొడుకు బ్రతికిన చచ్చిన నీ పేరేనని అని భూదేవర (భూమిని ) మొక్కి భూమన్న అని పేరు పెట్టింన్రు. ఒకటి నుండి మూడో తరగతి వరకు కాచాపూర్ లోనే చదివిన భూమన్నని హుషారు ఉండడముతో ఐదవ తరగతికి ప్రమోట్ చేసింన్రు. ఆరు నుండి 10 వరకు పెద్దపల్లి లో చదువుకున్నడు. భూమన్న మంచి స్పోర్ట్స్ మాన్ . ఈత పోటీల్లో , కబడ్డీ , క్యారమ్స్ లో నంబర్ వన్ .ఎన్ సీ సీ లో కూడా ఉత్తమ విద్యార్థి. వ్యవసాయం పనుల్లో నాగలి పట్టి దున్నడం మొదలు నారేసుడు , ఒడ్లు చెక్కుడు , కోతలు, బంతికొట్టుడు , దులుపుడు భూమన్నకి రాని పని లేదు. చేయని పని లేదు. పొద్దున పూట పనికి వంగిందంటే పొద్దుగూకేదాక మొస్స అనకుండ పని చేసేవాడు. బంధువుల పెండ్లిలకు ఎడ్ల బండ్ల మీద పోయేటపుడు సవారి వేసి భూమన్న బండే ముందు నిలిపేవాడు. నక్షల్బరి వసంత మేఘ గర్జన తెలంగాణ విద్యార్థి లోకం మీద ప్రభావం వేస్తున్న సమయములోనే 1969 లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ప్రారంభమైంది. ఈ 1969 లో కరీంనగర్ లో పీయూసీ (ఇంటర్మీడియట్ ) చదువుతున్న భూమన్న కరీంనగర్ అదిలాబాద్ జిల్లాల ప్రత్యేక తెలంగాణ పోరాట ఉద్యమ విద్యార్థి నాయకుడిగా పనిచేసిండు. తెలంగాణ పోరాటములో పాల్గొని జైలుకెళ్లిండు.అప్పటి నుండి చట్టబద్ధ ప్రజాస్వామిక ఉద్యమాల్లో 40 ఏండ్లు పాల్గొన్నాడు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమం తాత్కాలికంగా ఆగిపోయినపుడు నిరుత్సాహపడకుండా తన అవగాహనను మరింత విస్తృతపరచుకొని జగిత్యాల జైత్రయాత్రలో పాల్గొన్నాడు. జగిత్యాల సిరిసిల్లా పోరాటాలతోపాటు కాచాపూర్ పెద్దపల్లి ప్రాంతాలలో భూస్వాములకి వ్యతిరేకంగా రైతుకూలీలని పాలేరులని ఏకం చేసి పోరాడిండు. ఈ సంధర్భములోనే కాచాపూరు లో అనుమానాస్పదంగా హత్యకు గురైన భూస్వామి కేసులో భూమయ్యకి జీవితకాలం జైలు శిక్ష పడింది. ఈ కేసులో వెనుకడుగేయకుండా భయపడకుండా సుప్రీం కోర్టుకెళ్లి తాను నిర్దోషినని నిరూపించుకున్నడు. 70 వ దశకములో కరీంనగర్ , అదిలాబాద్ జిల్లాల్లో జరిగిన భూస్వామ్య వ్యతిరేక పోరాటాల్లో పాల్గొన్నాడు. జమ్మికుంటలోని ఆదర్శ కాలేజీలో డిగ్రీ పూర్తి చేసిన భూమన్న ఆ తర్వాత ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చినప్పటి నుండి 80 వ దశకములో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యంగా కామన్ స్కూల్ , శాస్త్రీయ విద్యా విధానం అమలు కావాలని అనేక ఉద్యమాలు నిర్వహించి రాష్ట్రవ్యాప్తంగా ఉపాధ్యాయులను ఏపీటీఎఫ్ ఆ తర్వాత డీటీఎఫ్ వైపు నిలబెట్టడములో ప్రముఖ పాత్ర పోషించిండు. ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయుల జీతాల పెంపుపై , అన్ ఎయిడెడ్ ఉపాధ్యాయుల సమస్యలపై , నిత్యవసర ధరల తగ్గింపుకై పోరాడిండు.1972 లో పాలమూర్ లో కార్మికులకు 2 గంటల సమయాన్ని పట్టపగలు విశ్రాంతి ఇప్పించటానికి శివారెడ్డి అనే కాంట్రాక్టర్ తో పోరాడడానికి ఊరిలో ఉన్న యువకులని వెంట బెట్టుకొని పోరాడి కార్మికులకు విశ్రాంతి కల్పించిండు. 1973 లో పాలేర్ల జీతాలు పెంచడానికి పాలేర్లపని బంద్ చేయించి వాళ్ళతో సమ్మె చేయించిండు. ఆ సంధర్భములో భూస్వాములతో వారి ఏజెంటులతో గొడవలు పడి ఇబ్బందులనెదుర్కొన్నడు. ఉపాధ్యాయ వృత్తి చేపట్టినంక ఉపాధ్యాయుల హక్కుల కొరకు

చేసిన పోరాటాలు మరువలేనివి. ఉపాధ్యాయ సంఘాలు కేవలం తమ సమస్యలకే పరిమితం కాకుండా సమాజం ఇచ్చిన బాధ్యతతో ప్రజల కోసం పని చేసే సంస్థలుగా ఎదగాలని ఆయన నిరంతరం తపనపడి ఆ మార్గములో వాటిని కొంతవరకైనా నడిపించడములో విజయవంతం అయిండు. ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చినప్పటి నుండి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ముఖ్యంగా కామన్ స్కూల్ , శాస్త్రీయ విద్యావిధానం అమలు కావాలని అనేక ఉద్యమాలు నిర్వహించి మొదట పీఆర్టీయూ లో చేరి ఉపాధ్యాయుల హక్కుల పోరాటాలకు నాయకత్వం వహించి తర్వాత ఏపీటీఎఫ్ ని తెలంగాణలో బలోపేతం చేసిండు.ఆ తదనంతరం డెమొక్రాటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్ ) ని స్థాపించిండు. విద్యా విధానములో కామన్ స్కూల్స్ విద్య కోసం పోరాటం చేసిండు. ఉపాధ్యాయులకు సైద్ధాంతికంగా అవగాహన కల్పిస్తే సమాజానికి ఉద్యమానికి శక్తిగా మారుతారని వారికి సదస్సులు అధ్యయన వేదికలు నిర్వహించుకుంటూ స్వయంగా తత్వశాస్త్రం రాజకీయ అర్థ శాస్త్రం బోధించేవాడు. దీనివల్ల చాలామంది ఉపాధ్యాయులు ఇతర ప్రజా సంఘాలకు నాయకత్వంవహించేవారిగా ఎదిగారు. శాస్త్రీయ విద్య అనే పుస్తకాన్ని 2013 లో ప్రచురించిండు. ప్రైవేటు ఉపాధ్యాయులకు కనీస వేతనం ఇప్పించటానికి గోదావరిఖనిలో జరిపిన చర్చలు , ప్రభుత్వముతో జరిపిన సంప్రదింపులు చెప్పుకోదగినవి. 1993 లో గోదావరిఖనిలో జరిగిన ప్రైవేటు స్కూల్స్ యజమానులతో మాట్లాడే సంధర్భములో ఒక నాయకుడు మీ ఆరుగురు తమ్ముల్లకు సింగరేణి ఉద్యోగాలు ఇప్పిస్తాను , టీచర్ల విషయములో మా జోలికి రావద్దని కోరగా జవాబుగా నా ఆరుగురు తమ్ముళ్ళు కాదు 6 వేల మంది తమ్ముల్ల కొరకు మాట్లాడుతున్నాను అన్నడు. 1969 తెలంగాణ ఉద్యమం పాలకుల కుట్రలకు బలైన నేపథ్యములో తెలంగాణ సాధన ఉద్యమాన్ని నిలబెట్టడడానికై చేసిన కృషిలో కొనసాగింపుగానే మహబూబ్ నగర్ , భువనగిరి, సిద్ధిపేట తో సహా అనేక సభలు 1997 వరంగల్ డిక్లరేషన్ సభకి ప్రాతిపధికగా మారినయి.1975 లో ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడి పదహారు రోజులు జైలు జీవితం గడిపిండు. 1996 లో ఏఐపీఆర్ఎఫ్ నిర్వహించిన " జాతుల సమస్య " సదస్సుతో ప్రేరణ పొందిన భూమన్న మలిదశ తెలంగాణ ఉద్యమములో ప్రత్యేక ప్రజాస్వామిక తెలంగాణ ద్వారానే తెలంగాణ ప్రజల సమస్యకు పరిష్కారం లభిస్తుందని విశ్వసించిండు. 1997 లో వరంగల్ లో జరిగిన ఏఐపీఆర్ఎఫ్ సభలో తన భావాలను స్పష్టంగా ప్రకటించిండు. అదే స్ఫూర్తితో ప్రజాస్వామిక తెలంగాణ సాధన లక్ష్యముతో ఏర్పడిన జనసభకి 1998 లో వ్యవస్థాపక కన్వీనర్ బాధ్యతలు నిర్వహించిండు." తెలంగాణ జనసభ" ని స్థాపించి వేలాది గ్రామాల్లో ప్రజాస్వామిక ప్రత్యేక తెలంగాణ కార్యక్రమాన్ని తీసుకెళ్లిండు. తెలంగాణ స్టూడెంట్స్ ఫెడరేషను (టీఎస్ఎఫ్) ని స్థాపించి విద్యార్థులు గ్రామాలకు వెళ్ళినపుడు వారితో వందలాది గ్రామాలకు భూమన్న వెళ్ళి ప్రజలను చైతన్యం చేసిండు. ఇది తెలంగాణ గురించి ఏర్పడిన తొలి విద్యార్థి సంఘం . ఆ కాలములో తెలంగాణ రాష్ట్ర డిమాండ్ ఎందుకోసం తలెత్తుతున్నది , దానికి గల ఆర్థిక ,రాజకీయ ,సాంస్కృతిక కారణాలను విశ్లేశించిండు , విస్తారంగా రాసిండు. అదే సమయములో ఇన్ని సంవత్సరాలుగా కోస్తాంధ్ర ,రాయలసీమ పెట్టుబడిదారులు తెలంగాణని ఎలా వివక్షకి , దోపిడీకి గురి చేస్తున్నారో బహిర్గతపరుస్తూ 610 జీ.ఓ. సమస్యని మొట్టమొదటిసారిగా వెలుగులోకి తెచ్చిండు. 1970-80 అదిలాబాద్ , కరీంనగర్ వరంగల్ జిల్లాల్లో ఉరకలేస్తున్న విప్లవోద్యమ కార్యకర్తలకు పాఠాలు బోధించిన ప్రజా ఉద్యమాల గురువు ఆకుల భూమన్న. మూడు తరాలకు తత్వశాస్త్రం , రాజకీయ అర్థశాస్త్రం బోధించిండు. కుల అణచివేతకు వ్యతిరేకంగా జరుగుతున్నా పోరాటాలకు మద్ధతునిస్తూ ప్రచారం చేసిండు. 1996 లో అసెంబ్లీలో హన్మకొండ ఎమ్మెల్యే దాస్యం ప్రణయ్ బాస్కర్ " తెలంగాణ " అనే మాట అన్నందుకు ఆ పదాన్ని వాడడానికి వీలు లేదని స్పీకర్ యనమాల రామకృష్ణుడు రూలింగ్ ఇచ్చి సభ నుండి సస్పెండ్ చేయాల్సి వస్తదన్నందుకు నిరసనగా ప్రణయ్ బాస్కర్ రాజీనామా చేసినటువంటి నిర్బంధ సంధర్భములో , తన ఉద్యమ సహచరులు తెలంగాణ జనసభ సాంస్కృతిక కళా సమితి బెల్లి లలిత , కనకాచారీలు హత్యకి గురై , గద్దర్ పై కాల్పులు జరిగి హత్యా ప్రయత్నం జరిగినపుడు భూమన్న తన గలాన్ని వినిపించడము ఆపలేదు. ఉద్యమాన్ని నడపడములో తొణకలేదు. ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యములో తెలంగాణ జనసభ ఏర్పడడము తెలంగాణ ఉద్యమ చరిత్రలో మరో చారిత్రక మలుపు. ఈ సంధర్భములో ఉద్యమ తీవ్రత అవసరాన్ని గుర్తించి పలు పోరాట

శక్తులని ఐక్యం చేయడానికి భూమన్న అందరితో చర్చించడం ఫలితంగా జులై 2006 లో " తెలంగాణ ఐక్య కార్యాచరణ కమిటీ " ఏర్పడింది.
భూమయ్య  ప్రజాస్వామ్య తెలంగాణ కోసం తెలంగాణ ప్రజల స్వాతంత్ర్యం కోసం ఆయన నిరంతరం పరితపించారన్నారు. ఆయన బతికుంటే తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజాస్వామ్య తెలంగాణ కోసం ఆయన పోరాటాన్ని కొనసాగించేవారని తెలిపారు.తెలంగాణ ప్రజా ఫ్రంట్ అధ్యక్షుడు, ఉపాధ్యాయ ఉద్యమ నేత ఆకుల భూమయ్య (63) మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలయ్యారు. మంగళవారం సాయంత్రం హైదరాబాదులోని బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన 'ప్రజాస్వామ్య తెలంగాణ' పుస్తకావిష్కరణ సభలో పాల్గొని అడిక్‌మెట్‌లోని తన నివాసానికి 'చేతక్' వాహనంపై తిరిగి బయలుదేరారు. రాత్రి పది గంటల సమయంలో ఆయన వాహనాన్ని జీహెచ్ఎంసీకి చెందిన టిప్పర్ ఢీకొనడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందారు
భూమయ్యను ఆందోళనకు గురిచేసిన మరో అంశం ఉద్యోగుల పునరావాసం చర్యలు. ఎన్టీఆర్ హయాంలోనే 60 వేల మంది ఉద్యో గులు తెలంగాణ ప్రాంత ఉద్యోగాలను కొల్లగొట్టారిన తేల్చగా, వీటిని సరిదిద్దాల్సింది పోయి, హైదరాబాద్‌ను ఫ్రీజోన్‌గా మార్చి, ఆరో జోన్‌కు చెందాల్సిన ఉద్యోగాన్నీ ఆంధ్ర, సీమ ప్రాంతాల వారు తన్నుకుపోయా రని, దీనిపై 610 జీవోపై విచారణ చేసిన గిర్‌గ్లానీ కమిషన్ కూడా దీన్ని నిర్ధారించింది. ఇలా తెలంగాణ వారి ఉద్యోగాల్ని ఆనుభవించిన ప్రాంతీయేతరులను గుర్తించి వెనక్కి పంపాల్సింది పోయి, వారికి ఆప్షన్ పేరున తెలంగాణలోనే ఉండే విధంగా డ్రాఫ్ట్ బిల్లులో పొందు పర్చడం అన్యాయమని, అలాగే పదవీ విరమణ పొందిన వారిని కూడా నచ్చిన ప్రాంతంలో పెన్షన్ తీసుకునేలా అవకాశం ఇవ్వడం తెలంగాణ వారికి జరిగిన అన్యాయాన్ని కొనసాగించమేనని, అసలు తెలంగాణ ఉద్యమం ఉద్యోగాల విషయంతోనే మొదలైతే, తెలంగాణ ఏర్పడిన తర్వాత కూడా ఈ సమస్య ఇలాగే కొనసాగితే, తెలంగాణ ఏర్పడి ప్రయోజనం ఏంటని భూమయ్య ప్రశ్నించారు. ఈ ఉద్యోగుల పిల్లలు ఇక్కడి పుట్టిపెరిగి, చదువుకోవడవతో తెలంగాణవాసులుగానే గుర్తించే విధానం కూడా తెలంగాణ యువకులకు జరిగే మరో తీరని అన్యాయమని, డ్రాఫ్ట్ బిల్లులో ఉద్యోగాల పంపిణీ విషయం స్పష్టంగా లేదని, రాష్ట్ర విభజన తర్వాత మరింత గందరగోళ పరిస్థితి ఏర్పడి, కోర్టుల కెక్కే ప్రమాదం ఉంటుందని అభిప్రాయపడ్డారు.
విద్యాలయాల్లో మరికొంత కాలం ఇప్పుడున్న అడ్మిషన్ విధానాన్నే కొనసాగించాలని డ్రాఫ్ట్ బిల్లులో పొందుపర్చడంలో సారంలేని తెలం గాణకు నిదర్శనమని, ప్రస్తుతం ఉన్న అత్యధిక కళాశాలలను (ఇంజినీ రింగ్, ఫార్మసీ, మెడికల్, ఉపాధ్యయ శిక్షణ మొదలైనవి) కాపాడాలనే దురుద్దేశంతోనే ఈ అవకాశాన్ని కల్పిస్తున్నారని, నిర్ద్వ ందంగా తెలంగాణ ప్రాంతంలోని కళాశాలల్లో కేవలం తెలంగాణ వారి పిల్లలకే అవకాశం కల్పించాలని, ఈ నిబంధన పాటించడం ఇష్టంలేని కాలేజీలు మూసు కోవాలని, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ప్రభుత్వం స్వాధీనం చేసుకోవాలని భూమయ్య అభిప్రాయపడ్డారు.ఈ అంశాలన్నీ ఆంక్షలతో ఉండడమే కాకుండా, తెలంగాణకు అడ్డంకిగా కూడా ఉంటున్నాయని, తెలంగాణ నాయకులకు తెలంగాణ వస్తే అన్ని సమస్యలు పరిష్కరించబడినట్లేనని భావిస్తున్నారని, అందుకే వారు కాంగీ భజన ప్రారంభించారన్నారు. ఈ లక్ష్యసాధన అంత సులభతరమైనది కాదని, తెలంగాణ ఏర్పడిన తర్వాత తెలంగాణ నాయ కులకు వ్యతిరేకంగా తిరిగి ఉద్యమం చేయాల్సిన పరిస్థితి ఎంతో దూరంలో ఉండదని భావిస్తూ, ప్రజాఫ్రంట్ తదనుగుణంగా ఎజెండాను రూపొందించుకుని దిద్దుబాటు ఉద్యమానికి శ్రీకారం చుట్టకపోతే, స్వాతంత్ర్యం తర్వాత దేశ ప్రజలు అనుభవిస్తున్న కష్టాలే, తెలంగాణ ఏర్పాటు తర్వాత తెలంగాణ ప్రజలు కూడా భరించాల్సి వస్తుందని, దీనికి ముగింపు పలికినప్పుడే ప్రజలు కోరుకునే ప్రజాస్వామిక తెలంగాణ సాకరమైతుందని భూమయ్య ప్రగాఢంగా చివరిశ్వాస దాకా నమ్మి, అందర్ని ఏమరుపాటు లేకుండా ఉండమని హెచ్చరించిన నిజమైన ప్రజాస్వామ్యవాది.

యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ అంటే సుధీర్ కుమార్... 1987 నుంచి 1990 వరకు ప్రెసిడెంట్ గా ఉన్నా, ఇవాళ్ళ, 30 ఇయర్స్ తర్వాత కూడా ఎప్పుడు యూత్ కాంగ్రెస్ ప్రస్తావన వచ్చినా అదే అంటారు.
నేను ఏ ఊరు వెళ్లినా కనీసమై ఒక 5 నుంచి 10 అయినా వచ్చి నాతోని "మేము సుధీర్ కుమార్ మనుషులము అని కానీ, లెకపోతే మేము సుధీర్ అన్నతోని పని చేసినము అని కానీ అంటారు!
వాళ్ల కళ్లల్లో సుధీర్ ని వాళ్ళు మిస్ అవుతున్నారన్న బాధ స్పష్టంగా కనిపిస్తుంది.
ఒకే 15 సంవత్సరాలు సుధీర్ తోని ఉంటేనే వాళ్లు అంత బాధ పడుతుంటే, మరి అదే సుధీర్ తోని నేను తను 21st February 1959 లో పుట్టినప్పుడునుంచి చనిపోయిన 26th May 2002 రోజున వరకు 43 years సుధీర్ తో ఉన్న నాకు?

## అభినవ భీష్ముడు ధర్మపురి శ్రీనివాస్ ఇక లేరు

45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఎక్కువ కాలం కాంగ్రెసలో ఉన్నారు. ప్రత్యేక రాష్ట్ర ఆకాంక్షను పార్టీ అధిష్ఠానం వద్ద గట్టిగా వినిపించారు. 'ట్రబుల్ షూటర్' గా పేరున్న డీఎస్, ఉమ్మడి రాష్ట్రంలో 2004, 2009లో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకుకావడంలోవిశేష కృషిచేశారు.2004లో బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ పొత్తు కుదుర్చుకోవడంలోపాత్ర పోషించారు. తనకు రాజకీయ జీవితాన్ని ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని, భూమి మీద నుంచి తాను వెళ్లేటప్పుడు కాంగ్రెస్ పార్టీకి చెందిన వాడిగానే వెళ్లాలన్నది తన కోరికని డీఎస్ చెప్పేవారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బీఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన ఆయన.. కాంగ్రెస్ లో చేరాలని 2018 నుంచీ ప్రయత్నించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి నియామకం తర్వాత.. ఆయనను కాంగ్రెసలోకి తీసుకువచ్చే ప్రయత్నాలూ జరిగాయి. ఈ క్రమంలోనే ఆయన మళ్లీ కాంగ్రెసకు దగ్గరయ్యారు. ఆయన పార్థివదేహంపై కాంగ్రెస్ జెండాను కప్పారు. ఆయన మరణానికి సంతాప సూచకంగా గాంధీభవన్‌లో పార్టీ పతాకాన్ని అవనతం చేశారు.

శ్రీనివాస్ గారు కాంగ్రెస్ పార్టీ పట్ల, గాంధీ కుటుంబం పట్ల, ప్రజాసేవ పట్ల అంకిత భావంతో విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో ఉంటూ, కాంగ్రెస్ పార్టీ కార్యకర్త నుంచి పట్టుదల తో పనిచేసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఎన్నికైనారు. మాజీమంత్రి అరుగుల రాజారామ్ శిష్యునిగా కాంగ్రెస్ పార్టీ లో ఉన్నత స్థానానికి ఎదిగాడు.
1998లో తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసిసి) అధ్యక్షుడిగా నియమించబడ్డాడు. 2004, 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. కాంగ్రెస్ పట్ల ప్రేమ ఉన్నా కొన్ని కారణాల దృష్ట్యా కాంగ్రెస్ను వీడి చరిత్రాత్మక తప్పిదం చేశానన్నారు. తాను కాంగ్రెస్ను వీడటమే ఆశ్చర్యకర అంశమని ఒక దశలోవ్యాఖ్యానించారు. దిగ్విజయ్ సింగ్ తనపై సోనియాకు తప్పుడు రిపోర్ట్ ఇవ్వడం వల్లే మనస్థాపంతో పార్టీ వీడారు. 2015, జూలై 2న కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీలో చేరాడు. ప్రస్తుతం ధర్మపురి వారసుడుగా అతని చిన్నకుమారుడు ధర్మపురి అరవింద్,నిజామాబాదు లోక్ సభ నియోజక వర్గం నుండి బీజేపీ నుండి పార్లమెంటు సభ్యునిగా ఎన్నికైనాడు. అతని పెద్ద కుమారుడు ధర్మపురి

సంజయ్ నిజామాబాద్ కార్పొరేషన్ కు మొదటి మేయర్ గా గెలుపొందారు..ప్రస్తుతం తన తండ్రి బాటలోనే కాంగ్రెస్ లో జిల్లా నాయకుడుగా పనిచేస్తున్నారు. ఆయన వయసు 75 ఏళ్లు. ఆయనకు భార్య విజయలక్ష్మి, ఇద్దరు కుమారులు ఉన్నారు.

పెద్ద కుమారుడు సంజయ్ గతంలో నిజామాబాద్ మేయర్‌గా పనిచేశారు. చిన్న కుమారుడు అర్వింద్, బీజేపీ పార్టీ తరఫున రెండో సారి ఎంపీగా గెలుపొందారు. హైదరాబాద్ కాన్వెంట్ స్కుక్ల్స్ ప్రాథమిక విద్య చదివిన వీరికి ఇంగ్లీష్ భాష పై మంచి పట్టు ఉండేది. చిన్న ప్పుడు ఆల్ ఇండియా వక్తుత్వపోటీలో వీరు మేటిగా నిలిచారు.రిజర్వ్ బ్యాంక్ ఉద్యోగాన్ని వదిలి రాజకీయాల్లోకి వచ్చిన వీరు సి.ఎం, కేంద్ర మంత్రి మినహా అన్ని పదవులు నిర్వహించారు.

రాష్ట్ర,దేశ రాజ్జకీయాల పట్ల మంచి అవగాహన ఉన్న వీరు పోవడం తెలంగాణాకు,కులానికి నష్ట దాయకం.రాజకేయ సమీకరణల్లో బాగంగా మద్యలో టిఆర్ఎస్ లో చేరారు.ఇది వారి ప్రతిష్టను కొంత మసక బార్చింది.నిజామాబాద్ లో గెలిపించడానికి వీరికి కులం సహకరించింది,కానీ వీరు కులానికి చేయాల్సి నంత ప్రతి సేవ చేయ లేదు.అందుకే కొన్ని సార్లు ఓటమి చవి చూడాల్సి వచ్చింది.

### జననం – విద్యాభ్యాసం

ధర్మపురి శ్రీనివాస్ నిజామాబాద్ జిల్లాలోని వేల్పూర్ గ్రామం లో వెంకట్రామ్, లక్ష్మి బాయ్ పుణ్య దంపతులకు 1948, సెప్టెంబరు 27న జన్మించాడు. నిజాం కళాశాల నుండి డిగ్రీ పూర్తిచేశాడు. అతని బాల్యం వేల్పూర్లోనూ, కొంత బొంబాయి లో గడిచింది. తన తండ్రి గారైనా ధర్మపురి వెంకట్రామ్, బొంబాయిలో ఒక టెక్స్ టైల్స్ మిల్లులో అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ గా పనిచేశారు. తల్లిదండ్రులకు ఎంత గౌరవం ఇవ్వాలో.. వారి కోర్కెలను ఎలా తీర్చాలో చేసి చూపించిన వ్యక్తి డీఎస్.తన తల్లి ఆశయాన్ని .. రాజకీయ నాయకుడిగా ఎదగాలనే తన తండ్రి కోర్కెను తీర్చి ఆదర్శంగా నిలిచారు. తన ప్రాథమిక విద్య బొంబాయిలోని హోల్ క్రాస్ స్కూల్ లో తర్వాత హైద్రాబాద్ లోని మెథడిస్ట్ స్కూల్ లో చదివారు 1966-67 లో పాఠశాలలో విద్యార్థి సంఘం ఎన్నికలు నిర్వహించాలని విద్యార్థులను ఏకం చేసి ఉద్యమాన్ని లేవదీశారు పాఠశాల యాజమాన్యం ఎన్నికలకు అనుమతించడంతో విద్యార్థి సంఘం ఎన్నికలలో అధ్యక్షునిగా పోటీ చేసి ఓడిపోయారు.ధర్మపురి శ్రీనివాస్ చిన్నప్పుడే ప్రజాస్వామ్యంలో ఎన్నికలంటే ఎన్ని స్థాయిలో కుట్రలు, మోసాలు, సర్దుబాట్లు, వెన్నుపోట్లు, ఎన్ని అవకతవకకలు జరుగుతాయే తెలుసుకున్నారు మెథడిస్ట్ స్కూల్ లో జరిగిన ఈ సంఘటన డి యస్ ను చిన్న వయస్సు లోనే రాజకీయాలపై రాటు దేల్చింది రాజకీయాల్లో

డైనమిజం,ప్రజాదరణ ఎలా పొందాలో ఈ ఎన్నికల ద్వారా తెలిసివచ్చింది.పదకొండో తరగతిలో యునైటెడ్ స్కూల్స్ ఆర్గనైసేషన్ నిర్వహించిన జాతీయ స్థాయి సదస్సు కు ఎంపికై ఢిల్లీ కి వెళ్లి అప్పటి ప్రధాని లాల్ బహుదూర్ శాస్త్రి ఉప రాష్ట్రపతి జాకిర్ హుస్సేన్ ను కలుసుకొని వారి అభినందనలు పొందగలిగారు.నిజామ్ కళాశాలలో బీకామ్ చదువుతున్న సమయంలో విద్యార్థి సంఘం ఎన్నికలలో పోటీ చేసి భారీ మెజారిటీ తో ప్రధాన కార్యదర్శిగా గెలిచారు ఈ కళాశాలలో తనతో చదువుకున్న మిత్రులు మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మీడియా సలహా దారు సంజయ్ బారు ,సీతారాం ఏచూరి, జైపాల్ రెడ్డి ఐ ఏ యస్ అధికారులు చక్రపాణి, గౌతమ్ మొదలైనవారు ఉస్మానియా యూనివర్సిటీలో యల్ యల్ బి పూర్తి చేశారు. 1968 డిసెంబర్ 23న శ్రీనివాస్ గారు తమ కుటుంబ పరిస్థితుల దృష్ట్యా జైపాల్ రెడ్డి సలహా మేరకు రిజర్వ్ బ్యాంక్ ఉద్యోగంలో చేరిపోయారు. తన 24వ యేటా కాంగ్రెస్ పార్టీ యన్ యస్ యూ ఐ కన్వీనర్ గా నియమించింది 1971 లో యన్ యస్ యూ ఐ రాష్ట్ర శాఖ తరుపున తన ఇంటికి ముఖ్యమంత్రి కాసు బ్రహ్మ నందరెడ్డి,పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు దామోదరం సంజీవయ్య, జిల్లా అధ్యక్షులు నర్సారెడ్డి ని భోజనానికి ఆహ్వానించారు వీళ్లందరినీ మెప్పించి తన ఇంట్లో ఆతిధ్యం ఇవ్వడం మామూలు విషయం కాదు.1972 ఫిబ్రవరి 3న కోరుట్ల కు చెందిన కాశీరామ్ గారి కుమార్తె విజయ లక్ష్మి ని వివాహం చేసుకున్నారు.

## రాజకీయ ప్రస్థానం

పాఠశాల దశ నుంచే రాజకీయాలపై ఆసక్తి చూపిన ధర్మపురి శ్రీనివాస్ గారు 1989లో భారత జాతీయ కాంగ్రెస్ తరపున నిజామాబాదు (పట్టణ) శాసనసభ నియోజకవర్గం నుండి పోటిచేసి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి డి.సత్యనారాయణ పై గెలుపొంది తొలిసారిగా అసెంబ్లీలో అడుగుపెట్టాడు. అదే సమయంలో రాష్ట్ర మంత్రివర్గంలో మంత్రిగా పనిచేసారు. తన పదవి కాలం లో పేద, మధ్యతరగతి, బడుగు బలహీన వర్గాలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసి ప్రజాభిమానాన్ని చూరగొన్న గొప్ప నాయకుడు డియస్ ప్రజల అభ్యున్నతికి పాటుపడ్డారు. 1981 మే నెలలో తన రాజకీయ గురువు అరుగుల రాజారామ్ చనిపోవడం తో, డి యస్ కు రాజకీయాలలో కోలుకోలేని దెబ్బ తగిలింది 1982 లో పి వీ నర్సింహారావు కౌన్సిల్ ఎన్నికలలో పోటీచేయమని సూచించాడు తన ఉద్యోగానికి రాజీనామా చేసి 1982 డిసెంబర్ 3న కౌన్సిల్ కు పోటీ చేశారు అయితే ఈ ఎన్నికలో ఓడిపోయారు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి వెంకటస్వామి 1983 శాసనసభ ఎన్నికలలో శ్రీనివాస్ గారికి నిజామాబాద్ అసెంబ్లీ స్థానానికి టికెట్ ఇచ్చారు కానీ యన్ టీ ఆర్ ప్రభంజనం తో డీఎస్ ఓడిపోయారు 1989 లో నిజామాబాద్ శాసనసభ కు ఎన్నికై మర్రి చెన్నారెడ్డి మంత్రి వర్గంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రిగా పని

చేశారు 1999లో భారతీయ జనతా పార్టీ అభ్యర్థి యెండెల లక్ష్మీనారాయణ ను ఓడించి రెండవసారి శాసనసభ కు గెలుపొందాడు. అదే సమయంలో కాంగ్రెస్ శాసనసభ ఉప నాయకుడిగా పనిచేశాడు. 2004లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా రెండవసారి నియమించబడ్డాడు. 2004లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సతీష్ పవార్ ను ఓడించి మూడవసారి శాసనసభకు ఎన్నికై వై.యస్. రాజశేఖరరెడ్డి మంత్రివర్గంలో పనిచేశాడు. తన పదవి కాలంలో ప్రజా సంక్షేమమే పరామవధిగా ప్రజల మొహం లో చిరునవ్వు చిందించడమే ధ్యేయంగా పాలన అందించిన నాయకుడు, నీతి, నిజాయితీతో పనిచేశారు.2009, 2010లో జరిగిన ఉప ఎన్నికలలో నిజామాబాదు నుంచి పోటీచేసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వాదంతో పరాజయం పొందాడు. 2014లో నిజామాబాదు (గ్రామీణ) శాసనసభ నియోజకవర్గం నుండి పోటిచేసి, ఓడిపోయాడు. ఆ సమయంలో గెలిచుంటే ముఖ్యమంత్రి అయ్యేవాడు . అప్పుడే తెలంగాణ రాష్ట్రము వచ్చి ఉండేది. డియస్ నిజామాబాద్లో పోటీ చేసిన ప్రతిసారి ప్రత్యేక పరిస్థితులు ప్రభావితం చేశాయి.అతని ఓటమికి అవే ప్రధాన కారణమయ్యాయి. డియస్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఉన్న సమయంలో అప్పటి ముఖ్యమంత్రి దివంగత నేత వైఎస్.రాజశేఖర్ రెడ్డి ఎంతో ఇబ్బంది పెట్టేవారని, వారిని తన జీవితాంతం మరచిపోలేనని పీసీసీ మాజీ చీఫ్, ధర్మపురి శ్రీనివాస్ చెప్పారు. ముఖ్యంగా, ఆయన ఎన్నడూ పదవుల కోసం వెంపర్లాడలేదు . పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా పార్టీ అభివృద్ధి కోసమే అహర్నిశలు పని చేశారు.

## పిసిసి అధ్యక్షుడిగా

నిజామాబాద్ జిల్లాలోని వేల్పూర్లో 1948 సెప్టెంబరు 27న డీఎస్ జన్మించారు. హైదరాబాద్ నిజాం కాలేజీలో డిగ్రీ పూర్తిచేశారు. కొంత కాలం రిజర్వ్ బ్యాంకులో పనిచేశారు. జిల్లాలోని కాంగ్రెస్ సీనియర్ నేత మాజీ మంత్రి జి. రాజారాం శిష్యుడిగా 1981లో డీఎస్ రాజకీయాల్లోకి ప్రవేశించారు. నిజామాబాద్ అర్బన్ స్థానం నుంచి 1989, 1999, 2004లో ఎమ్మెల్యేగా గెలిచారు. మర్రి చెన్నారెడ్డి, నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి, వైఎస్ క్యాబినెట్‌లో మంత్రిగా పనిచేశారు. 2011లో ఎమ్మెల్సీగా ఎంపికయ్యారు. 2013-15 మధ్య మండలిలో విపక్ష నేతగా కొనసాగారు. 2015 జూలై 2న ఆయన బీఆర్‌ఎస్‌లో చేరారు. అప్పటి ప్రభుత్వ సలహాదారుగా నియమితులయ్యారు. బీఆర్ఎస్ తరఫున 2016 నుంచి 2022 వరకు రాజ్యసభ సభ్యుడిగా ఉన్నారు. గత ఏడాది ఆయన బీఆర్‌ఎస్‌ను వీడి మళ్లీ కాంగ్రెస్‌లో చేరారు. అనారోగ్య కారణాలతో ఇంటికే పరిమితమయ్యారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ధర్మపురి శ్రీనివాస్ మూడు సార్లు పనిచేశాడు.1998లో తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పిసిసి) అధ్యక్షుడిగా నియమించబడ్డాడు. 2004, 2009లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రదేశ్

కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాడు. తెలంగాణా ప్రజల అరవైఏండ్ల కలను నెరవేర్చిన మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ తన మీద ఉన్న ప్రేమతో 2008 లో జరిగిన తన షష్టిపూర్తిలో పాల్గొన్నప్పుడు ఉత్తర తెలంగాణ ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వలస వెళ్తారని..ఇందుకోసం అవసరమయ్యే పాస్ పోర్ట్ కోసం హైదరాబాద్ వెళ్లి అమాయక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తాను ప్రణబ్ ముఖర్జీ దృష్టికి తీసుకురాగానే షష్టిపూర్తి సభలోనే ఇందూరు కేంద్రంలో ప్రాంతీయ పాస్ పోర్ట్ కార్యాలయ ఏర్పాటు చేయాలనీ ఆదేశించారు. నిజామాబాద్ పట్టణంలో మున్నూరుకాపు సంఘానికి పది కోట్ల రూపాయల విలువైన సంఘ భవనం ఏర్పాటు చేశారు. నిజామాబాద్ అభివృద్ధికి డీఎస్ కృషిచేశారు. నిజామాబాద్ ఎమ్మెల్యేగా పనిచేసిన కాలంలోనే కార్పొరేషన్ల ఏర్పాటుకు, నిజామాబాద్‌లో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు పూర్తిచేయించారు. జిల్లాలో మెడికల్ కాలేజీ , తెలంగాణ విశ్వవిద్యాలయం ఏర్పాటులో కీలకపాత్ర వహించారు. నిజామాబాద్‌లో రాజారాం స్టేడియం ఏర్పాటు వీరి కృషి ఉంది.వీరి పేరు మీద నిజామాబాద్‌లో ధర్మపురి హిల్స్‌కాలనీ ఏర్పాటైంది. రాష్ట్ర,దేశ రాజకీయాల పట్ల మంచి అవగాహన ఉన్న వీరు పోవడం తెలంగాణాకు,కులానికి నష్ట దాయకం.రాజకేయ సమీకరణల్లో బాగంగా మద్యలో టిఆర్ఎస్ లో చేరారు.ఇది వారి ప్రతిష్ఠను కొంత మసక బార్చింది.నిజామాబాద్ లో గెలిపించడానికి వీరికి కులం సహకరించింది,కానీ వీరు కులానికి చేయాల్సి నంత ప్రతి సేవ చేయ లేదు.అందుకే కొన్ని సార్లు ఓటమి చవి చూడాల్సి వచ్చింది.

రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న పరిస్థితులను పరిణతితో అర్థం చేసుకున్నారు. వారి సమస్యలకు స్పందించి,నిజామా బాద్ రైతుల కోసం పోరాటాలు చేశారు. పసుపు రైతుల కోసం పసుపు బోర్డు తీసుక రావడంలో తన కుమారుడు నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ కృషి మరువలేనిది. రైతులు ఆత్మహత్యలు మానాలని, సమస్యలకు అది పరిష్కారం కాదని తన పదవి కాలంలో రైతులకు భరోసా ఇచ్చారు.